సాక్షి 24|7

జగిత్యాల

సోమవారం 21-8-2017

ముసురుకుంది

సారంగాపూర్: మత్తడి దునుకుతున్న లంబాడీ మాటు



-2లో▸

జిల్లాలో గొర్రెల పెంపకందార్ల సహకార సంఘాలు
292

గుర్తించిన లబ్ధిదారులు : **21,067**

ఈ ఏడాది సబ్సిడీ యూనిట్ల మొత్తం లక్ష్యం
10,557

ఇప్పటివరకు అందించిన యూనిట్లు
3,800

పంపిణీచేసిన గొర్రెల సంఖ్య
79,800

రైతులకు ఇచ్చిన సబ్సిడీ
రూ. **31,42,50,000**

చనిపోయిన గొర్రెలు: **400**కు పైనే



జగిత్యాల మండలంలో మృతిచెందిన సబ్సిడీ గొర్రెలు(ఫైల్)



సారంగాపూర్‌లో మృతిచెందిన గొర్రెలు(ఫైల్)

చచ్చిపోతున్నాయి..!

- అభాసుపాలవుతున్న సబ్సిడీ గొర్రెలపథకం
- మారిన వాతావరణంతో మృతి
- ఇప్పటికే నాలుగు వందలకు పైగా జీవాలు మృతి
- ఆందోళనలో లబ్ధిదారులు..

సాక్షి, జగిత్యాల: సబ్సిడీ గొర్రెల పంపిణీ పథకం జిల్లాలో అభాసుపాలవుతోంది. మారిన వాతావరణం.. రోగాలతో ప్రభుత్వం అందించిన గొర్రెలు ఒక్కొక్కటిగా మృత్యువాతపడుతున్నాయి. వైరల్ వ్యాధిబారిన పడుతున్న జీవాలకు చికిత్స అందిస్తున్నా.. వారం, పదిరోజుల్లోపే చచ్చిపోతున్నాయి. ఇప్పటికే జిల్లాలో 400లకుపైగా మరణించాయి. దీంతో లబ్ధిదారులే కాదు.. పశువైద్యాధికారులూ ఆందోళన చెందుతున్నారు. మరోపక్క.. సబ్సిడీ గొర్రెలు తీసుకునేందుకు లబ్ధిదారులు ఒకటికి రెండుసార్లు ఆలోచించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.

2లో▸

వారానికే చచ్చిపోయినయి..



సర్కార్ రాయితీపై ఇచ్చిన గొర్రెలు ఇంటికి వచ్చినాక వారం కూడా కాలేదు. ఐదు గొర్రెలు మేసేది మేయ్యంగనే చిటుక్కున సచ్చినయి. నాతో పాటే తెచ్చుకున్న వాల్లయి గిట్లనే సచ్చినయి. రూ.31,250 కట్టిన గిట్ల సత్తె లాభం ఏముంటుంది. 25వేల విలువ గొర్రెలు సచ్చినయి. ఇంకా ఎన్ని సనిపోతాయో భయంగా ఉంది. చివరకు కట్టిన సొమ్ము అయిన దక్కుతుందా అని భయంగా ఉంది.

–బొల్లి లచ్చయ్య, ఆత్మకూర్,గొల్లపల్లి



అంజన్న భక్తుల నిలువు దోపిడీ

కొండగట్టు శ్రీఆంజనేయ స్వామి దేవస్థానానికి వస్తున్న భక్తులు నిలువు దోపిడీకి గురవుతున్నారు. అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కై భక్తుల జేబుకు చిల్లు పెడుతున్నారు.

-కొండగట్టు(చొప్పదండి)


- వివరాలు 10లో▸

మినీ FOCUS

ఇక పక్కా లెక్క!

- వివరాలు 7లో▸

- దుర్భరంగా ఎస్‌యూ ఫార్మసీ వసతిగృహాలు
- రేకులషెడ్లలో నిర్వహణ
- పాములు, తేళ్లతో విద్యార్థుల సహవాసం
- తగ్గుముఖం పడుతున్న విద్యార్థులు
- సౌకర్యాలలోపమే కారణం
- కొత్తభవనాలు కట్టించాలని విద్యార్థుల డిమాండ్



రేకుల షెడ్డులోనే కొనసాగుతున్న హాస్టల్

అధ్వానం...

శాతవాహనయూనివర్సిటీ: శాతవాహన యూనివర్సిటీ ఫార్మసీ కళాశాల వసతిగృహాలు అధ్వానంగా మారాయి. ఇప్పటికీ రేకుల షెడ్డులోనే మగ్గుతున్నాయి. కొన్నేళ్లపాటు ఇతర కళాశాలలు, అద్దె భవనాల్లో కొనసాగిన వసతిగృహాలు.. ప్రస్తుతం ఫార్మసీ కళాశాలలోని రేకులషెడ్లలో నిర్వహిస్తున్నారు. ఏళ్లు గడుస్తున్నా.. వీటిలో మార్పుమాత్రం రావడం లేదు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో విద్యార్థులు వసతి గృహాల్లో పాములు, తేళ్లతో సహవాసం చేస్తూ.. నానా తంటాలు

- మిగతా 2లో▸

జగిత్యాల | సోమవారం | ఆగస్టు | 21 | 2017 సాక్షి

అధ్వానం..!

▶మొదటిపేజీ తరువాయి

పడుతూ కాలం వెల్లదీస్తున్నారు. ఏ సీజన్‌లోనైనా ఇలాంటి హాస్టళ్లో ఉండడం ప్రాణాపాయమని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫార్మసీ కళాశాలకు హాస్టళ్ల సరిగాలేకపోవడం.. వర్సిటీకి నేటికీ ఫార్మ స్యూటికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా(పీసీఐ) గుర్తింపు లేకపోవడంతో విద్యార్థుల సంఖ్య తగ్గుతోందని విద్యావేత్తలు అభిప్రాయపడుతు న్నారు. వర్సిటీ ప్రధాన క్యాంపస్‌లోని భవనాల మాదిరిగా వసతిగృ హాలు నిర్మించి.. అన్ని సౌకర్యాలు కల్పిస్తే విద్యార్థుల కష్టాలు దూరమ వుతాయని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

కష్టాల్లోనే చదువుల కొనసాగింపు

యూనివర్సిటీ ఫార్మసీ కళాశాల 2009లో ప్రారంభమైంది. ఆ సమ యంలో ఈ క్యాంపస్ హాస్టళ్లలో కేవలం పీజీ విద్యార్థులు ఉండేవారు. 2014 వరకు బాలుర బైపాస్‌రోడ్డ వద్ద గల ఎన్‌టీఆర్ విగ్రహం వద్ద గల అద్దె భవనంలో ఉంటూ.. భోజనానికి మాత్రం క్యాంపస్‌కే వచ్చే వారు. బాలికలకు మహిళా పాలిటెక్నిక్‌లో వసతి కల్పించారు. పాలిటె క్నిక్ విద్యార్థులతోపాటు వీరికీ మెస్‌చార్జీలు ఉండేవి. ఆ సమయం లోనూ క్యాంపస్ నుంచి దూరంగా ఉండడంతో రాకపోకలకు ఇబ్బంది పడ్డారు. ప్రస్తుతం బాలురు, బాలికలు అందరూ క్యాంపస్ వద్దగల పాత రేకులషెడ్లలోనే గడుపుతూ కష్టాల్లోనే విద్యనభ్యసిస్తున్నారు. ప్రస్తుతం బాలికలకు సరిపడా వసతి లేదని, ఇబ్బంది అవుతోందని చెబుతున్నారు.

భయం.. భయంగా..

ఫార్మసీ కళాశాల విద్యార్థులకు రేకులషెడ్లల్లో హాస్టళ్లు ఉండడంతో వర్షాలకు, చలికి, వేడికి తట్టుకోలేక ఒత్తిడికి గురవుతున్నామంటు న్నారు. వర్షాకాలం అవడంతో పాములు, తేళ్లు, జెర్రీలు ఇతర కీటకాల తో భయంభయంగా గడుపుతున్నారు. చలికాలంలో తీవ్ర చలి ఉంటోందని, ఎండాకాలంలో ఒక్క నిమిషం కూడా ఉండలేని పరిస్థితి ఎదురవుతోందని విద్యార్థులు అంటున్నారు. వేడిమి భయానికి దాదాపు రాత్రి ఏడు, ఎనిమిది గంటల వరకు చెట్లకింద ఉండి వాతావ రణం పూర్తిగా చల్లబడ్డాక లోనికిపోయే దుస్థితి ఎదురవుతోంది. కళాశాలల్లో క్లాస్‌రూములు సైతం రేకులషెడ్లలోనే ఉండడంతో క్లాసు లోనైనా, హాస్టల్లోనైనా ఎక్కడైనా నరకప్రాయమేనని ఆవేదన వ్యక్తంచే స్తున్నారు. శాతవాహన యూనివర్సిటీ ప్రధాన ప్రాంగణంలో గల వసతి గృహాలు కార్పొరేట్ వసతి గృహాలను తలపిస్తున్నాయి. విద్యార్థు లకు అవసరమైన సకల సదుపాయాలతో ప్రశాంతమైన వాతావరణం లో నిర్వహిస్తుండడంతో విద్యార్థులకు సౌకర్యంగా ఉంటుంది. తద్వా రా విద్యార్థులు ఒత్తిడికి లోనవకుండా తమ చదువులు కొనసాగించే అవకాశం ఉంటుందని, అలాంటి వసతులు ఇక్కడా కల్పించాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి..

తగ్గుతున్న విద్యార్థులు

ఎస్‌యూ ఫార్మసీ కళాశాలలో వసతిగృహాల్లో సదుపాయాలు సరిగ్గా లేకపోవడంతోపాటు పీసీఐ అనుమతి లేకపోవడంతో ఏటా విద్యార్థు లు తగ్గుముఖం పడుతున్నారు. గతంలో పీసీఐ అధికారులు వచ్చి తనిఖీలు నిర్వహించి లోపాలు సరిదిద్దుకోవాలని చెప్పారు. దానికి సంబంధించిన ప్రక్రియ కొనసాగుతోంది. కొందరు విద్యార్థుల తల్లిదం డ్రులు కళాశాల హాస్టల్‌ను చూసి ప్రవేశాల సమయంలోనే వెనుదిరిగిన సందర్భాలు కూడా ఉన్నాయంటే అర్థం చేసుకోవచ్చు.

రెగ్యులర్ వీసీ రావాలి

ఎస్‌యూ ఫార్మసీ విద్యార్థుల కష్టాలు కడతేరాలంటే శాశ్వత వైస్‌చాన్స్ లర్‌ను నియమించాలని విద్యార్థులు కోరుతున్నారు. హాస్టళ్ల రేకుల షెడ్డులో నిర్వహించడం ద్వారా తీవ్ర ఇబ్బందులు గురవుతున్నాయని, ప్రభుత్వం, అధికారులు సత్వరమే విద్యార్థుల సమస్యలు అర్థం చేసు కుని వెంటనే వసతి గృహాలను నిర్మించాలని, యూనివర్సిటీ అభివృ ద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి విద్యార్థులకు కావాల్సిన సదుపాయా లు కల్పించి హాస్టళ్లను మెరుగుపర్చాలని విద్యార్థులు కోరుతున్నారు.

సంవత్సరం	విద్యార్థులు
2016-17	107
2015-16	142
2014-15	138
2013-14	150

ప్రతిపాదనలు పంపాం

– కె.శ్రీశైలం, వర్సిటీ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్

విద్యార్థులు పలుమార్లు హాస్టల్ సమస్యలను దృష్టికి తీసుకువచ్చారు. వాటిని యూనివర్సిటీ అధికారులకు తెలిపాం. ఫార్మసీ కళాశాల వస తిగృహాల నూతన భవనాలకు బాలికలకు 150 మందికి, బాలురకు 150 మందికి కావాల్సిన సదుపాయాలతో పైఅధికారులకు ప్రతిపాదన లు పంపించాం. అధికారుల నుంచి వచ్చే సూచనల ప్రకారం నిర్మా ణాలు జరుగుతాయి.

చచ్చిపోతున్నాయి...!

సాక్షి, జగిత్యాల:

గొల్ల,కుర్మ కుటుంబాలకు చేయూతనం దించాలని ప్రభుత్వం సబ్సిడీ గొర్రెల పంపిణీ పథ కాన్ని ప్రారంభించింది. ఈ ఏడాది ఏప్రిల్ 18న పశు సంవర్థకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, నిజామాబాద్ ఎంపీ కవిత జిల్లాలో ఎంపిక చేసిన లబ్ధిదారులకు గొర్రెలు పంపిణీచేసి పథకాన్ని ప్రారం భించారు. అంతకు నెల ముందే మహారాష్ట్ర, ఆంధ్రప్ర దేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో పర్యటించిన అధికారులు జిల్లా లో ఉండేందుకు అనువుగా ఉన్న గొర్రెలను గుర్తించారు. మరోపక్క గ్రామాల్లో అధికారులు అర్హు లైన గొల్ల, కుర్మలను గుర్తించారు. తొలుత మహారాష్ట్ర నుంచి గొర్రెలు తీసుకొచ్చిన అధికారులు లబ్ధిదారుల కోరిక మేరకు తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు, కృష్ణ, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు వెళ్లి జీవాలు తీసు కొస్తున్నారు. ఒక్కో యూనిట్‌కు రూ.1.25లక్షల చొప్పున ఇప్పటివరకు 3,800 యూనిట్లు అర్హులకు అందించారు. ఒక్కో యూనిట్‌కు ఇరవై గొర్రెలు, ఒక పొట్టేలు చొప్పున ఇచ్చారు. ప్రతి యూనిట్‌కు సబ్సిడీ కింద ప్రభుత్వం రూ. 93,750 (75శాతం) చొప్పున రూ.31 కోట్ల పైబిలుకు ఖర్చు చేసింది. మిగిలిన రూ. 31,250 (25శాతం) లబ్ధిదారులు భరించారు.

మారిన వాతావరణం.. ఆహారంతోనే..

గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, కృష్ణా జిల్లాల్లో వాతావరణానికి జగిత్యాల వాతావరణానికి మధ్య నెల కొన్న మార్పులే గొర్రెలు చనిపోవడానికి ప్రధాన కార ణమని తెలుస్తోంది. ఇక్కడి వాతావరణానికి అలవాటు పడక ఆయా జిల్లాలకు తీసుకొచ్చిన జీవాలు విష, అంతుచిక్కని వ్యాధుల బారినపడి చనిపోతున్నాయని పశువైద్యాధికారులే చెబుతున్నారు. ఇదేక్రమంలో పరు దురోగం, దొబ్బరోగం సోకుతుందని వైద్యం అందించి వాటిని కాపాడేందుకు ప్రయత్నించినా ఫలితం ఉండ డంలేదని చెబుతున్నారు. మరోపక్క అక్కడి పచ్చిక బయళ్లు, ఇక్కడి మేతకు వ్యత్యాసం ఉండడంతో ఇక్కడి మేతవడక నీరసంగా.. మేత తినక అనారోగ్యం పాలవు తున్నాయి. సబ్సిడీ గొర్రెలు చనిపోతే ఒక్కో గొర్రెకు ఇన్సూరెన్సు కింద రూ.5,200 చొప్పున చెల్లిస్తానని ప్రభుత్వం హామీ ఇచ్చింది. అయితే జిల్లాలో నాలుగొం దలకు పైగా గొర్రెలు చనిపోతే ఇప్పటివరకు ఒక్క లబ్ధిదారుడికీ ఇన్సూరెన్స్ బాండ్ పేపర్లు అందకపో వడం గమనార్హం.

చర్యలు తీసుకుంటున్నాం..



సబ్సిడీ గొర్రెల పంపిణీ పథకంలో జిల్లాకు తీసు కొచ్చిన జీవాలు మృతి చెందుతున్న మాట వాస్త వమే. వాతావరణంలో వచ్చిన మార్పులతో అనారోగ్యానికి గురై చనిపోతున్నాయి. వైద్యులందరూ అప్రమత్తంగా ఉంటూ సబ్సిడీ గొర్రెలపై ప్రత్యేక చర్యలు తీసు కుంటున్నారు.

–అశోక్‌రాజు, జిల్లా పశువైద్యాధికారి

400కు పైనే మృత్యువాత

జగిత్యాల మండల పరిధిలోని మోతెలో ఎనిమిది, కన్నాపూర్‌లో ఐదు, లక్ష్మీపూర్, మోరపల్లిలో నాలుగు చొప్పున, ధరూర్‌లో మూడుచొప్పున మొత్తం 24 గొర్రె లు అనారోగ్యంతో చనిపోయాయి. గొల్లపల్లి మండ లంలో 35, ధర్మపురి 26, పెగడపల్లి 25, మల్యాపూర్ 24, వెల్గటూరు 20, ఇబ్రహీంపట్నం 19, కథలాపూర్ 15, కోరుట్లలో 13, బుగ్గారం 12తోపాటు మిగతా మండలాల్లోనూ పదుల సంఖ్యలో గొర్రెలు చనిపో యాయి. అధికారిక లెక్కల ప్రకారం 250 గొర్రెలు చనిపోగా.. అనధికారింగా వాటి సంఖ్య 400కు పైనే ఉంటుంది.

రుణమాఫీ నిధులేవి..?

- ఖరీఫ్ ముగింపుదశలో ఉన్నా 30 శాతమే పంట రుణాలు
- సీఎల్పీ ఉపనేత టి.జీవన్‌రెడ్డి

రైతుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపింది కాంగ్రెస్సే..

సాక్షి, జగిత్యాల: నాడు రైతుల్లో ఆత్మవిశ్వాసం నింపింది కాంగ్రెస్ ప్రభుత్వమే అని సీఎల్పీ ఉపనేత, స్థానిక ఎమ్మెల్యే తాటిపర్తి జీవన్‌రెడ్డి స్పష్టంచేశారు. 2004–09 వరకు అప్పటి సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో ఉచిత విద్యుత్, మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఐకేపీ కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోళ్లు.. సకాలంలో రుణాలు చెల్లించిన రైతులకు రూ.5వేల ప్రోత్సాహకం.. పప్పుదినుసులకు రూ. 200, వరికి రూ.50 బోనస్ ఇచ్చి రైతులకు భరోసా కల్పించామని చెప్పారు. జగిత్యాలలోని తన నివాసంలో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం చేప ట్టిన రుణమాఫీ పథకం కొత్తేమీ కాదన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వాలూ ఏకకాలంలో రుణమాఫీ చేసిన విషయాన్ని గుర్తుచేశారు. రైతులు తీసుకున్న రుణాలను విడతలుగా మాఫీ చేసే సంస్కృతిని తెరపైకి తీసుకొచ్చి న ఘనత టీఆర్‌ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. రుణమాఫీ నిధులు విడుదల చేయకపోవడంతో జిల్లా పరిధిలోని యూబీఐ, హెచ్‌డీఎఫ్‌సీ, ఐసీఐసీఐ, ఎస్‌బీఐ బ్యాంకుల్లో ఖాతాలున్న రైతులకు పంట రుణాలు అంద డంలేదన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతులు తీసు కున్న రూ.50వేల రుణాన్ని ఏకకాలంలో మాఫీ చేస్తోంద న్నారు. ఖరీఫ్ ప్రారంభమై రెండున్నర నెలలు గడు స్తున్నా ప్రభుత్వ లక్ష్యంలో 30శాతం రుణాలు రైతులకు అందలేదన్నారు. రుణమాఫీకి సంబంధించి రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కాన్ఫరెన్స్ సమావేశం సీఎం లేకుండానే నిర్వ హించడం విడ్డూరంగా ఉందన్నారు. ఇలాంటి కీలక కాన్ఫరెన్స్‌కు కేసీఆర్ హాజరుకాకపోవడాన్ని చూస్తే రైతు లపై ఆయనకున్న చిత్తశుద్ధి అర్థమవుతోందన్నారు. ఇకపై ఈ కాన్ఫరెన్స్‌ను హైదరాబాద్‌లోని ప్రగతి భవన్లో నిర్వహించి.. అందులో సీఎం కూడా పాల్గొనాలని డిమాండ్ చేశారు. జిల్లాస్థాయిలోనూ ప్రజాప్రతినిధు లు.. అధికారులు.. రైతు నాయకులతో ఇలాంటి కాన్ఫరె న్సులు నిర్వహించి రుణ ప్రణాళిక అమలుపై సూచన లు, సలహాలు తీసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పంట బీమా పథకం.. కేవలం ఆయా ఇన్స్యూరెన్స్ కంపెనీల లాభాల కోసమే ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలు అక్కడి రైతులకు చెల్లిస్తున్న బోనస్ మాదిరిగానే ఇక్కడా రైతులు పండించిన పంటలకు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మీ, వైస్ చైర్మన్ సిరాజొద్దీన్ మున్సూర్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరినాగభూషణం, డీసీసీ ఉపాధ్యక్షుడు బండ శంకర్, గందం మహేశ్, నెహాల్, రఘు పాల్గొన్నారు.

గిరిజనులకు అనుకూలంగా గ్రామపంచాయతీల ఏర్పాటు

సారంగాపూర్(జగిత్యాల): గిరిజనులకు అనుకూ లంగా గ్రామపంచాయతీల ఏర్పాటుచేయనున్నట్లు జగిత్యాల ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి అన్నారు. జెడ్పీటీసీ సభ్యురాలు భూక్య సరళ మామ గణపతినాయక్ మూడురోజుల క్రితం గుండెపోటుతో మృతిచెంద గా.. రేచపల్లి గ్రామం మ్యాడారం తండాలో కుటుంబసభ్యులను ఆదివారం పరామర్శించారు. అనంతరం తండావాసులతో మాట్లాడారు. గిరిజన జనాభా 500 ఉన్న తండాలను గ్రామపంచాయ తీలుగా ఏర్పాటు చేయడం చివరి దశకు చేరింద న్నారు. రేచపల్లిలోని మ్యాడారం తండా, దుబ్బగూ డెం, తలుపులగూడెం (నాయికపుగూడెం)లను కలిపి ఒక గ్రామపంచాయతీగా, కొత్తపల్లి తండా సమీపం లోని లచ్చనాయక్‌తండా, కీమానాయక్ తండాలను కలిపి మరో గ్రామపంచాయతీగా ఏర్పాటుచేయను న్నట్లు చెప్పారు. భీంరెడ్డి గూడెంను అన్ని తండాలకు దూరంగా ఉందని, దీనిని ప్రత్యేక గ్రామపంచాయ తీగా ఏర్పాటు చేయడంపై కలెక్టర్‌ను కలుస్తానని తెలిపారు. గిరిజనుల పరిపాలన సౌలభ్యం కోసం



జెడ్పీటీసీ కుటుంబాన్ని ఓదారుస్తున్న జీవన్‌రెడ్డి

పంచాయతీల ఏర్పాటు జరుగుతుందని తెలిపారు. ఆయన వెంట రాయికల్ జెడ్పీటీసీ గోపి మాధవి, ట్రాన్స్‌కో ఏడీఈ జవహర్‌లాల్‌నాయక్, వైస్‌ఎంపీపీ కొండ్ర రాంచంద్రారెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ ఇబ్రహీం, సర్పంచ్‌లు భూక్య లావణ్యారాథోడ్, బేతి సరిత, ఎంపీటీసీ నల్ల సత్తెమ్మ, మండల కాంగ్రె స్ పార్టీ ప్రచారకమిటీ అధ్యక్షుడు గుడిసె జితేందర్, మాజీ సర్పంచ్ మోత్కూరి ప్రసాద్, ఉపసర్పంచ్ పడాల రత్నాకర్‌రెడ్డి, నాయకులు తోడేటి జనార్దన్, బాదినేని లక్ష్మీనారాయణ, బొడిగం తిరుపతిరెడ్డి, ఆసాది రాజం ఉన్నారు.

చెరువులకు జలకళ

సారంగాపూర్: సారంగాపూర్ మండలంలో మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కుంటలు, చెరువు ల్లోకి వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో జలకళ చేరుతోంది. శనివారం నుంచి ఆదివారం ఉదయం వరకు 31.4 మి.మీ. వర్షపాతం నమోదైంది. వర్షా కాలం ప్రారంభమై మూడు నెలలు కావస్తున్నా ఇప్ప టికీ మండలంలో ఏ ఒక్క కుంట పూర్తిగా నిండిన దాఖలాలు లేవు. ఒక్క రంగపేట గ్రామశివారుల్లోని కుంట మాత్రం పది రోజుల క్రితం కురిసిన వర్షాలకు నిండిపోయింది. మిగిలిన కుంటలు, చెరువుల్లోకి



నిండిన హిమ్మత్‌రావు కుంట

ఆశించిన స్థాయిలో నీరు చేరలేదు. దీంతో బావుల కింద పొలాల నాట్లు పూర్తిగా ఆలస్యం అవుతున్నాయి. మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు సారంగాపూర్‌లోని చింతల చెరువులోకి భారీస్థా యిలో నీరు చేరుతుండగా, హిమ్మత్‌రావు కుంట నిండింది. రంగపేట శివారుల్లోని కుంట ఇప్పటికే నిండిపోయింది. రేచపల్లిలో ఊరచెరువులోకి నీరు వస్తుండగా, పెంబట్ల, కోనాపూర్‌లోని ఊరచె రువు, పెద్దమ్మ చెరువుల్లోకి నీరు వస్తుంది. అర్పప ల్లిలోని పలు కుంటలు ఇప్పటికే నిండిపోయాయి. మ్యాడారం తండా శివారుల్లోని లంబాడీ మాటుపై నుండి వర్షపు నీరు పొంగిపొర్లుతోంది. మండ లంలోని 11 గ్రామాల్లో కుంటలు, చెరువుల్లోకి నీరు వస్తుండడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

పెళ్లిరోజే కాటేసిన కట్నం

వేధింపులు భరించలేక వివాహిత బలవన్మరణం

- క్రిమిసంహారక మందుతాగి ఆత్మహత్య
- మ్యారేజ్ డే రోజే అఘాయిత్యం



అశ్విని మృతదేహం

వేములవాడఅర్బన్: సంసార జీవితంపై ఎన్నో కలలుకన్న ఓ యువతి భర్త, అత్తమామలపై ఎంతో నమ్మకంతో అత్తవారింట్లో అడుగు పెట్టింది. వైవాహిక జీవితాన్ని ఆనందమయం చేసుకుందామనుకుంది. కొద్దిరోజులు దాంపత్య జీవితం ఆనందంగా గడిసింది. ఇంతలో భర్తను కట్న పిశాచి ఆవహించింది. అదనపు కట్నం కావాలనే దుర్బుద్ధి పుట్టించింది. దీనికి అత్తమామలు కూడా వత్తాసు పలకడం ఆమెను కలచివేసింది. రోజురోజుకు వేధింపులు పెరుగడంతో ఆమె కలలు కల్లలయ్యాయి. పుట్టింటివారికి భారం కాలేక, వేధింపులు భరిస్తూ అత్తవారింట్లో ఉండలేక బలవంతంగా ప్రాణాలు తీసుకుంది. ఈ సంఘటన వేముల వాడ మండలం శాత్రాజుపల్లి గ్రామంలో జరిగింది. పోలీసులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన గుడిసె లింగయ్య–కనుకమ్మ దంపతుల చిన్న కూతురు అశ్విని(26) వివాహం అదే గ్రామానికి చెందిన కొలాపురం రాజయ్య–బుచ్చవ్వ కుమారుడు రవికుమార్‌తో 2016, ఆగస్టు 19న జరిగింది. వివాహం సమయంలో ఒప్పుకున్న కట్నం రూ.3 లక్షలు అప్పజెప్పారు. అయితే కొద్దిరోజులుగా భర్త రవికుమార్, అత్తమామలు అదనపు కట్నం కోసం అశ్వినిని వేధిస్తున్నారు. ఇటీవల వేధింపులు ఎక్కువ కావడంతో మనస్తాపం చెందింది. శనివారం పెళ్లిరోజు కావడంతో అదనపు కట్నం విషయమై శుక్రవారం రాత్రి కూడా భర్త, అత్తమామలు అశ్వినిని తీవ్రంగా వేధించారు. ఆమెతో గొడవ పడ్డారు. మానసికంగా, శారీరకంగా హింసించారు. దీంతో మనస్తాపం చెందిన బాధితురాలు రాత్రంతా ఆలోచించి చావే శరణ్యమనుకుంది. శనివారం తెల్లవారుజామున ఇంట్లో ఉన్న క్రిమిసంహారక మందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు కరీంనగర్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందింది. సంఘటన స్థలాన్ని డీఎస్పీ అవధాని చంద్రశేఖర్, పట్టణ సీఐ శ్రీనివాస్ పరిశీలించారు. తమ కూతురు చావుకు కట్నం వేధింపులే కారణం అని తల్లిదండ్రులు ఆరోపించారు. ఈమేరకు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో భర్త తోపాటు అత్తమామలు రాజయ్య, బుచ్చవ్వపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై షఫీ తెలిపారు.

వృద్ధురాలి దారుణ హత్య

- దమ్మయ్యపేటలో ఘటన



మృతదేహాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ కరుణాకర్

కొడిమ్యాల(చొప్పదండి): మండలంలోని దమ్మయ్యపేట గ్రామానికి చెందిన బొజ్జ రాజమల్లవ్వ(65) దారుణ హత్యకు గురైంది. శనివారం రాత్రి ఇంట్లో నిద్రపోయిన వృద్ధురాలు తెల్లవారేసరికి హత్యకు గురైకనిపించింది. పోలీసులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. రాజమల్లవ్వ భర్త మరణించడంతో ఆమె తన కొడుకులు వద్ద ఉంటోంది. రోజు లాగానే శనివారం రాత్రి కూడా భోజనం చేసి తన గదిలో నిద్రపోయింది. ఆదివారం ఉదయం నిద్రలేచిన కుటుంబ సభ్యులు రాజమల్లవ్వ గది తలుపులు తెరిచి ఉండడాన్ని గమనించారు. లోపలికి వెళ్లి చూడగా రాజమల్లవ్వ రక్తపు మడుగులో శవమై కనిపించింది. దీంతో ఆందోళన చెందినవారు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలాన్ని డీఎస్పీ కరుణాకర్, సీఐ కృపాకర్, ఎస్సై కిరణ్‌కుమార్ పరిశీలించారు. మృతురాలి మెడ భాగం సగం వరకు తెగి ఉంది. కుటుంబ సభ్యులతో మాట్లాడి వివరాలు నమోదు చేసుకున్నారు. రాజమల్లవ్వ కూతురు ఫిర్యాదు మేరకు అనుమానాస్పద హత్యగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఉపాధి కోసం గల్ఫ్‌కు.. శవపేటికలో ఇంటికి



గుంటి దేవయ్య(ఫైల్)



నేత సుధాకర్(ఫైల్)

చందుర్తి(వేములవాడ): ఉన్న ఊరిలో ఉపాధి కరువై జీవనోపాధి కోసం దేశం కాని దేశం వెళ్లిన ఓ వలస జీవిని మృత్యువు గుండెపోటు రూపంలో బలి తీసుకుంది. ఆదివారం శవపేటికలో మృతదేహం స్వగ్రామం చేరింది. వివరాల్లోకి వెళ్తితే చందుర్తి మండలం మల్యాల గ్రామానికి చెందిన గుంటి దేవయ్య(55) జీవనోపాధి కోసం పదేళ్లుగా దుబాయ్ వెళ్లొస్తున్నాడు. గతేడాది ఇంటికి వచ్చి వెళ్లాడు. ఈ నెల 9న దుబాయ్‌లో పనికి వెళ్లిన చోటనే చాతిలో నొప్పి వస్తుందని స్నేహితులకు తెలిపాడు. వెంటనే అతడిని ఆస్పత్రికి తరలిస్తుండగా మృతిచెందాడు. ఈ విషయాన్ని దేవయ్య స్నేహితులు అతని బంధువులకు ఫోన్ ద్వారా సమాచారమిచ్చారు. శవం కోసం పది రోజులుగా బంధువులు, కుటుంబ సభ్యులు కన్నీటితో జాగరణ చేశారు. ఆదివారం మృతదేహం శవపేటికలో ఇల్లు చేరడంతో కుటుంబ సభ్యులు ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. శవపేటికపై కుటుంబ సభ్యులు, బంధువులు రోదిస్తున్న తీరు అక్కడున్న వారందరిని కన్నీరు పెట్టించింది. మృతుడికి భార్య స్వరూప, కుమారుడు ప్రవీణ్, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. గల్ఫ్ బాటలో మృతి చెందిన దేవయ్య కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని సర్పంచ్ దొంగరి భూమయ్య కోరారు.

గన్నేరువరం(మానకొండూర్): మండలంలోని ఖాసీంపేటకు చెందిన నేత సుధాకర్(42) ఉపాధి కోసం సౌదీఅరేబియా వెళ్లాడు. నెల రోజుల క్రితం అక్కడే గుండెపోటు మృతి చెందాడు. శవపేటిక ఆదివారం స్వగ్రామానికి చేరింది. రెండేళ్ల క్రితం స్వగ్రామానికి వచ్చి వెళ్లిన సుధాకర్ మృతి చెందిన సమాచారాన్ని అతని స్నేహితులు కుటుంబసభ్యులకు అందించారు. మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకురావడానికి ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఈ క్రమంలో సర్పంచ్, బీజేపీ కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు ఏలేటి చంద్రారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు సాయిని మల్లేశంను సుధాకర్ కుటుంబసభ్యులు సంప్రదించారు. ఈ విషయాన్ని జిల్లా అధ్యక్షులు కొత్త శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్సీ రాంచందర్‌రావు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై కేంద్ర విదేశాంగ మంత్రి సుష్మాస్వరాజ్ సంప్రదించగా, వారి ఆదేశాల మేరకు మృతదేహం ఇండియాకు రప్పించారు. శవపేటిక స్వగ్రామానికి చేరగానే కుటుంబసభ్యుల రోదనలు మిన్నంటాయి. మృతుడికి భార్య శారద, కుమారులు బన్ని, సుమన్ ఉన్నారు.

ఆర్టీసీ డ్రైవర్‌పై దాడి

జ్యోతినగర్(రామగుండం): తమకు సైడ్ ఇవ్వలేదని కోపంతో ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు ఆర్టీసీ బస్సు డ్రైవర్‌పై ఎన్టీపీసీలో ఆదివారం దాడి చేశారు. హుస్నాబాద్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు గోదావరిఖని వైపు వస్తుండగా మేడిపల్లి సెంటర్‌లో బైక్‌పై వచ్చిన ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు హారన్ కొట్టారు. అయినా బస్సు సైడ్ ఇవ్వలేదని కొంతదూరం వచ్చాక బస్సు ఆపారు. బూతులు తిడుతూ డ్రైవర్‌ను బస్సులో నుంచి బయటకు లాగారు. దీంతో డ్రైవర్‌తోపాటు బస్సు ఊడా ఊడిపోయి కిందపడింది. తర్వాత వారు పారిపోయారు. ఈమేరకు డ్రైవర్ రాజు ఎన్టీపీసీ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

దంపతులను వేధించిన యువకుడిపై కేసు

ఓదెల(పెద్దపల్లి): పొత్కపల్లి గ్రామానికి చెందిన పెండం రంజిత్–సుశ్మిత దంపతులను మూడె నెలలుగా సెల్‌ఫోన్‌లో వేధిస్తున్న యువకుడిపై ఆదివారం కేసు నమోదుచేసినట్లు పొత్కపల్లి ఏఎస్సై ప్రసాదరావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. వీణవంక పోలీస్‌స్టేషన్ పరిధిలోని కనపర్తి గ్రామానికి చెందిన చర్లపల్లి రాజేశ్ అనే యువకుడు పెండం రంజిత్–సుశ్మిత దంపతులకు నిత్యం ఫోన్ చేసి వేధిస్తున్నాడు. ఇద్దరికీ వేర్వేరుగా ఫోన్‌చేసి ఒకరి గురించి ఒకరికి చెడుగా చెప్పేవాడు. మూడు నెలలుగా వేధింపులు కొనసాగుతుండడంతో రంజిత్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈమేరకు ఫోన్ నంబర్ ఆధారంగా నిందితుడు చర్లపల్లి రాజేశ్‌గా గుర్తించిన పోలీసులు అతడిపై 354డి సెక్షన్‌కింద కేసునమోదు చేశారు.

విద్యుదాఘాతంలో గేదె మృతి

మల్యాల(చొప్పదండి): మండలంలోని మానాల గ్రామంలో విద్యుత్ తీగ తెగిపడి చూడి గేదె మృతిచెందింది. గ్రామానికి చెందిన రైతు శెవాల బీరయ్యకు చెందిన చూడి గేదె విద్యుత్ తీగ తెగి గేదెపై పడడంతో అక్కడికక్కడే మృతి చెందింది. శనివారం రాత్రి గేదె ఇంటికి రాకపోవడంతో బీరయ్య వెతికినా దొరకలేదు. ఆదివారం ఉదయం సమీపంలోని పొలాల్లో వెతకగా, విద్యుత్ తీగ గేదెపై పడి మృతిచెందినట్లు గుర్తించారు. రూ.50 వేలు నష్ట పోయామని పేర్కొన్నారు.

డెంగీతో యువకుడి మృతి



సతీశ్(ఫైల్)

జమ్మికుంటరూరల్(హుజూరాబాద్): డెంగీతో ఓ యువకుడు మృతిచెందిన సంఘటన జమ్మికుంట మండలం మాచనపల్లిలో జరిగింది. మృతుడి కు టుంబ సభ్యుల కథనం ప్రకారం.. మాచనపల్లి గ్రామానికి చెందిన రోమాల సారయ్య–సారమ్మ దంపతుల రెండో కుమారుడు సతీశ్(25)కు 15 రోజుల క్రితం జ్వరం వచ్చింది. పట్టణంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్నాడు. అయినా జ్వరం తగ్గక పోవడంతో వరంగల్ ఎంజీఎంకు తరలించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రికి తీసుకెళ్లారు. చికిత్సపొందుతూ పరిస్థితి విషమించి ఆదివారం వేకువజామున మృతిచెందాడు.

నిప్పంటించుకుని యువకుడు..

కోల్‌సిటీ: గోదావరిఖనిలో ఈగ కిషోర్(35) ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. వన్‌టౌన్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు... స్థానిక కళ్యాణ్‌నగర్‌కు చెందిన కిశోర్ 12 ఏళ్ల వయసు నుంచే కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటున్నాడు. వివాహం కాకపోవడంతోపాటు మద్యానికి బానిసయ్యాడు. మతిస్థిమితం లేదని, వివిధ ప్రాంతాలు తిరుగుతూ అప్పుడప్పుడు కళ్యాణ్‌నగర్‌లో తిరుగుతుంటాడని పోలీసులు తెలిపారు. కుటుంబ సభ్యులు కూడా కిశోర్‌ను వదిలేశారు. ఈ నేపథ్యంలోనే ఆదివారం తెల్లవారుజామున సుమారు 2 గంటల ప్రాంతంలో, స్థానిక కళ్యాణ్‌నగర్‌లోని ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ ఏటీఎం ముందు రోడ్డు పక్కన మంటల్లో తీవ్రంగా గాయపడి మృతి చెందాడు. రోడ్డుపై వెళ్తున్న స్థానికులు చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. కిశోర్ మృతదేహాన్ని వన్‌టౌన్ సీఐ జి.కృష్ణ, ఎస్సైలు దేవయ్య, రమేశ్‌బాబు పరిశీలించారు. జీవితంపై విరక్తితోనే కిశోర్ ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్య చేసుకున్నాడని, మృతుడి అన్న ప్రసాద్‌రావు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈమేరకు ఆత్మహత్యగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై దేవయ్య తెలిపారు.

క్రిమిసంహారక మందు ప్రభావంతో రైతు మృతి

జమ్మికుంటరూరల్(హుజూరాబాద్): పత్తి పంట కు క్రిమిసంహారక మందు పిచికారీ చేసిన ఓ రైతు విషప్రభావంతో మృతి చెందిన సంఘటన మండలంలోని గోవిందాపూర్‌లో జరిగింది. మృతుడి కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. కోరపల్లి పరిధిలోని గోవిందాపూర్ గ్రామానికి చెందిన బొౌతు యాదగిరి(41) తన పత్తి చేనులో క్రిమిసంహారక మందు ఆదివారం పిచికారీ చేశాడు. ఇంటికి వచ్చి నీళ్లు తాగాడు. కొద్దిసేపటికే వాంతులు చేసుకుని అపస్మారక స్థితికి చేరుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆటోలో ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందా డు. మృతుడికి భార్య భాగ్యలక్ష్మి, ఇద్దరు కుమారులు ఉన్నారు.

అనుమానాస్పదంగా ఒకరు..



మొండయ్య మృతదేహం

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని మర్రిపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి శనివారం మధ్యాహ్నం ఇంట్లో అపస్మారక స్థితిలో ఉండగా కుటుంబసభ్యులు ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ రాత్రి మృతిచెందాడు. అంతర్గాం హెడ్ కానిస్టేబుల్ వన పర్తి రాజేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. మర్రిపల్లి గ్రామానికి చెందిన రాగుల మొండయ్య(55) శనివారం మధ్యాహ్నం ఇంట్లో అపస్మారక స్థితిలో పడి ఉండడాన్ని గుర్తించి కుటుంబసభ్యులు హుటాహుటిన చికిత్స నిమిత్తం గోదావరిఖని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. చికిత్స చేసిన వైద్యులు బాధితుడి నోటి నుంచి క్రిమిసంహారక మందు వాసన వస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో పరిస్థితి విషమించి రాత్రి మృతిచెందాడు. అయితే ఇంటి సమీపంలో ఎక్కడా క్రిమిసంహారక మందు డబ్బా లభ్యం కాకపోవడంతో అసలు ఆత్మహత్యకు పాల్పడిన కారణాలు తెలియరాలేదు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబసభ్యులకు అప్పగించారు. మృతుడికి భార్య నర్సమ్మ, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. కుమారుడు రాగుల పోశం ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.

గాయపడిన వ్యక్తి మృతి

సుల్తానాబాద్(పెద్దపల్లి): పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం రేగడి మద్దికుంట గ్రామానికి చెందిన బొద్దు కొమురయ్య(60) ఆదివారం మృతి చెందినట్లు ఎస్సై దేవేందర్ తెలిపారు. ఈనెల 18న రాత్రి అదే గ్రామానికి చెందిన తుమ్మల కొమురయ్య, దాడి తిరుపతి, దాడి చిన్న తిరుపతి, ఆవుల శంకర్, దాడి లక్ష్మి, ఆవుల దేవ పాత కక్షల తోకొమురయ్యపై దాడిచేశారు. ఈ సంఘటనలో అతడు తీవ్రంగా గాయపడ్డా డు. కుటుంబ సభ్యులు సుల్తానాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స చేసిన డాక్టర్లు పరిస్థితి విషమంగా ఉందని మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి కొమురయ్య ఆదివారం మృతి చెందాడు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్ నికోబార్ దీవులు, పశ్చిమ తీరం, మధ్య మహారాష్ట్ర, పశ్చిమ మధ్యప్రదేశ్, తూర్పు గుజరాత్, ఉత్తరాఖండ్, ఈశాన్య రాష్ట్రాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. వాయువ్య మైదానాలు, తూర్పు రాజస్తాన్, తూర్పు, మధ్య భారతంలోని మిగిలిన ప్రాంతాల్లో చిరుజల్లులు కురవచ్చు.

గుంటూరు/కరీంనగర్ వాతావరణం

గరిష్టం కనిష్టం

28.2°/24.0° / 26.2°/23.3°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	29.6	26.0
కోల్‌కతా	32.7	27.2
బెంగళూరు	28.6	20.3
ముంబై	27.8	25.6
చెన్నై	34.3	24.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
నెల్లూరు	34.6/28.0	కర్నూలు	29.1/23.2
చిత్తూరు	34.4/26.2	నల్లగొండ	28.6/23.4
తిరుపతి	34.4/26.2	గుంటూరు	28.2/24.0
అనంతపురం	33.8/24.7	కాకినాడ	27.5/24.7
శ్రీకాకుళం	32.5/25.5	ఖమ్మం	27.0/19.4
విజయనగరం	32.5/25.5	కరీంనగర్	26.2/23.3
కడప	31.2/24.5	వరంగల్	26.1/24.0
ఒంగోలు	29.8/24.9	నిజామాబాద్	26.0/23.5
ఏలూరు	29.8/24.6	మహబూబ్‌నగర్	26.0/22.5
రాజమండ్రి	29.8/24.6	ఆదిలాబాద్	26.0/21.3
తాడేపల్లిగూడెం	29.8/24.6	హైదరాబాద్	25.7/21.9
విశాఖపట్నం	29.3/26.0	రంగారెడ్డి	25.7/21.1
విజయవాడ	29.1/24.1	మెదక్	25.4/21.5

బుల్లితెర

www.sakshi.com

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్‌ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 బతుకు చిత్రం
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 జనపథం
మ.12.00 ఫస్ట్ హాఫ్ ప్రైమ్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.30 క్రైమ్ స్టోరీ
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజైన్ స్టోరీ


టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 సాగరసంగమం
ఉ.09.30 నాగ ప్రతిష్ఠ
మ.12.00 చిరునవ్వుతో
సా.06.00 వాసు
రా.09.00 మృగరాజు




మూవీస్ నౌ
ఉ.09.00 డెమాలిషన్ మ్యాన్
ఉ.11.15 సిటీ లైట్స్
మ.01.00 యాంట్-మ్యాన్
సా.06.20 మ్యాన్ ఆఫ్ స్టీల్
రా.11.50 సూపర్‌మ్యాన్ 2




హెచ్‌బీవో
ఉ.07.21 10.000 బి.సి.
ఉ.09.20 ద గాడ్‌ఫాదర్
మ.12.29 ద హ్యాంగోవర్-2
సా.04.15 ద డార్క్ నైట్ రైజెస్
రా.07.16 ఫైనల్ డెస్టినేషన్ 5



స్టార్ మూవీస్
ఉ.06.45 గాడ్జిల్లా
మ.01.17 లైఫ్ ఆఫ్ పై
సా.06.18 స్పైడర్ మ్యాన్ 2
రా.09.00 టామ్ యమ్ గూంగ్
రా.11.18 ఇండిపెండెన్స్‌డే



మా మూవీస్
ఉ.07.00 తీన్‌మార్
ఉ.09.00 మొదటి సినిమా
మ.12.00 అసాధ్యుడు
మ.03.00 కాయ్ రాజా కాయ్
సా.05.00 ఒక లైలాకోసం



జీ సినిమా
ఉ.04.45 బిన్ బులాయే బరాతి
ఉ.09.57 మైనే ప్యార్ కియా
మ.02.13 లింగా
సా.05.29 వీర్
రా.09.00 బిజినెస్‌మ్యాన్ 2

తిరుమల సమాచారం

తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండాం.

సాయింత్రం 6 గంటలకు అందిన సమాచారం, గదుల వివరాలు:

ఉచిత గదులు	– ఖాళీ లేవు
రూ.50 గదులు	– ఖాళీ లేవు
రూ.100 గదులు	– ఖాళీ లేవు
రూ.500 గదులు	– ఖాళీ లేవు
సేవలు	
సహస్రదీపాలంకరణ సేవ	– ఖాళీ లేవు
వసంతోత్సవం	– ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	– ఖాళీ లేవు
సోమవారం ప్రత్యేక సేవ	: విశేష పూజ



వేములవాడ ఆలయ సమాచారం

వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి సన్నిధిలో ఆదివారం భక్తుల రద్దీ కొనసాగింది. సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం మేరకు...

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	02	1,000
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	10	750
నందీశ్వర సాధారణ	04	350
రాజేశ్వరపురం ఏసీ	01	750
రాజేశ్వరపురం సాధారాణ	03	350
లక్ష్మీగణపతి	23	250
పార్వతీపురం స్పెషల్	25	500
పార్వతీపురం సాధారణ	32	200
శివపురం	35	150
శంకరపురం	58	50

లడ్డూప్రసాదం, పులిహోర, లడ్డూ భోగం అందుబాటులో ఉన్నాయి. – వేములవాడ



చికెన్ ధరలు

లైవ్ కోడి	:	80	బోన్‌లెస్	:	350
చికెన్	:	120	మటన్ కిలో	:	500
స్కిన్‌లెస్	:	160			- కరీంనగర్



Padi-Panta

కాండం తొలుస్తోంది

వీణవంక(హుజూరాబాద్): జిల్లా వ్యాప్తంగా ఖరీఫ్ నాట్లు దాదాపు పూర్తయ్యాయి. ప్రస్తుతం పైరువేసి 15–20 రోజులు కావస్తోంది. కొన్నిచోట్ల నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నాట్లు వేస్తున్నారు. అయితే వరి పైరుపై దాడిచేసే చీడపీడల్లో కాండం తొలుచు పురుగు అతి ప్రమాదకరమైంది. ఇది నారుమడి నుంచే ఉధ్రుతి ఎక్కవగా ఉంటుంది. గింజ పాలుపోసే వరకు పంటను నష్టపరుస్తుంది. సకాలంలో తగిన సస్యరక్షణ చర్యలు చేపడితే పురుగును నివారించి, పంటను కాపాడుకోవచ్చునని వ్యవసాయాధికారి హరిత సూచిస్తున్నారు.



హరిత, ఏవో

లద్దె పురుగు వృద్ధి..

లద్దె పురుగులు 4–8 దశల్లో వృద్ధి చెందుతాయి. 30–40 రోజుల్లో లార్వా దశను పూర్తి చేసుకుంటాయి. పిల్ల పురుగులు గుంపులుగా మొక్క పైభాగాన చేరి అక్కడి నుంచి గాలి, నీరు ద్వారా ఇతర మొక్కలకు చేరుకుంటాయి. సోకిన రెండు రోజుల్లో ఆకు తొడిమను గోకి తింటాయి, రెండో దశ నుంచి ఆకుల్ని కత్తిరించి తమ చుట్టూ గొడుగుల చుట్టుకుంటాయి. వాతావరణం అనుకూలంగా ఉంటే 6–10 రోజుల్లో కోశస్థ దశనుంచి రెక్కల పురుగుగా బయటకు వస్తుంది. కాండం తొలుచు పురుగు జీవితకాలం కనీసం 50–68 రోజులు.

తల్లిరెక్క పురుగు..

తల్లి రెక్కల పురుగు ముదురు గోధుమ రంగులో ఉంటుంది. రెక్కల మధ్యలో నల్లని మచ్చ, ఉదరం చివర పట్టు లాంటి వెంట్రుకలు కుచ్చుగా ఉంటాయి. నారు మడిలోనూ, పంట వేసిన తర్వాత ఆకుల చివర పై భాగాన గుడ్లుపెట్టి వాటిని తన వెంట్రుకల కింద కప్పుతుంది. ఒక్కో సమదాయంలో 15–80 గుడ్లు ఉంటాయి. తల్లి పురుగు 150–300 వరకు గుడ్లు పెడుతుంది. ఈ గుడ్ల నుంచి 5–8 రోజుల్లో పిల్ల(లద్దె) పురుగు బయటకు వస్తాయి. లద్దె పురుగు పసుపు కలిపిన తెలుపు రంగులోనూ, తల భాగం నారింజ రంగులో ఉంటుంది.

చేనును ఇలా నష్టపరుస్తుంది..

లద్దె పురుగు నారుమడిలో కాండాన్ని తొలుస్తుంది. దీంతో నారు ఎరుపు రంగులోకి మారి చనిపోతుంది. పైరులో అయితే కాండం లోపలికి చేరి కణజాలాన్ని తినేస్తుంది. దీంతో మొవ్వు ఎండిపోతుంది. దీన్నే ఊసతిరుగుడు రోగం అంటారు. మొవ్వును లాగితే తేలికగా వస్తుంది. దీని ఉధ్రుతి ఎక్కువగా పైరు చిరుపొట్టకు ఉన్నప్పుడు సోకుతుంది. దీంతో గింజ తాలుగింజలుగా మారి దిగుబడి తగ్గిపోతుంది.

నివారణ చర్యలు..

నారుమడి దశలో ఉన్నప్పుడు పురుగులు కనిపిస్తే నాటు వేయడానికి వారం రోజుల ముందు మడిలో నీరు పలుచగా పెట్టి నారుమడికి 160గ్రాముల చొప్పున కార్బోఫ్యూరాన్ గుళికల్ని చల్లాలి. లేకుంటే లీటరు నీటికి 2మిల్లీ లీటర్ల క్లోరిఫైరిఫాస్, పిచికారి చేసుకోవాలి. నాటు వేసేటప్పుడు నారుకొనల్ని తుంచి వేస్తే మంచిది. నత్రజని ఎరువుల వాడకంలోనూ సమతూల్యత పాటించాలి. పైరు పిలక దశలో ఉన్నప్పుడు ఐదు శాతం చనిపోయిన మొవ్వులు కనిపిస్తే వెంటనే సస్యరక్షణ చర్యలు చేపట్టాలి. లీటరు నీటికి 2.5 మిల్లీ లీటర్ల క్లోరిఫైరిఫాస్ లేదా 2 మిల్లీ లీటర్ల మోనోక్రోటోఫాస్‌ను పిచికారీ చేయాలి. నాటువేసిన 15–25 రోజుల మధ్య ఎకరాకు 10 కిలోల కార్బోఫ్యూరాన్ గుళికల్ని వేసుకోవాలి. గుళికల్ని వేయని యెడల 1.5గ్రాముల ఎసిఫేట్‌ను పిచికారి చేసుకుంటే కాండం తొలుచు పురుగును తరిమికొట్టచ్చు.



కాండం తొలుచు పురుగు సోకిన వరి



చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	120	140

భవిష్యం

మేషం: కార్యక్రమాలలో ఆటంకాలు. వృథా ఖర్చులు. బంధువర్గంతో తగాదాలు. అనారోగ్యం. వ్యాపారాలు, ఉద్యోగాలలో గందరగోళంగా ఉంటుంది. దేవాలయదర్శనాలు.

వృషభం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. నూతన పరిచయాలు. అందరిలోనూ గుర్తింపు. యత్నకార్యసిద్ధి. పరపతి పెరుగుతుంది. వ్యాపార, ఉద్యోగాలలో చికాకులు తొలగుతాయి.

మిథునం: ఆదాయానికి మించి ఖర్చులు. కొత్త బాధ్యతలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్య సూచనలు. ఆస్తి వివాదాలు నెలకొంటాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.



కర్కాటకం: నూతన ఉద్యోగ ప్రాప్తి. చిన్ననాటి స్నేహితులతో ఆనందంగా గడుపుతారు. మీ సేవలకు గుర్తింపు లభిస్తుంది. ప్రముఖులతో పరిచయాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఉత్సాహవంతంగా ఉంటుంది.

సింహం: ప్రయాణాలలో ఆటంకాలు. కార్యక్రమాలు వాయిదా వేస్తారు. సోదరులతో భూవివాదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఇబ్బందులు. అప్పులు చేయాల్సివస్తుంది.

కన్య: నూతన కార్యక్రమాలు ప్రారంభిస్తారు. ఆలోచనలు అమలు చేస్తారు. గత సంఘటనలు గుర్తుకొస్తాయి. వ్యాపార, ఉద్యోగాల్లో ఉత్సాహవంతంగా ఉంటుంది. దేవాలయ దర్శనాలు.

తుల: ఇంటిలో శుభకార్యాలు. ఆకస్మిక ధనలాభం. యత్నకార్యసిద్ధి. హోదాలలో ఉన్న వారితో పరిచయాలు. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. వ్యాపార, ఉద్యోగాలలో ముందుకు సాగుతారు.

వృశ్చికం: దూరప్రయాణాలు. కార్యక్రమాలలో అవాంతరాలు. విలువైన వస్తువులు జాగ్రత్త. కష్టానికి తగ్గ ఫలితం ఉండదు. వ్యాపారాలు, ఉద్యోగాలలో మార్పులు ఉండవచ్చు.

ధనుస్సు: కొన్ని కార్యక్రమాలు వాయిదా వేస్తారు. బంధువులతో అకారణ వైరం. ఆరోగ్య, కుటుంబసమస్యలు. భూవివాదాలు నెలకొంటాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో చికాకులు.

మకరం: కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఆత్మీయుల నుంచి శుభవర్తమానాలు. అదనపు రాబడి ఉంటుంది. సన్నిహితులు, స్నేహితులతో ఉత్సాహంగా గడుపుతారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో చిక్కులు తొలగుతాయి.

కుంభం: కార్యజయం. శుభకార్యాలలో పాల్గొంటారు. పాత స్నేహితులను కలుసుకుంటారు. కాంట్రాక్టులు దక్కించుకుంటారు. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల వాతావరణం.

మీనం: కార్యక్రమాలలో ఆటంకాలు. వృథా ఖర్చులు. దూరప్రయాణాలు. బంధువులు, స్నేహితులతో తగాదాలు. కాంట్రాక్టులు చేజారతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో చిక్కులు తప్పవు.

– సింహంభట్ల సుబ్బారావు



అపరిశుభ్రం..!

పశువైద్యశాల పరిసరాలు

- కొరవడిన పారిశుధ్యం
- సిబ్బంది కొరత కారణమా.?
- పట్టించుకోని అధికారులు

సంపూర్ణ స్వచ్ఛభారత్ అంటూ ఒకవైపు ప్రభుత్వం ప్రచారం చేస్తున్నా, మరోవైపు ప్రభుత్వ కార్యాలయాల్లో మాత్రం పారిశుధ్యం కనిపించడం లేదు. పశువైద్యశాలల ఆవరణ అధ్వానంగా ఉంది. పశువైద్యశాల ఆవరణలో కనీసం హరితహారంలో మొక్కలు నాటక పోవడంతో అధికారుల పనితీరుకు నిదర్శనం. పశువైద్యశాలతో పాటు, సబ్‌సెంటర్లలో పరిశుభ్రత పాటించడం లేదు. ఇప్పటికైనా అధికారులు పశువైద్యశాలలో పరిశుభ్రతతో పాటు ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.

మేడిపెల్లి: మేడిపెల్లి మండలంలో మేడిపెల్లి, మన్నెగూడెం, పోరుమలల్లో పశు వైద్యశాలలు ఉండగా కట్లకుంట, భీమారంలో మాత్రం పశువైద్యశాల సబ్‌సెంటర్లు ఉన్నాయి. వీటిలో ప్రతి పశువైద్యశాలలో ఒక డాక్టర్‌తో పాటు కాంపౌండర్, అటెండర్ ఉండాలి. సబ్‌సెంటర్లలలో జూనియర్ వెటర్నరీ అధికారితో పాటు అటెండర్ ఉండాల్సి ఉంది. అన్ని పశువైద్యశాలల్లో కాంపౌండర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటితో పాటు భీమారం, మన్నెగూడెం, మేడిపెల్లిలో అటెండర్ పోస్టులు ఖాళీగా ఉండడంతో ఆయా పశువైద్యశాలల్లో పారిశుధ్యం కరువైంది. ముఖ్యంగా భీమారం పశువైద్యశాలలో పరిస్థితి మరీ అధ్వాన్నంగా ఉంది. దీని పరిధిలో భీమారంతో పాటు కమ్మరిపేట, వెంకట్రావుపేట, రాగోజీపేట, ఒడ్యాడు, కాచారం, రంగాపూర్ గ్రామాలు ఉన్నాయి. కాని ఇక్కడ మాత్రం కేవలం జూనియర్ వెటర్నరీ అసిస్టెంట్ మాత్రమే ఉండడం, అటెండర్ లేకపోవడంతో పశువైద్యశాలను శుభ్రపరిచేవారు కరువయ్యారు.



భీమారం పశువైద్యశాల



రాయికల్ పట్టణంలోని ఇందిరానగర్ కాలనీకి వెళ్లే రోడ్డు అధ్వానంగా మారింది. చిన్నపాటి వర్షానికే బురదమయంగా మారింది. అధికారులు స్పందించి నూతన రోడ్డును వేయాలి.

-వేముల స్వామి, రాయికల్

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9705346639

న్యూస్ బాక్స్

కరపత్రం విడుదల

మేడిపెల్లి: కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం అనుబంధ సంఘం అయిన దళిత శోషన్ ముక్తి మంచ్ జాతీయ సమావేశాలు ఈనెల 27 మరియు 28 తేదీలలో హైదరాబాద్‌లో జరుగుతున్నాయని వాటిని విజయవంతం చేయాలని కోరుతూ ఆదివారం మండలంలోని కట్లకుంటలో కరపత్రం విడుదల చేశారు. ప్రతి ఒక్కరు ఇందులో పాల్గొని జాతీయ సమావేశాలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కన్వీనర్ కాయితి శంకర్, నాయకులు విజయ్, నరేశ్, నర్సయ్య, అజయ్, శ్రీకాంత్, వర్దన్, అనీల్, రాజేందర్, శేఖర్, చక్రి పాల్గొన్నారు.

22 నుంచి మోరపల్లిలో యోగా శిక్షణ

జగిత్యాలరూరల్: జగిత్యాల మండలంలోని మోరపల్లి గ్రామంలో ఈ నెల 22 నుంచి ఐదు రోజుల పాటు భారత్ స్వభిమాన్ ట్రస్ట్, పతంజలి యోగా సంథ్ ఆధ్వర్యంలో ఉచిత యోగ శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయని జిల్లా యోగా ప్రచారక్ కస్తూరి రాజన్న, గ్రామ సర్పంచ్ పత్తి రెడ్డి మహిపాల్ రెడ్డి, ఎంపిటిసి దొంగ సునీత తెలిపారు. ఈ శిక్షణ ఉదయం 6 గంటల నుంచి 7.30 గంటల వరకు యోగ శిక్షణ తరగతులు ఉంటాయని, గ్రామంలోని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని కోరారు.

హరితహారంలో ప్రైవేటు పాఠశాలలు పాల్గొనాలి

మేడిపెల్లి: ప్రభుత్వం చేపట్టిన తెలంగాణకు హరితహారంలో ప్రైవేటు పాఠశాలలు కూడా పాల్గొని విజయవంతం చేయాలని మండల ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘం అధ్యక్షుడు కుందారపు మహేందర్ సూచించారు. ఆదివారం మండలంలోని దమ్మన్నపేటలో గల శ్రీవిద్యాభారతి విద్యామందిర్‌లో మండల ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్ల సమావేశం జరిగింది. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ప్రైవేటు పాఠశాల కనీసం 50 మొక్కలు నాటించాలన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్లు ఎదులాపురం దయాకర్, ఒద్దినేని మల్లాల్‌రావు, తోగిటి జగన్, దాసరి పరందాం, పల్లికొండ గణేష్, ఎడ్వర్డ్‌జోయల్, నాగుల గంగాధర్, సజ్జీవ్, సురేశ్ పాల్గొన్నారు.

లంబాడీ మాటు నిర్మాణంతో సస్యశ్యామలం

ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి


లంబాడీ మాటును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

సారంగాపూర్: లంబాడీ మాటు కింద 250 ఎకరాలకు సాగునీరందుతుందని జగిత్యాల ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని రేచపల్లి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మ్యాడారం తండా సమీపంలో ఇటీవల నిర్మాణం పూర్తి అయిన లంబాడీ మాటును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్‌కాకతీయలో లంబాడీ మాటు నిర్మాణం జరపాలని అధికారులకు తాను రాతపూర్వకంగా చేసిన విజ్ఞప్తితో మాటు నిర్మాణానికి ప్రభుత్వం రూ.20 లక్షలు మంజూరు చేసిందన్నారు. పైనుంచి గుట్టలు, వాగుల ద్వారా వస్తున్న వృధా నీటికి అడ్డుగా మాటు నిర్మాణం జరిపే పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ నిర్మాణంతో ప్రస్తుతం రేచపల్లి గ్రామంలోని గిరిజనులతో పాటు, వివిధ కులాలకు చెందిన రైతుల 250 ఎకరాల భూములకు వరకు సాగునీరందడంతో ప్రస్తుతం రైతులు ఈ నీటిని వినియోగించుకొని, నాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ పని తనకు పూర్తి సంతృప్తినిచ్చిందన్నారు. అనంతరం గ్రామంలోని గంగపుత్రుల సంఘం భవనంలో ఎమ్మెల్యే నిధులతో ఏర్పాటు చేస్తున్న ఫ్లోరింగ్ నిర్మాణ పనులను పరిశీలించి పనులు త్వరగా పూర్తికావాలని సూచించారు. గ్రామ శివారుల్లోని బొంబాయి పోచమ్మ ఆలయానికి గ్రామస్తులు బోరు ఏర్పాటు చేశారు. దీనికి విద్యుత్ మోటరును వెంటనే అందించి, భక్తులకు తాగునీరందిస్తానని హామీ ఇచ్చారు. ఆలయం చుట్టూ ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరుకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఆయన వెంట మండల కోఅప్షన్ సభ్యుడు ఎండీ ఇబ్రహీం, వైస్‌ఎంపీపీ కోండ్ర రాంచంద్రారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షుడు గుడిసె జితేందర్, మాజీ ప్రజాప్రతినిధులు మోత్కూరి ప్రసాద్, బేతి పూర్ణచెందర్‌రెడ్డి, ఎడమల సుధాకర్‌రెడ్డి, నాయకులు ఎడమల సుధాకర్‌రెడ్డి, బొడిగం తిరుపతిరెడ్డి, ఆసాది రాజం ఉన్నారు.

డ్రెయినేజీ పనులను అడ్డుకున్న కాలనీవాసులు

జగిత్యాల: పట్టణంలోని బ్రాహ్మణవీధిలో డ్రెయినేజీ పనులను కాలనీవాసులు అడ్డుకున్నారు. ఇటీవల నూతనంగా రోడ్డు వెడల్పు కార్యక్రమన్ని చేపట్టారు. కాగా డ్రెయినేజీ నిర్మాణం కోసం టెండర్లు పిలువగా సుమారు రూ.3లక్షల వ్యయంతో కాంట్రాక్ట్ పనులు చేపట్టారు. కాగా టెండర్ ప్రకారం రెండు ఫీట్లు నిర్మించాల్సివుండగా కాంట్రాక్టర్ ఒక ఫీట్ నిర్మాణం చేపట్టడంతో కాలనీవాసులు పనులు అడ్డుకున్నారు. ఈ విషయంపై కమిషనర్‌ను వివరణ కోరగా రెండు ఫీట్ల నిర్మాణ వాస్తవమే కాని పెద్దగా నిర్మిస్తే ఇబ్బందులు ఏదురవుతాయని నిర్ణయం తీసుకోవాడం జరిగిందన్నారు. నిబంధనల ప్రకారం నిర్మించడం లేదని కౌన్సిలర్ జయశ్రీ ఆరోపించారు.

లోకల్ వాయిస్

బీటీ రోడ్డుగా మార్చాలి



భీమారం నుంచి మన్నెగూడెం రోడ్డు గుంతలు పడి పూర్తిగా చెడిపోయింది. దీంతో వాహనాల దెబ్బతింటున్నాయి. ఈ రోడ్డుపై వెళ్లాలంటేనే భయమేస్తుంది. వాహనాల రాకపోకలతో ఎప్పుడు ఈ రో డ్డు రద్దీగా ఉంటుంది. ఈ రోడ్డును బీటీ రోడ్డుగా మార్చి వాహనదారుల కష్టాలు తీర్చాలి.

- హైమద్‌పాష, భీమారం, మేడిపల్లి

చెరువును వరదకాలువ నీటితో నింపాలి



కొండాపూర్ గ్రామంలో గల చెరువును వరదకాలువ నీటితో నింపుతామని అధికారులు ఎమ్మెల్యేను తీసుకువచ్చి కొబ్బరికాయ కొట్టించారు. కాని ఇంతవరకు పనులు ప్రారంభించలేదు. దీంతో చెరువులో చుక్క నీరు లేకుండా ఎడారిలో మారింది. గ్రామంలో తాగునీటి కష్టాలు కూడా ఎదురవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకొని మా ఊరి చెరువును నింపి మా కష్టాలు తీర్చాలి.

-ఎర్ర రమేశ్, కొండాపూర్, మేడిపల్లి

ఉద్యోగాల కోసం దళారులను నమ్మొద్దు

• ఎస్టీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పంతులానాయక్



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ(రామగుండం): సంస్థలో ఉద్యోలు పెట్టిస్తామని దళారులు చెప్పే మాటలు నమ్మిమోసపోవద్దని ఎస్టీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పంతులా నాయక్ అన్నారు. ఆదివారం స్థానిక సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ఎస్టీల ఉద్యోగాలకు కోసం కృషిచేసిన సింగరేణి యాజమాన్యం, కార్మిక సంఘాల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. సంస్థలో ఉద్యోగాలు పెట్టిస్తామని వచ్చే దళారులను నమ్మొద్దన్నారు. సింగరేణి యాజమాన్యం స్పందించి ఎస్టీలకు 665 పోస్టులు మంజూరు చేసిందని, సింగరేణి విస్తరించి ఉన్న పాత జిల్లాల పరిధిలో 80శాతం, రాష్ట్రంలోని మిగితా జిల్లాలకు 20శాతం ఉద్యోగాలు ఇచ్చేందుకు యాజమాన్యం నిర్ణయించిందన్నారు. ఈవిషయంలో ఎలాంటి అనుమానాలకు తావు లేదన్నారు. పోరాడి సాధించుకున్న ఉద్యోగాలతో ఈప్రాంత వాసులు అభివృద్ధి చెందాలన్నదే తమ అభిమతమన్నారు. సమావేశంలో నాయకులు శంకర్‌నాయక్, రాముడు, మోతీలాల్, వినాయక్, బిక్షానాయక్, శ్రీనివాస్, రాంకోటి, రవి, బీమానాయక్ తదితరులు పాల్గొన్నారు.

అందరికీ లీగల్ సర్వీసెస్ సేవలు

జిల్లా న్యాయమూర్తి ఏవీ.పార్థసారథి



మాట్లాడుతున్న జిల్లా న్యాయమూర్తి పార్థసారథి

మంకమ్మతోట(కరీంనగర్): పేదలతోపాటు సాధారణ ప్రజలందరికీ లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా న్యాయసేవలు అందుతాయని కరీంనగర్ జిల్లాకోర్టు న్యాయమూర్తి ఏవీ.పార్థసారథి అన్నారు. జిల్లా కోర్టు భవనంలో ఆదివారం లీగల్ సర్వీసెస్ అథారిటీ ప్యానెల్ న్యాయవాదులకు వృత్తి నైపుణ్యంలో మాస్టర్ ట్రైనింగ్ ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ ట్రైనింగ్ కార్యక్రమానికి ఏవీ.పార్థసారథి హాజరై న్యాయవాదులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఆయన మాట్లాడుతూ.. వృత్తి నైపుణ్యం మెరుగుపర్చుకున్న న్యాయవాదులు లీగల్‌సర్వీసెస్ అథారిటీ ద్వారా పేదలకు మరింత న్యాయసేవలు అందించాలన్నారు. న్యాయసేవలపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. న్యాయమూర్తి కృష్ణమూర్తి మాట్లాడుతూ.. సమస్యలు తీవ్ర మానసిక ఒత్తిడికి గురిచేస్తాయని సమస్యల పరిష్కారానికి ఆత్మహత్యలు మార్గం కాదన్నారు. న్యాయసేవలపై అవగాహన లేక చాలామంది అఘాయిత్యానికి పాల్పడుతుంటారన్నారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటి సెక్రెటరీ, న్యాయమూర్తి కుషా మాట్లాడుతూ.. పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్స్ న్యాయవాదులు నంద, బి.నారాయణ, రాజేకుమార్ సుబేదారి పాల్గొన్నారు.

26న సబ్ జూనియర్స్ జూడో జట్టు ఎంపిక

కరీంనగర్‌స్పోర్ట్స్: కరీంనగర్ జిల్లా జూడో సంఘం ఆధ్వర్యంలో ఈనెల 26న కరీంనగర్ మంకమ్మతోటలోని సాయిమానేరు పాఠశాలలో కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల జిల్లాలకు సబ్ జూనియర్స్ బాలబాలికల జూడో జట్టును ఎంపిక చేయనున్నట్లు జూడో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కడారు అనంతరెడ్డి, గసిరెడ్డి జనార్దన్‌రెడ్డి తెలిపారు. అండర్–11 నుంచి అండర్–15 వయస్సు మధ్య క్రీడాకారులు అర్హులని పేర్కొన్నారు. 25 కేజీలోపు నుంచి 55 కేజీలపై విభాగంలో బాలబాలికలకు వేర్వేరుగా పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాస్థాయిలో రాణించిన క్రీడాకారులు సెప్టెంబర్ 1 నుంచి 3 వరకు పెద్దపల్లి జిల్లాలోని సుల్తానాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు వయస్సు ధృవీకరణ పత్రం, ఆధార్‌కార్డులతో ఉదయం 11 గంటలకు సాయిమానేరు పాఠశాలలో రిపోర్టు చేయాలని, పూర్తి వివరాలకు 99498 30494 నంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

ఐక్యతతోనే సమస్యలు పరిష్కారం

• రెడ్డిసంఘం ఉత్తర తెలంగాణ కన్వీనర్ రాఘవరెడ్డి

పెద్దపల్లిరూరల్: సమాజంలో అగ్రవర్ణాలుగా చలామణి అవుతున్న రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారిలోనూ పేదలు ఉన్నారని, అలాంటి వారికి ప్రభుత్వ పథకాల వర్తింపులోనూ ప్రాధాన్యమివ్వాలని రెడ్డి సంఘం ఉత్తర తెలంగాణ కన్వీనర్ భూపెల్లి రాఘవరెడ్డి అన్నారు. రాఘవాపూర్‌లోని రెడ్డిగార్డెన్‌లో ఆదివారం ముఖ్యనాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రెడ్డి కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యల సాధనకు ఐక్యంగా ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సుదర్శన్‌రెడ్డి, పెండ్యాల రాంరెడ్డి, కేశవరెడ్డి, బాల్‌రెడ్డి పాల్గొన్నారు. పెద్దపల్లి జిల్లాలోని మండలాలకు కొత్త కార్యవర్గాలను ఖరారు చేశారు. పెద్దపల్లి మండల కన్వీనర్‌గా అజయ్‌పాల్‌రెడ్డి, కో కన్వీనర్‌లుగా బైరెడ్డి రాంరెడ్డి, తిరుపతిరెడ్డి, గడ్డం నర్సింహరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డిని ఎన్నుకున్నారు.

అంబేద్కర్ వర్సిటీలో సెమిస్టర్ విధానం

కొత్తపల్లి(కరీంనగర్): అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో 2017–18 విద్యాసంవత్సరం నుంచి సెమిస్టర్ విధానాన్ని అమలు చేస్తున్నట్లు ఎస్సారార్ ఓపెన్ వర్సిటీ ప్రాంతీయ సమన్వయ కేంద్రం సహాయ సంచాలకుడు ఇ.రాజేందర్‌రెడ్డి తెలిపారు. కరీంనగర్‌లోని ప్రాంతీయ కేంద్రంలో ఆదివారం సీబీసీఎస్ విధానంపై అవగాహన సదస్సులో మాట్లాడారు. యూనివర్సిటీ గ్రాంటు కమిషన్ ఉత్తర్వుల మేరకు ఈ విద్యాసంవత్సరం నుంచి డిగ్రీ కోర్సుల్లో చేరే విద్యార్థులు సీబీసీఎస్ కిందనే సబ్జెక్టులను ఎంపిక చేసుకోవాల్సి ఉంటుందన్నారు. గతానికి భిన్నంగా డిగ్రీ మొదటి సంవత్సరంలోనే బీఏ, బీకాం, బీఎస్సీ సబ్జెక్టులను ఎంచుకోవాలన్నారు. అంబేద్కర్‌వర్సిటీ విద్యార్థులను తక్కువగా చూడకుండా కౌన్సిలర్లు బోధించాలని కోరారు. ఈనెల 24 వరకు డిగ్రీ, పీజీల్లో ప్రవేశాలు పొందవచ్చని సూచించారు.

ఢిల్లీకి బయల్దేరిన సీపీఐ నాయకులు



రామగుండం స్టేషన్‌కు చేరుకున్న సీపీఐ నాయకులు

మంకమ్మతోట (కరీంనగర్): ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా ఉన్న ఇందిరాపార్కు ధర్నాచౌక్‌ను ఎత్తివేయడాన్ని నిరసిస్తూ చౌక్‌పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్‌మంతర్‌వద్ద నిర్వహించే ధర్నాకు సీపీఐ జిల్లా కార్యదర్శి కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో 30మంది నాయకులు ఆదివారం బ యలుదేరి వెళ్లారు. ఢిల్లీకి వెళ్లిన వారిలో జగిత్యా ల జిల్లా కార్యదర్శి బొయిని అశోక్, రాష్ట్ర కౌన్సి ల్ సభ్యులు అందెస్వామి, పొనగంటి కేదారి, జి ల్లా కార్యవర్గ సభ్యులు బోనగిరి మహేందర్, దుడ్డెల లక్ష్మినారాయణ, సర్పంచ్‌లు కె.జయపాల్‌రెడ్డి, సీహెచ్.వేణు, నాయకులు అందె చిన్నస్వామి. కె.మణికంఠరెడ్డి, ప్రవీణ్, మధు, సురే శ్,తిరుపతి,పుల్లయ్య,బూడిదసదాశివ ఉన్నారు.

ఖోఖో చాంపియన్‌గా కరీంనగర్

• ఫైనల్‌లో హైదరాబాద్‌పై విజయం




కరీంనగర్ జట్టుకు షీల్డ్ బహుకరిస్తున్న వెంకటేశ్వర్‌రావు

ముస్తాబాద్ (సిరిసిల్ల): హైదరాబాద్ సరూర్‌నగర్‌లో జరిగిన రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా మహిళల జట్టు విజయం సాధించింది. ఈనెల 17నుంచి 20 వరకు పురుషులు, మహిళల రాష్ట్రస్థాయి ఖోఖో చాంపియన్‌షిప్ పోటీలు సరూర్‌నగర్ స్టేడియంలో జరిగాయని కోచ్ మోహియోద్దీన్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని 10 జట్లు పోటీపడ్డాయని, ఆదివారం మహిళల విభాగంలో ఫైనల్‌లో హైదరాబాద్, కరీంనగర్ జిల్లా జట్లు పోటీపడి ఉత్కంఠగా సాగిన ఫైనల్‌లో కరీంనగర్ మహిళల జట్టు విజయం సాధించిందన్నారు. స్పోర్ట్స్ ఆథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ వెంకటేశ్వర్‌రావు చేతుల మీదుగా కరీంనగర్ జట్టు సభ్యులు బహుమతులు అందుకున్నారు.

కానిస్టేబుల్‌పై దాడి

రాయికల్ (జగిత్యాల): మండలంలోని రామాజీపేట గ్రామశివారులో ఆదివారం రాత్రి అక్రమంగా ఇసుక తరలిస్తుండగా పట్టుకున్న కానిస్టేబుల్ అనిల్‌పై ట్రాక్టర్ యజమాని గోపాల్ దాడిచేసిన ఘటనలో కేసు నమోదు చేసిన్నట్లు జగిత్యాల రూరల్ సీఐ శ్రీనివాస్‌చౌదరి తెలిపారు. మండలంలోని కొత్తపేట వాగునుంచి రాత్రి టీఎస్ 21 టి 0549 నంబర్ ట్రాక్టర్‌లో అక్రమంగా ఇసుకను రాయికల్‌కు తరలిస్తున్నారనే స మాచారంతో కానిస్టేబుల్ అనిల్ రామాజీపేట గ్రామశివారులో ట్రాక్టర్ అడ్డగించగా ట్రాక్టర్ యజమాని గోపాల్ దురుసుగా ప్రవర్తించి అని ల్‌పై దాడిచేశారు. కానిస్టేబుల్ ఫిర్యాదు మేర కు విధులకు అంటకం కలిగించినందుకు, అక్రమంగా ఇసుక రవాణా చేసినందుకు గోపాల్‌పై కేసు నమోదు చేసిన్నట్లు సీఐ పేర్కొన్నారు.



సికింద్రాబాద్ 'గాంధీ'లో 17 పోస్టులకు 17 నింపారు.

ఆదిలాబాద్ నుంచి రొడ్డ దేవిదాస్:

తెలంగాణలోని నాలుగు ప్రభుత్వ బీఎస్సీ నర్సింగ్ కళాశాలలు నైరాశ్యంలో ఉన్నాయి. 2013లో ఆదిలాబాద్, జగిత్యాల, సికింద్రాబాద్, 2012లో వరంగల్ నర్సింగ్ కళాశాలలు ప్రారంభమయ్యాయి. కానీ ఇప్పటివరకు ఈ కళాశాలల్లో రెగ్యులర్ సిబ్బందిని నియమించలేదు. దీంతో సిబ్బంది కొరత వేధిస్తోంది. వరంగల్ కళాశాల ప్రిన్సిపల్ మినహా అన్ని కళాశాలల్లో ఇన్‌చార్జీలు, డిప్యుటేషన్‌లపైనే ఉన్నారు. దీంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడంలేదు. ఉన్న బోధన సిబ్బందిపైనే పనిభారం పెరిగిపోతోంది.

> తెలంగాణలోని అన్ని కళాశాలల్లో కలిపి 248 టీచింగ్, నాన్‌టీచింగ్ పోస్టులకు గాను179 పోస్టులు ఖాళీగానే ఉన్నాయి.



నర్సింగ్‌పై నజరేదీ?

> ఆయా ఆస్పత్రుల్లో పనిచేస్తున్న సీనియర్ స్టాఫ్ నర్సులను డిప్యుటేషన్‌పై నర్సింగ్ కళాశాలలకు పంపించి బోధన చేయిస్తున్నారు.

నైరాశ్యంలో నర్సింగ్ కళాశాలలు

- నాలుగు జిల్లాల్లో భర్తీకాని పోస్టులు
- 248 పోస్టుల్లో 179 ఖాళీ.. 69 భర్తీ
- రెగ్యులర్ పోస్టుల్లేవు.. నిధులూ లేవు..
- విద్యార్థులకు అందని బోధన
- భవనాలులేక ఆస్పత్రి గదుల్లో వసతి

ఒక్క రూపాయీ రాలె..

నాలుగు జిల్లాల్లోని నర్సింగ్ కళాశాలలకు ఇప్పటివరకు ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. దీంతో విద్యార్థులకు కావాల్సిన పరికరాలు, ఇతర సౌకర్యాలు కల్పించలేకపోతున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అయినా పరిస్థితి మారుతుందనుకుంటే అదేతీరు కొనసాగుతోంది. గత, ప్రస్తుత ప్రభుత్వాల నిర్లక్ష్యంతో నర్సింగ్ కళాశాల విద్యార్థినులకు నాణ్యమైన విద్యాబోధన అందడం లేదు. కళాశాల నిర్వహణకు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినా ఇంతవరకు విడుదల చేయలేదు. ప్రతి కళాశాలకు సుమారు రూ.10 కోట్లు అవసరం ఉంటాయని అధికారులు పేర్కొంటున్నారు. ఎన్నిసార్లు ప్రతిపాదనలు పంపినా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రావడం లేదు. కళాశాల మంజూరుతోనే నిధులు విడుదల చేయాల్సి ఉన్నా.. కేవలం నర్సింగ్ సీట్లు కేటాయించి విద్యార్థినులకు ప్రవేశాలు కల్పించారు.


ఒక్కపోస్టూ రెగ్యులర్ కాదు

నాలుగు జిల్లాలో వరంగల్ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ మినహా మిగతా జిల్లాల్లో ఇప్పటి వరకు ఒక్క రెగ్యులర్ పోస్టు కూడా భర్తీ చేయలేదు. రెగ్యులర్ ప్రిన్సిపల్ ఉంటేనే ప్రభుత్వం నుంచి నిధులు విడుదలవుతాయి. కానీ.. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల విద్యార్థినులకు బోధన కష్టాలు తప్పడం లేదు. ప్రస్తుతం ఆయా ఆస్పత్రుల్లో పనిచేస్తున్న సీనియర్ స్టాఫ్ నర్సులను డిప్యుటేషన్‌పై నర్సింగ్ కళాశాలలకు పంపించి బోధన చేయిస్తున్నారు. బోధన సమయంలో విద్యార్థినులకు అవసరమైన పరికరాలు, న్యూట్రిషన్, ప్రాక్టికల్ మెటీరియల్, లైబ్రరీ, ల్యాబ్‌లు, ఎంసీహెచ్ వంటి సౌకర్యాలు కల్పించాల్సి ఉన్నా.. ఆ దిశగా ఆలోచన చేయడం లేదు.

రోగుల వార్డుల్లో వసతి



నాలుగు జిల్లాల్లో 850 మంది విద్యార్థినులు చదువుతున్నారు. ఆదిలాబాద్ నర్సింగ్ కళాశాల విద్యార్థినుల పరిస్థితి దారుణంగా ఉంది. కళాశాలలో ప్రస్తుతం నాలుగు బ్యాచ్‌లలో 160 మంది విద్యార్థినులు చదువుతున్నారు. ఏపీలోని శ్రీకాకుళం, కాకినాడ, కర్నూల్, విజయవాడ, తెలంగాణలోని వరంగల్, కరీంనగర్, ఖమ్మం, జిల్లాలకు చెందిన విద్యార్థులు ఇక్కడ ఉన్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన వీరికి కనీస సౌకర్యాలు కరువయ్యాయి. నర్సింగ్ కళాశాలకు ఇప్పటివరకు సొంత భవనం, వసతి గృహం లేవు. దీంతో రిమ్స్ ఆస్పత్రిలోని మూడో అంతస్తులో కళాశాల, రోగుల వార్డులను వసతికి ఉపయోగిస్తున్నారు. భోజనం సైతం మెడికల్ కళాశాల మెనూ నుంచే ఇస్తున్నారు. దీని కోసం రూ. రెండు వేలు తీసుకుంటున్నారు. జగిత్యాలలో కళాశాల భవన నిర్మాణం ఇంకా కొనసాగుతోంది. ప్రస్తుతం ఇక్కడ ఏరియా ఆస్పత్రిలో కళాశాల నడుస్తోంది.



ఈ పీడీఎస్‌లో వెనకంజలో ఉన్న జిల్లాలు.. ముందంజలో ఉన్నవి

నల్లగొండ నుంచి బొల్లం శ్రీనివాస్:

ప్రజాపంపిణీ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం ఈ పాస్ విధానం అమల్లోకి తెస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో అమలు చేస్తున్న ఈ–పాస్ (ఎలక్ట్రానిక్ పోర్టల్ అస్సెస్ సర్వీసెస్) విధానం ఫలితాలను ఇస్తుండడంతో దీన్ని దశలవారీగా రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసే చర్యలకు పూనుకుంది. ఇందులో భాగంగా రాష్ట్రంలో ఆహారభద్రత పథకం కింద లబ్ధిపొందుతున్న కార్డుదారుల వివరాలు, ఫోన్ నంబర్లను రెవెన్యూ యంత్రాంగం సేకరిస్తోంది. వీటినన్నింటినీ ఈ పీడీఎస్ పోర్టల్‌లో నమోదు చేస్తున్నారు. జూలై 1 నుంచి రెవెన్యూ యంత్రాంగం ఈ కసరత్తు చేపట్టింది.

31 జిల్లాల్లో ఆహార భద్రత కార్డులు **85,42,213**

> రాష్ట్రంలో తొలిసారిగా ఆహార భద్రత కార్డుల్లో మతాల వారీగా గణన చేశారు. ఈ పాస్ విధానానికి మతాలతో సంబంధం లేకున్నా ప్రభుత్వం ఈ వివరాలు సేకరించింది.

మతాలవారీగా కార్డుదారులు

తొలిసారిగా మతాలవారీగా ఆహార భద్రత కింద లబ్ధి పొందుతున్న కార్డుదారులను గణన చేశారు. మొత్తం 85.42 లక్షల కార్డుల్లో హిందువులవి 37,75,808, ముస్లింలు 5,21,933, క్రిస్టియన్లు 1,39,533, సిక్కులు 1,398, బుద్దిస్ట్‌లు 514, జైనులు 572, ఇతర మైనార్టీలు 2,331, ఇతరులవి 3,248 కార్డులు ఉన్నాయి. ప్రభుత్వం ప్రచార కార్యక్రమానికి ఉపయోగించుకునేందుకు ప్రజాపంపిణీ కింద వీరి లెక్కలు తీసి పెట్టింది. అన్ని మతాలకు ఆహార భద్రత కల్పిస్తున్నామని చెప్పుకోవడానికి మతాలవారీగా కార్డులదారుల సంఖ్య వివరాలు తీసుకుంది.



ఇక పక్కా లెక్క!

రేషన్ సరుకులు పక్కదారి పట్టకుండా ఇలా కట్టడి చేస్తారు..

- నిరుపేదలకు దక్కాల్సిన రేషన్ బియ్యం జిల్లాలు, రాష్ట్రాల సరిహద్దులు దాటి పక్కదారి పడుతోంది.
- దీనికి చెక్ పెట్టేందుకే ప్రభుత్వం ఈ – పాస్ విధానాన్ని పక్కాగా అమలు చేస్తోంది.
- ముందుగా ఈ పాస్ విధానంపై డీలర్లు, తహసీల్దార్లు, సివిల్ సప్లయీస్, టాస్క్‌ఫోర్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు.
- ఈ పాస్ మిషన్లు దశలవారీగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల రేషన్ దుకాణాలకు రానున్నాయి.
- ఈ విధానంతో ప్రజాపంపిణీ వ్యవస్థలో చోటుచేసుకుంటున్న అక్రమాలకు అడ్డుకట్ట వేసినట్లువుతుంది.
- లబ్ధిదారులు దుకాణాలకు వచ్చినప్పుడు వేలిముద్రలు తీసుకుని సరుకులు పంపిణీ చేస్తారు.
- కార్డుపైన ఉన్న కుటుంబ సభ్యుల్లో ఎవరైనా వేలిముద్ర వేసి సరుకులు పొందవచ్చు.
- రేషన్ దుకాణానికి సరుకులు వచ్చిన సమాచారం, కార్డుదారులు డీలర్ నుంచి సరుకులు తీసుకున్న సమాచారం వెంటనే కార్డుదారుల ఫోన్ నెంబర్‌కు వెళ్తుంది.
- డీలర్ వద్ద ఎం–రిజిస్టర్ అనేది ఇక ఉండదు. ఈ పాస్‌లోనే అన్ని వివరాలు నిక్షిప్తమై ఉంటాయి.
- దీంతో పాటే పోర్టబులిటీ విధానాన్ని కూడా ప్రవేశపెట్టనున్నారు.
- కార్డుదారులు రేషన్ సరుకులు తమకు కేటాయించిన దుకాణాల్లోనే కాకుండా అందుబాటులో ఉన్న ఏ దుకాణం నుంచి అయినా పొందవచ్చు.

31 జిల్లాల్లో 85,42,213 ఆహార భద్రత కార్డులున్నాయి.. 3,12,14,828 మంది లబ్ధిపొందుతున్నారు. మొత్తం కార్డుల్లో ఇప్పటివరకు 44,45,337 కార్డులు ఈ పీడీఎస్ పోర్టల్‌లో నమోదయ్యాయి. మిగతా 40,96,876 కార్డుదారుల వివరాల అప్‌డేట్ చేయలేదు.



శ్వాస ఆగనీకుమా..!

కాలం మారుతున్నకొద్దీ కాలుష్యం పెరిగిపోతోంది. పాశ్చాత్య పోకడలతో మనమే భూమండలాన్ని నాశనం చేసుకుంటున్నాం. దాని ప్రభావం తిరిగి మనపైనే పడుతోంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాలుష్యం కోరల్లో చిక్కుకుంది. నిత్యం రోడ్ల వెంట పని చేసే వారిలో 90శాతం మంది శ్వాసకోశ వ్యాధుల బారిన పడుతున్నారు. కాలుష్య నియంత్రణకు ప్రభుత్వాలు ఎన్ని చర్యలు తీసుకున్నా అవి అమలులోకి రావడం లేదు.

దినదినం పెరుగుతున్న వాయు కాలుష్యం • నిబంధనలు పాటించని వాహనదారులు
విషం చిమ్ముతున్న పరిశ్రమలు • ఉమ్మడి జిల్లాలో పెరుగుతున్న శ్వాసకోశ వ్యాధిగ్రస్తులు

జ్యోతినగర్(రామగుండం): కాలుష్యం దినదినం పెరుగుతోంది. వాటి నుంచి వచ్చే విషవాయువులతో ప్రజల ఆరోగ్యం గుల్ల అవుతోంది. వాయుకాలుష్యంలో నైట్రోజన్ ఆక్సైడ్ తీవ్రత పెరగడమే కాకుండా ఇతర ఆక్సైడ్‌ల తీవ్రతను పెంచుతోంది. ఇది ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది. దీంతో ప్రజలు క్షయ, ఊపిరితిత్తుల క్యాన్సర్, నిమోనియా వంటి వ్యాధుల బారిన పడుతున్నారు. చిన్నపిల్లల్లో సైతం ఒకింత సమస్య కనిపిస్తోంది.

రెండు రేట్లు రెట్టింపు

పాత కరీంనగర్ జిల్లాలో ఆరేళ్లకాలం వ్యవధిలో శ్వాసకోస వ్యాధుల బారిన పడిన వారి సంఖ్య రెండు రేట్లు పెరిగినట్లు వైద్యశాఖ రికార్డులు చెబుతున్నాయి. ముఖ్యంగా రోడ్లపై తిరుగుతూ పనిచేసే 90శాతం మంది వ్యాధుల బారిన పడుతున్నారు. దీంతో ప్రస్తుతం సంబంధిత ఆస్పత్రుల సంఖ్య పెరిగింది.

3 లక్షలకుపైగా వాహనాలు

ఉమ్మడి జిల్లాలో ప్రస్తుతం మూడులక్షలకు పైగా అన్ని రకాలకు చెందిన వాహనాలు రోడ్లపై తిరుగుతున్నాయి. వాటి నుంచి వెలువడే విషవాయువుకు ప్రజలు బలవుతున్నారు. గాలి కాలుష్యం తీవ్రత ఆరేళ్లక్రితం 159 ఎస్‌పీపీఎం (సస్పెండర్ పార్టికల్ ఫర్ మిలీనియం) ఉండేది. ప్రస్తుతం 203 ఎస్‌పీపీఎంకు పెరిగింది. మనిషి గాలిలో పీల్చుకోదగిన కార్బన్ మోనాక్సైడ్ తీవ్రత 6.7 శాతం పీపీఎం నుంచి 20శాతం దాటిపోయింది. రోడ్లపై విధులు నిర్వహించే ట్రాఫిక్ పోలీసులు, ప్రైవేట్ రవాణా ఉద్యోగులు, కార్మికులు, చిరు వ్యాపారుల్లో 30శాతం పెరిగినట్లు ఆరోగ్యశాఖ సర్వేలు చెబుతున్నాయి.

పిల్లల్లో ఎక్కువ..


చిరు వ్యాపారులు, ఆటో మోటర్ వర్కర్స్, డ్రైవర్, ట్రాఫిక్ పోలీసులు ఇలా బయట ఎక్కువ తిరిగేవారు శ్వాసకోస వ్యాధిన పడుతున్నారు. వీరిలో పొగతాగే అలవాటు ఉన్న వారి పరిస్థితి మరింత దుర్భరం. అలాగే వాహనాల కాలుష్యంతో నిత్యం రోడ్లపైన స్కూళ్లకు నడిచివెళ్లే పిల్లల్లో 15 నుంచి 20 శాతం మంది అస్తమా, వివిధ రకాల డస్ట్ అలర్జీలతో బాధపడుతున్నట్లు వైద్య శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

నియంత్రణ ఏది..?

రోజురోజుకు వాహనాలు పెరిగిపోతున్నాయి. ఇందులో కాలంచెల్లిన వాహనాలు అధిక స్థాయిలో రోడ్లపై చక్కర్లు కొడుతున్నాయి. వీటిని నియంత్రించడంలో రవాణాశాఖ, పొల్యూషన్ బోర్డు సిబ్బంది విఫలమవుతున్నారు. పొల్యూషన్ బోర్డులోనూ సిబ్బంది కొరత వేధిస్తుంది. దీంతో పూర్తిస్థాయిలో దృష్టి సారించలేకపోతోంది. ఇప్పటికైనా అధికారులు వీటిపై దృష్టిపెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

పెరుగుతున్న కార్బన్ ఉద్గారాలు

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉన్న పరిశ్రమల వల్ల సుమారు ఏడు కోట్ల కార్బన్ ఉద్గారాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఎన్‌టీపీసీ థర్మల్ ప్రాజెక్టు, సింగరేణి, జైపూర్, బసంత్‌నగర్ సిమెంట్ ఫ్యాక్టరీల వల్ల ప్రజలు కాలుష్యం బారిన పడుతున్నారు. 2006లో సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆదేశాల మేరకు బూడిద నీటిని పంటలకు వాడరాదని ఉన్నప్పటికి ఇక్కడి పరిశ్రమల యాజమాన్యాలు రైతుల కోరిక మేరకు అందిస్తున్నట్లు నివేదిక చూపుతూ బూడిద నీటిని పంటలకు అందిస్తున్నారు. ఈ విషయమై చెన్నైలోని గ్రీన్ ట్రిబ్యునల్‌లో ఫిర్యాదు చేసినట్లు, కేసు నడుస్తున్నట్లు పర్యావరణ వేత్త దహేగాం ఉమామహేశ్వర్ తెలిపారు.



సత్వర చికిత్స శ్రేయస్కరం



శ్వాసకోస వ్యాధులు సోకితే సకాలంలో వైద్యులను సంప్రదించాలి. మూడు వారాలకు మించి దగ్గ, జ్వరం వస్తున్నా. ఛాతిలో నొప్పిగా అనిపిస్తున్నా, కళ్లమంటలు, ఊపిరి ఆడక ఇబ్బంది పడుతున్నా వైద్యులను సంప్రదించి మందులు తీసుకోవాలి.

– నాగరాజు, డెప్యూటీ డీఎంహెచ్‌వో, పెద్దపల్లి

ప్రమాదస్థాయిలో భూతాపం



కాలుష్యం పెరగడంతో భూతాపం ప్రమాదస్థాయికి చేరింది.రాష్ట్రంలో నూతనంగా నిర్మించనున్న థర్మల్ విద్యుత్ ప్లాంట్లతో కాలుష్యం పెరిగే ఆస్కారాలు ఎక్కువగా ఉన్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సాంప్రదాయేతర ఇంధన వనరులను ఉపయోగించి విద్యుత్‌ను తయారుచేసే ప్రక్రియలను చేపట్టాలి.

– నైనాల గోవర్ధన్, పర్యావరణవేత్త

పర్యావరణ పరిరక్షణకు పాటుపడుతున్నాం



పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక చర్యలను తీసుకుంటున్నాము. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉన్న పరిశ్రమలను తనిఖీలు చేస్తున్నాము. సింగరేణి సంస్థలోని ఆర్జీ–1,2,3 ఏరియాలలో ఎక్కువ మొత్తంలో మొక్కలు నాటాలని ఆదేశించాము. గనులు, ఓపెన్ కాస్టు ఉన్న ప్రాంతాలలోని రోడ్లపై నీటిని చల్లి దుమ్ము లేవకుండా చూడాలని తెలియజేశాము. కేశోరాం సిమెంట్ ఫ్యాక్టరీలో సైతం కాలుష్య నియంత్రణకు చర్య తీసుకుంటున్నాం.

– రవిదాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి, రామగుండం

పరిశుభ్రతకు పుట్టినిల్లు



అంబారిపేట జెడ్పీ హైస్కూల్‌ను సందర్శిస్తున్న కేంద్ర స్వచ్ఛ్
జెడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ

కథలాపూర్(వేములవాడ): మారుమూల గ్రామమైన అంబా
శాల జాతీయపురస్కారానికి ఎంపిక కావడంపై గ్రామస్తులు,
విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జగిత్యాల జిల్లా నుం
జెడ్పీ హైస్కూల్ ఒక్కటే కేంద్ర, రాష్ట్ర పురస్కారాలకు ఎంపి
దాన్ని కలిగిస్తోందని అంటున్నారు.

పరిశుభ్రత పక్కాగా అమలు

అంబారిపేట జెడ్పీ హైస్కూల్‌లో ఆరు నుంచి పదోతరగతి
తెలుగు మీడియంలో 271 మంది చదువుతున్నారు. నిత్యం
లు పాఠశాల ఆవరణలో చెత్తను సేకరించి చెత్తకుండీలోనే వే
హ్నభోజన సమయంలో చేతులను సబ్బుతో శుభ్రంగా కడ
భోజనం చేస్తారు.

జెడ్పీ చైర్‌పర్సన్ ప్రత్యేక నిధులతో అధునాతన మరుగుదొడ్లు

పాఠశాలకు జెడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ నీటిసౌకర్యం, మరుగుదొడ్ల కోసం సుమారు రూ. 6 లక్షలు కేటాయించారు. ఈ నిధులను పక్కాగా సద్వినియోగం చేసుకొని ఆధునాతన పద్ధతిలో మరుగుదొడ్లు నిర్మించారు. మరుగుదొడ్ల గదులకు ప్రత్యేకంగా నీటి పైపులు వేయడంతో ఎప్పటికప్పుడు శుభ్రంగా కనిపిస్తోంది.



అంబారిపేట జెడ్పీ హైస్కూల్‌లో పరిశుభ్రంగా ఉన్న

గతేడాది దరఖాస్తు..

పాఠశాలలో అధునాత సౌకర్యాలు అందుబాటులో ఉండడం
రాష్ట్రస్థాయి స్వచ్ఛ విద్యాలయ అవార్డుకు ఎంపిక చేయాలని
పాధ్యాయుడు ఏడాది క్రితం దరఖాస్తులు సమర్పించారు.
పరిగణలోకి తీసుకున్న అవార్డు ఎంపిక బృందం ఈ ఏడాది
పాఠశాలను సందర్శించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఇందులో
అంబారిపేట జెడ్పీ హైస్కూల్ 89 శాతం మార్కులు సాధిం
నిలుపుకోవడం విశేషం.


గ్రామస్తుల సహకారంతో..



పాఠశాల అభివృద్ధికి గ్రామస్తులు,ఉపాధ్యాయులు, విద్యార్థుల సహకారంతో ముందుకు వెళ్తున్నాం. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేలా కృషి చేస్తున్నాం. పరిశుభ్రత, పచ్చదనం అంశాలపై అవగాహన కల్పిస్తున్నాం. పాఠశాల రెండు పురస్కార్‌కు ఎంపిక కావడం ఆనందగా ఉంది.

– మార్గం రాజేంద్రప్రసాద్, ప్రధానోపాధ్యాయుడు

అభినందనీయం



అంబారిపేట ప్రభుత్వ పాఠశాలలో చదువుతోపాటు ఇతర అంశాల్లో విద్యార్థులను తీర్చిదిద్దడం.. ఉపాధ్యాయుల కృషి అభినందనీయం. పాఠశాల అభివద్ధికి గ్రామస్తులు సహకారం అందించడం గర్వకారణం. ఈ పాఠశాలను మిగతా పాఠశాలలు ఆదర్శంగా తీసుకోవాలి.. అప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుంది.

– తుల ఉమ,



...భారత్ బృందం,

...రిపేట జెడ్పీ పాఠ
... ఉపాధ్యాయులు,
...ది అంబారిపేట
...క కావడం ఆనం

...రకు ఇంగ్లిష్,
... ఉదయం విద్యార్థు
...స్తారు. మధ్యా
...క్కొన్న తర్వాతే



...మూత్రవిసర్జన గది

...తో జాతీయ,
... ప్రధానో
...రఖాస్తులను
...ఏప్రిల్ 10న
... భాగంగాఇ
...ది అగ్రస్థానం





...జెడ్పీ చైర్‌పర్సన్



చదువు.. స్వచ్ఛత

హరిత లక్ష్యాన్ని అందిపుచ్చుకున్నారు. పరిశుభ్రతతో వ్యాధులు దూరమవుతాయని భావించారు. చిన్నారులను ఆ దిశగా నడిపించాలని నిర్ణయించారు. ఇందుకు ముందుగా పాఠశాల ఆవరణను అందంగా తీర్చిదిద్దాలనుకున్నారు. గ్రామస్తులు, సర్పంచ్, ఉపాధ్యాయుల సహకారంతో ఆ బడులను స్వచ్ఛ ఒడిగా మార్చారు. పచ్చదనంతో నింపేశారు. చిన్నారులకు పరిశుభ్రత అలవర్చారు. వారి కృషి వృథా పోలేదు. జాతీస్థాయి స్వచ్ఛ పాఠశాల అవార్డులు ఆ పాఠశాలలకు నడుచుకుంటూవచ్చాయి. అందరి దృష్టిని ఒక్కసారిగా తమవైపు మళ్లించుకున్నాయి. జాతీయ స్వచ్ఛ్ పురస్కారానికి ఉమ్మడి కరీంనగర్ నుంచి మూడు పాఠశాలలు చోటు దక్కించుకున్నాయి. ఈ మేరకు రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ జి. కిషన్ ఈనెల 17న ఉత్తర్వులు జారీ చేశారు. సెప్టెంబర్ 1న కేంద్రం మానవ వనరుల శాఖ మంత్రి పురస్కారాలు అందించనున్నారు.

- ప్రభుత్వ పాఠశాలలకు జాతీయ అవార్డులు
- ఉమ్మడి జిల్లా నుంచి స్వచ్ఛ పురస్కారానికి మూడు పాఠశాలలు
- హర్షం వ్యక్తం చేస్తున్న అధికారులు, గ్రామస్తులు
- అందరి కృషితోనే సాధ్యమని వెల్లడి

సమష్టిగా సాధించారు..

అల్గునూర్(మానకొండూర్): కేంద్రం ప్రభుత్వం 2015లో ప్రారంభించిన స్వచ్ఛభారత్ స్ఫూర్తిని తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామస్తులు అందిపుచ్చుకున్నారు. గ్రామస్తులు, సర్పంచ్, ఉపాధ్యాయులు సమష్టిగా కృషి చేసి పాఠశాల స్వచ్ఛ అవార్డుకు ఎంపికయ్యేందుకు కృషిచేశారు. పిల్లలకు మంచి అలవాట్లు నేర్పించారు. పాఠశాలలోని మరుగుదొడ్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టిసారించారు. చేతులు శుభ్రం చేసుకునేందుకు ప్రత్యేకంగా సబ్బులు కూడా ఏర్పాటు చేశారు.ఇక్కడ నేర్చుకున్న విషయాలన్నీ తమ ఇళ్లలో కూడా పాటించేలా చూశారు. ఫలితంగా 81 పాయింట్లతో స్వచ్ఛ పాఠశాల జాతీయ పురస్కారానికి కొత్తపల్లి పాఠశాల ఎంపికైంది.



భోజనం చేస్తున్న విద్యార్థులు

మొక్కల బాధ్యత విద్యార్థులదే..

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన హరితహారంలో గ్రామస్తులు, విద్యార్థులు ముందున్నారు. పాఠశాల ఆవరణలో విస్తృతంగా మొక్కలు నాటారు. వాటిని సంరక్షించే బాధ్యత విద్యార్థులు తీసుకున్నారు.

ఏడాది క్రితం కేంద్రానికి ప్రతిపాదన

పాఠశాల ఆవరణపచ్చగా మారడం, విద్యార్థులకు క్రమశిక్షణ అలర్చడంతో గతేడాది ప్రధానోపాధ్యాయుడు కిషన్‌నాయక్ స్వచ్ఛ పురస్కారానికి ప్రతిపాదనలు పంపించారు. రాష్ట్ర బృందం వచ్చి పాఠశాలను పరిశీలించి కేంద్రానికి సిఫారసు చేసింది. గత ఏప్రిల్‌లో కేంద్ర బృందం పర్యటించింది. పరిశుభ్రతకు తీసుకుంటున్న చర్యలపై సంతృప్తి వ్యక్తం చేసింది.

సర్పంచ్ సహకారంతోనే..



విద్యార్థులకు శుభ్రత అలవాటు చేయాలనే లక్ష్యం ఉపాధ్యాయ బృందం సహకారంతో విద్యార్థుల్లో మార్పు తీసుకురావాలని నిర్ణయించాం. అందుకు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పూర్తిగా సహకరించారు. సర్పంచ్ శైలజ పంచాయతీ నిధులు వెచ్చించి పాఠశాల ఆవరణను సుందరంగా తీర్చిదిద్దారు.

– కిషన్‌నాయక్, హెచ్‌ఎం, కొత్తపల్లి పాఠశాల

విద్యార్థులతోనే మార్పు



మార్పు విద్యార్థులతోనే మొదలవుతుందని భావించాం. ఉపాధ్యాయులు కూడా అందుకు సహకరించారు. పాఠశాలలో నేర్చుకున్న ప్రతీ విషయాన్ని ఇళ్లలోనూ పాటించడంతోపాటు వారి తల్లిదండ్రుల్లో కూడా మార్పు తెచ్చారు. పాఠశాల పరిసరాలు శుభ్రంగా ఉంచేందుకు సొంతంగా అటెండర్‌ను కూడా నియమించి వేతనం ఇస్తున్నాం.

– శైలజ, సర్పంచ్, కొత్తపల్లి

క్లీన్ అండ్ గ్రీన్‌గా గంగాధర మోడల్‌స్కూల్

గంగాధర(చొప్పదండి): గంగాధర మండలంలోని కొండన్నపల్లి మోడల్‌స్కూల్ 81పాయింట్లతో జాతీయస్వచ్ఛ పురస్కార్‌కు ఎంపికైంది. దీంతో సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. స్థాపించిన మూడేళ్లలోనే అవార్డు రావడం సంతోషంగా ఉందంటున్నారు.

720 మంది విద్యార్థులు

పాఠశాలలో 720 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. పాఠశాల ఆవరణలో ఎక్కడా చెత్త కనిపించదు. పచ్చని చెట్లు ఆహ్లాదాన్ని పంచుతాయి. విద్యార్థుల క్రమశిక్షణ మిల్ట్రీ శిక్షణలా కనిపిస్తుంది. వినియోగించిన చెత్త ప్రత్యేకంగా తయారుచేసిన బట్టీలో కాల్చి వేస్తారు. వృథాగా పోయే నీటిని ఇంకుడు గుంతల్లోకి మళ్లిస్తారు.

మూడేళ్ల నుంచి స్వచ్ఛ పాఠశాల

2013 సంవత్సరంలో పాఠశాలను ప్రారంభించారు. 2014 నుంచి విద్యార్థులకు శానిటేషన్ నిర్వహణపై అవగాహన కాల్పించారు ఇక్కడి ఉపాధ్యాయులు. ఉపాధ్యాయులు, విద్యార్థులకు భోజనానికి ముందు చేతులు శుభ్రం చేసుకోవడం అలవాడు చేశారు. ఇందుకు గాను ఉపాధ్యాయులే సొంతఖర్చులతో వాష్‌బేషిన్లు ఏర్పాటు చేయించారు. చేతులు శుభ్రం చేసుకోవడానికి నెలకోసారి ఉపాధ్యాయులే 600 సబ్బులు కొనుగోలు చేస్తారు. పాఠశాల ఆవరణలో రెండు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేశారు. పాఠశాల విద్యార్థులు తలో మొక్కనాటి పరిరక్షిస్తున్నారు.



గంగాధర మోడల్‌స్కూల్

సమష్టి కృషితోనే..



విద్యార్థులతో పాటు, ఉపాధ్యాయుల సమష్టి కృషితోనే పాఠశాలలో క్లీన అండ్ గ్రీన్ సాధ్యం అవుతుంది. దాని ఫలితమే స్వచ్ఛ్‌విద్యాలయ పురస్కార్ అవార్డు లభించింది. ఈ అవార్డు మాకు భాధ్యతలను పెంచింది. విద్యాబోధన, పాఠశాల నిర్వాహణ, ఫలితాల్లో ఆదర్శంగా నిలుస్తాం.

– బల్బీర్‌కౌర్, ప్రిన్సిపాల్, మోడల్‌స్కూల్

అంజన్న భక్తుల నిలువుదోపిడీ

- కొండగట్టు ఆలయ అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కు
- నాసిరకం వస్తువులకు రెట్టింపు ధరలు
- టెండరు నిబంధనలు గాలికి
- కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్
- రూ.15 విలువైన కొబ్బరికాయ రూ.30 కి విక్రయం



కొండపై కొబ్బరికాయల దుకాణం

కొండగట్టు(చొప్పదండి): తెలంగాణలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల్లో ఒకటైన జగిత్యాల జిల్లా కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో స్వామివారి దర్శనం కోసం వస్తున్న భక్తులు నిలువు దోపిడీకి గురవుతున్నారు. అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కై భక్తుల జేబుకు చిల్లు పెడుతున్నారు. నాసిరకం పూజాసామగ్రిని రెట్టింపు ధరలకు భక్తులకు విక్రయిస్తున్నా పట్టించుకునే వారు కరువయ్యారు. ఈ దోపిడీ శ్రావణ మాసంతో మరింత ఎక్కువైందని భక్తులు ఆరోపిస్తున్నారు. భక్తుస సామగ్రి భద్రపరిచే గది నిర్వాహకుడి నుంచి మొదలు, పూజాసామగ్రి విక్రయించే వ్యాపారి వరకు అందరూ అందినకాడికి దండుకుంటున్నారు.

ఫిర్యాదు చేసినా స్పందన లేదు..



కొబ్బరికాలయ షాపులో కేవలం టెంకాయలు కావాలంటే ఇవ్వంలేదు. అవసరం లేకున్నా నాసిరకం అగర్‌బత్తులు, పసుపు కుంకుమ అంటగట్టి రూ.30 తీసుకుంటున్నరు. అధికారులకు ఫిర్యాదు చేస్తా అని చెప్పినా భయపడడంలేదు. ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అంటున్నారు. అధికారులు కూడా అలాగే వ్యవహరిస్తున్నారు. దోపిడీపై ఫిర్యాదు చేసినా స్పందించడంలేదు.

- రవీందర్, వెంకటపూర్, మెదక్ జిల్లా

టెంకాయల టెండర్ రద్దు చేయాలి..



కొండగట్టు ఆలయ ఆవరణలో టెంకాయలు విక్రయించే టెండర్ దక్కించుకున్న వారు భక్తులకు నాసిరకం టెంకాయలు విక్రిస్తున్నారు. బయటి మార్కెట్‌కన్నా రెంట్టింపు ధర వసూలు చేస్తున్నారు. ఇదేంటని అడిగితే ఇష్టముంటే కొనండి లేకుంటే లేదు అని అంటున్నారు. భక్తుల మనోభావాలు దెబ్బతీస్తున్నారు. నిబంధనలు పాటించని టెండర్ రద్దు చేయాలి. కాంట్రాక్టర్‌పై చర్య తీసుకోవాలి.

-అశోక్, గుల్లకోట, జగిత్యాల జిల్లా

సామాన్లు భద్రపరిస్తే బాదుడే..

కొండగట్టు ఆలయ సమీపంలోనే ఉన్న భక్తుల సామాన్లు భద్రపరిచే గది నిర్వాహకులు కూడా భక్తునుంచి అధికంగా చార్జీలు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. టెండర్ నిబంధన ప్రకారం ఒక్కో బ్యాగుకు రూ.10 మాత్రమే తీసుకోవాలి. కానీ గది నిర్వాహకులు రూ.25 చొప్పున వసూలు చేస్తున్నారని భక్తులు పేర్కొంటున్నారు. ఇదేంటని అడిగితే ఇష్టముంటే పెట్టండి లేదంటే వెంట తీసుకెళ్లండని దబాయిస్తున్నారని ఆరోపిస్తున్నారు.

అన్నీ రీసైక్లింగ్

భక్తులకు విక్రయించే పూజాసామగ్రిలో చాలా వరకు ఆలయం నుంచి మళ్లీ దుకాణాలకు చేరుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. భక్తులు తమ మొక్కు చెల్లించుకునేందుకు స్వామివారి సన్నిధిలో వేసే పూలు, పండ్లు, పసుపు, కుంకుమ, అగర్‌బత్తీలు చివరకు నూనె కూడా తిరిగి ఆయా దుకాణాలకు చేరుతున్నట్లు పలువురు పేర్కొంటున్నారు. వాటినే తిరిగి మళ్లీ భక్తులకు విక్రయిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వీటిని శుభ్రం చేయించుందుకు టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లు కూలీలను కూడా నియమించుకున్నట్లు తెలుస్తోంది. ఒకరికి విక్రయించిన సామగ్రినే మళ్లీ విక్రయిస్తుండడంతో భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయి



బలవంతంగా అంటగడుతున్న వస్తువులు

శ్రావణంలో పెరిగిన రద్దీ..

శ్రావణ మాసం కావడంతో ఆంజనేయ స్వామివారిని దర్శించుకునేందుకు నెల రోజులపాటు భక్తులు భారీగా తరలివచ్చారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని వ్యాపారులు ధరలు అమాంతం రెట్టింపు చేశారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తుల నుంచి అందినంతా దండుకున్నారు. దేవుని సన్నిధిలోనే అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కై ఇష్టానుసారంగా ధరలు పెంచేస్తున్నా పట్టించుకునే వారు కరువయ్యారు.



కలెక్టర్ ఆదేశాలూ బేఖాతర్..

హనుమాన్ చిన్న,పెద్ద జయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన సమీక్ష సమావేశాల్లో జగిత్యాల కలెక్టర్ శరత్ కొండపై భక్తుల నుంచి నిబంధనలకు విరుద్ధంగా డబ్బులు వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అధికారులు నిరంతరం ఈ విషయంపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. కానీ ఆయన ఆదేశాలను ఎవరూ లెక్కచేయడంలేదు. అధికారులే కాంట్రాక్టర్లతో కుమ్మక్కై భక్తులను నిలువు దోపిడీ చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

కొండెక్కిన కొబ్బరికాయ ధర..

ఆలయ ఆవరణలో కొబ్బరి కాయలు విక్రయించేందుకు ఆలయ అధికారులు ఇటీవలే టెండర్ నిర్వహించారు. వేలం దక్కించుకున్న సదరు కాంట్రాక్టరు ఆలయ నియమ నిబంధనల మేరకు, కాంట్రాక్ట్ ఒప్పందం ప్రకారం నిర్దేశించిన ధరకు భక్తులకు కొబ్బరికాయలు విక్రయించాలి. కానీ శ్రావణ మాసం సందర్భంగా సదరు కాంట్రాక్టర్ అధికారులకు మామూళ్లు ముట్టజెప్పి రూ.15కు విక్రయించిన కొబ్బరికాయ ధరను అమాతం రెట్టింపు చేశారు. రూ.30కి భక్తులకు విక్రయిస్తున్నాడు. టెండర్ నిబంధనల ప్రకారం.. మల్యాల, జగిత్యాల, కరీంనగర్ మార్కెట్ ధర కన్నా 20 శాతం అదనపు రేటుతో కొబ్బరి కాయలు విక్రయించాలి. సైజు కూడా 14 ఇంచుల నుంచి 15 ఇంచులు ఉండాలి. ఇవేవీ ఇక్కడ అమలు కావడంలేదు. కొబ్బరికాయలు కూడా చిన్నసైజులో ఉంటున్నాయని, మురిగిపోయి ఉన్నవాటినే అమ్ముతున్నారని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాడయిపోయిన కొబ్బరికాయ కొట్టడం వలన తమ మనోభావాలు దెబ్బతింటున్నాయని పేర్కొంటున్నారు. నిబంధనలు పాటించేలా చూడాల్సిన అధికారులు కూడా పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఫిర్యాదు చేసినా ఎవరూ స్పందించడంలేదని అంటున్నారు.



పసుపు కుంకుమ, అగర్‌వత్తులు, పూజాసామగ్రి ప్రతీదీ నాసిరకమైనవి భక్తులకు అంటగడుతున్నారు. తిలాపాపం..తలాపిడికెడు అన్నట్లుగా అధికారుల వ్యవహరిస్తున్నారనే విమర్శలూ వినిపిస్తున్నాయి.

పశువులను తప్పించబోయి పక్కకు దూసుకెళ్లిన కారు

రామగుండం: రాజీవ్ రహదారిపై అతివేగంతో వచ్చిన కారు ఒక్కసారిగా రోడ్డుపై పశువులు పడుకున్న విషయాన్ని గుర్తించి వాటిని తప్పించబోయి అదుపు తప్పి పక్కకు దూసుకెళ్లాడు. రామగుండం ఇంధన నిల్వల కేంద్రం సమీపంలో జరిగిన ఈ ఘటనలో త్రుటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నాడు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. హైదరాబాద్ నుంచి కొమురంభీం జిల్లా వాంకిడి మండలం ఇంద్రాణి గ్రామానికి సండే తిరుపతి కారులో వెళ్తున్నాడు. ఆదివారం వేకువ జామున ఇంధన నిల్వల కేంద్రం సమీపంలోని రాజీవ్ స్వగృహ పక్కన మూలమలుపు ప్రాంతంలో రాజీవ్‌రహదారి మధ్యలో పశువులు పడుకున్నాయి. మూలమలుపు రాగానే రహదారిపై పశువులు పడుకున్నట్లు గుర్తించి ఒక్కసారిగా కారు వేగాన్ని అదుపు చేసినప్పటికీ అప్పటికే రెండు పశువులను ఢీకొట్టడంతో పశువులు ఎగిరి రోడ్డు పక్కకు పడి మృతిచెందగా, కారు అదుపు తప్పి రోడ్డు పక్కకు అర కిలోమీటరు దూరం వరకు దూసుకెళ్లి మట్టిలో చిక్కి ఆగిపోయింది. ఈ ఘటనలో డ్రైవర్ తిరుపతికి ఎలాంటి గాయాలు కాలేదు. కారు పూర్తిగా దెబ్బతింది. మృతిచెందిన పశువులు మల్యాలపల్లి గ్రామానికి చెందిన సతీశ్‌విగా గుర్తించారు.

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలి

- రజక సంఘం నాయకురాలు కొత్తకొండ శ్రీలక్ష్మి
- అల్లునూర్‌కు చేరుకున్న పాదయాత్ర



శ్రీలక్ష్మికి సంఘీభావం తెలుపుతున్న వైఎస్సార్ సీపీ, టీడీపీ, బీజేపీ నాయకులు

అల్లునూర్(మానకొండూర్): రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని రజక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలనే డిమాండ్‌తో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన రజక సంఘం నాయకురాలు కొత్తకొండ శ్రీలక్ష్మి చేపట్టిన పాదయాత్రం ఆదివారం అల్లునూర్‌కు చేరుకుంది. అల్లునూర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి శ్రీలక్ష్మి పూలమాల వేసి మాట్లాడారు. రాష్ట్రంలో రజకులు అన్నిరంగాల్లో వెనుకబడ్డారన్నారు. వివక్షకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వరాష్ట్రంలోనైనా రజకుల బతుకులు బాగుపడాలనే ఉద్దేశంతోనే పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటివరకు 1800 కిలోమీటర్లు పూర్తిచేశానని, హైదరాబాద్‌కు చేరుకుని ముఖ్యమంత్రికి వినతిపత్రం అందిస్తామని వివరించారు. జనగామా జిల్లాను చాకలి ఐలమ్మ జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్ సీపీ యూత్ విభాగం అధ్యక్షుడు కంది వెంకటరమణారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు రేషవేని వేణు యాదవ్, టీడీపీ మండల అధ్యక్షుడు గోపు మల్లారెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు కేతిరెడ్డి అంజిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు గూడ కనుకయ్య శ్రీలక్ష్మి పాదయాత్రకు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో రజకసంఘం నాయకులు తొర్తి అరవింద్, తొర్తి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఆటా అవార్డుకు ఎంపిక



ప్రభాకర్



సుజాత

కరీంనగర్‌కల్చరల్: ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఖమ్మం జిల్లా భద్రాచలంకు చెందిన ఆటా ఇండియా ఏటా వివిధ రంగాల్లో రాణిస్తున్న వారికి అందజేసే అవార్డుకు కరీంనగర్‌కు చెందిన రచయిత్రి, ప్రభుత్వ ఉపాధ్యాయురాలు అడువాల సుజాత, కరీంనగర్ మండలం చామనపల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు వైరాగ్యం ప్రభాకర్ ఎంపికయ్యారు. అక్టోబర్ 8న భద్రాచలంలో జరిగే కార్యక్రమంలో ఈ అవార్డులను వారు అందుకోనున్నారు.

అస్తవ్యస్తంగా టీఆర్ఎస్ పాలన


- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుజ్జుల రామకృష్ణారెడ్డి

జూలపల్లి (పెద్దపల్లి): రాష్ట్రంలో టీఆర్ఎస్ పాలన అస్తవ్యస్తంగా సాగుతోందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుజ్జుల రామకృష్ణారెడ్డి అన్నారు. మండలంలో ఆదివారం బీజేపీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో అధికారం ఒకే కుటుంబం చేతిలో ఉండంతో అటెండర్ నుంచి ఉన్నతాధికారి వరకు అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. పైసలులేనిదే సాదాబైనామా ఫైలు ముందుకెళ్లడం లేదన్నారు. రెవెన్యూ కేంద్రాలు అవినీతికి అడ్డాగా మారాయని విమర్శించారు. రైతు రుణమాఫీ పూర్తయినా పాస్‌బుక్కులు, కొత్తరుణాలు ఇవ్వలేదన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మీస అర్జున్‌రావు, కోమాల ఆంజనేయులు కన్నం అంజయ్య, చింతల లింగారెడ్డి, రాజనరేందరరెడ్డి, కేశవరావు పాల్గొన్నారు.

లెక్కించండి.. రంగులు వేయండి


ఇక్కడ ఉన్న బొమ్మలో ఏఏ పండ్లు ఎన్ని ఉన్నాయో లెక్కించి, కింద రంగులలో ఇచ్చిన బొమ్మల దగ్గర రాయండి. అన్నిటికీ కింద ఇచ్చిన మాదిరిగా రంగులు వేయండి.





పూరించండి

పిల్లలూ... కింద గుమ్మడికాయలకు వరుసలో అంకెలు వేసి ఉన్నాయి. ఖాళీ గుమ్మడి కాయలకు ఏ అంకె ఉండాలో గుర్తించి పూరించండి.



దారి కనుక్కోండి



నాన్నా చెప్పవా?

ఒక గుంపులోని జంతువులు ఎప్పటికీ ఆ గుంపులో ఉండవా?

భూమి మీద అనేక జంతువులు, పక్షులు ఎక్కడికక్కడ సమూహాలుగా జీవిస్తూ ఉండటం సర్వ సాధారణమైన విషయం. ఇలా గుంపులో ఒక భాగంగా జీవించడం వల్ల ఆయా జంతువులకు కొన్ని లాభాలతో పాటు నష్టాలూ ఉంటాయి. ముఖ్యంగా కరువు కాటకాలు, ఆహారం తగినంతగా దొరకకపోవడం వంటి ప్రతికూల పరిస్థితుల్లో గుంపులోని కొన్ని జంతువులు బాగా నష్టపోతాయి. ముఖ్యంగా మిగతా వాటి కన్నా బలహీనంగా ఉండే జంతువులు ఎక్కువ నష్టపోతాయి. ఏదేమైనా ఒక సమూహంలో పుట్టిన జంతువులు ఎప్పటికీ ఆ సమూహంలోనే ఉండటం అనేది జరగదు. కొన్ని జంతువులు తమకు తాముగా ఆ సమూహం నుంచి విడిపోయి వేరుగా జీవించడమో, లేదా మిగతా జంతువులువాటిని వెళ్లగొట్టడమో జరుగుతుంది. ఉదాహరణకు ఒక సింహం గుంపులో పుట్టిన పిల్లలు పెరిగి పెద్దయ్యాక వాటిని మిగతా సింహాలు ఆ గుంపు నుంచి తరిమేస్తాయి. అలా తరిమేయబడ్డ సింహాలు కొంత కాలంపాటు ఒంటరిగానే జీవిస్తాయి. ఆ తరువాత ఏదైనా ఒక సింహాల గుంపులో భాగంగా మారేందుకు ప్రయత్నిస్తాయి. అయితే అదేమంత సులభమైన పని కాదు సుమా. అందుకై ఆ గుంపులోని మిక్కిలి బలమైన సింహంతో (సాధారణంగా నాయకుడితో)అవి పోట్లాడవలసి ఉంటుంది. అలా పోట్లాడిన ఆ సింహాన్ని ఓడించడం గాని, చంపడంగాని జరిగితే అప్పుడు దానికి ఆ గుంపులో స్థానం దక్కుతుంది. ఒకసారి స్థానమంటూ దక్కాక ఇక అది ఆ గుంపులో ఒక భాగమైపోతుంది.



కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి





మీకు తెలుసా?

ఒక్కో మేఘం బరువు దాదాపు వంద ఏనుగుల బరువుకు సమానం




అమెరికాలో మనుషులకన్నా తుపాకులే ఎక్కువగా ఉన్నాయి



సముద్రతీరాల్లో ఏటా కాలుష్యం కారణంగా పదిలక్షల పక్షులు, పదికోట్ల క్షీరదాలు మరణిస్తున్నాయి



చనిపోయాక నరకలోకం ఉంటుందని ప్రపంచంలో దాదాపు 71 శాతం నమ్ముతున్నారు



రోజూ రెండు నుంచి మూడు కప్పుల కాఫీ తాగేవారికి ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచనలు తక్కువగా వస్తాయట!



హనోకో చేప దాదాపు 250 సంవత్సరాలు బతుకుతుంది




చదవడం రాయడం రానివారు ప్రపంచంలో దాదాపు 78 కోట్ల మంది ఉన్నారు



మోనాలిసాకు కను బొమ్మలు ఉండవు



కింద ఇచ్చిన కోతి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి.



వెండితెర



జబ్‌హరీ..మెట్‌సెజల్: దుర్గరాజా కళామందిర్ (జగిత్యాల) 11.30, 2.30, 6.30,9.30

లై : శ్రీనివాస (జగిత్యాల– 221333) 11.30, 2.30,6.00,9.00

ఫిదా: బాలాజీ (జగిత్యాల– 2212 65) 11.00, 2.00, 6.00, 9.00

దర్శకుడు: నటరాజ్(జగిత్యాల– 221263) 11.00, 2.00, 6.00, 9.00

నేనే రాజు నేనే మంత్రి: శ్రీరామ (జగిత్యాల) 11.00, 2.00, 6.00, 9.00

మూసుకు పోయిన కల్వర్టు

రాయికల్: మండలం అల్లీపూర్ గ్రామంలో జగిత్యాలకు వెళ్లేదారిలో కల్వర్టు మూసుకుపోవ డంతో వర్షపునీరు, మురికినీరు రోడ్లపై ప్రవహిస్తోంది. ఇప్పటికైనా గ్రామ సర్పంచ్ స్పందించి కల్వర్టు తెరిపించేలా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.



Zone Guide

వైద్యసేవలు

మేడిపెల్లి: మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో సోమ వారం జనరల్ కేసులతో పాటు టీబీ పరీక్షలు నిర్వహించనున్నట్లు వైద్యా ధికారి శ్రీకాంత్ తెలిపారు. అలాగే మండలంలోని మోత్కురావుపేట, రాజలింగంపేట గ్రామాలలో సోమ వారం 104 వాహనం ద్వారా వైద్యసేవలు అందిస్తారు.

సమావేశాలు

మేడిపెల్లి: మండలంలోని పోరుమల్లలో జ్యోతి గ్రామైఖ్య సంఘ సమావేశం సోమవారం ఉంటుందని వీవోఏ తెలిపారు.

నేడు ఇంటర్వ్యూ

మేడిపెల్లి: ఎస్సీ కార్పొరేషన్ పథకం కింద దరఖాస్తులు చేసుకొన్నవారికి సోమవారం ఇంటర్వ్యూలు నిర్వ హించనున్నట్లు ఎంపీడీవో హరికిషన్ తెలిపారు. మండల పరిషత్ కార్యా లయంలో ఉదయం 11గంటలకు జరిగే దరఖాస్తుదారులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని సూచించారు.

ప్రశాంతంగా సాక్షరభారత్ పరీక్షలు

జగిత్యాలరూరల్: మండలంలోని పలు గ్రామాల్లో సాక్షర భారత్ ప్రాథమిక పరీక్ష నిర్వహించారు. ఎన్ఐవోఎస్ పరీక్షకు 300మంది మహిళలు పరీక్ష రాసేందుకు నమోదు చేసుకోగా 289మంది మహిళలు పరీక్షకు హాజరయ్యారు. ఎంపీడీవో శ్రీల తారెడ్డి మండల కో–ఆర్డినేటర్ గోపాల్ పాల్గొన్నారు.

బీర్‌పూర్: మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం సాక్షరభారత్ ఆధ్వర్యంలో వయోజనులకు ఓపెన్ పరీక్ష నిర్వ హించారు. ప్రతి గ్రామం నుంచి పదిమంది చొప్పున ఈ పరీక్షను రాసినట్లు సాక్షరభారత్ మండల కోఆర్డినేటర్ గంగాధర్ పేర్కొన్నారు. సూపర్‌వైజర్ తిరిపతిరావు, కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.



సారంగాపూర్: బట్టపల్లిలో పరీక్షలు రాస్తున్న అభ్యాసకులు

మేడిపెల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో వయోజనులకు ఎన్ఐవోఎస్ పరీక్షలు ఆదివారం సాక్షరభారత్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో 260 మంది వయోజనులకు పరీక్షలు నిర్వహించారు. మేడిపెల్లిలో జరిగిన పరీక్షలను సూపర్‌వైజర్ శ్రీనివాస్, ఏపీవో రాజేందర్, ఎంఈవో శోభ పరిశీలించారు. ఆయా గ్రామాల్లో జరిగిన పరీక్షలను సర్పంచులు, ఎంపీటీసీలు పర్యవేక్షించారు.

సారంగాపూర్: సాక్షరభారత్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన పరీక్షల్లో సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల్లో మొత్తం 220 మందికి గాను 203 పరీక్షలు వ్రాసినట్లు సాక్షరభారత్ ఎంసీవో గంగాధర్, సూపర్‌వైజర్ శ్రీనివాస్ తెలిపారు. రెండు మండలాల్లోని 22 గ్రామాల్లో సాక్షరభారత్ కేంద్రాల ఆధ్వర్యంలో ఎన్ఐవోఎస్ కింద అభ్యాసకులు పరీక్షలకు హాజరయ్యారు.

అపార్ట్‌మెంట్‌లో హరితహారం

జగిత్యాలజోన్: పట్టణంలోని శ్రీ రెసిడెన్సీ అపార్ట్‌మెంట్‌లో ఆది వారం హరితహారం కార్యక్రమం నిర్వహించారు. అపార్ట్ మెంట్‌కు చెందిన కుటుంబీకులు ఆదివారం అపార్ట్‌మెంట్ పరిసరాల్లోని పిచ్చి మొక్కలు, చెత్త చెదారాన్ని తొలగించి పూలమొక్కలను పెంచారు. గణేష్ నగర్ రెసిడెంట్ సంక్షేమ మండలి అధ్యక్షుడు మధుసూధన్ రెడ్డి, మాజీ ఎంఈవో శ్రీధ ర్‌రెడ్డి, న్యాయవాది లక్ష్మన్, సంపత్, రవీందర్, ప్రసాద్, దామోదర్, వెంకటేశ్వర్లు, పురుషోత్తం, శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



రవికుమార్

అంశం : వనసంరక్షణ

సెక్షన్ అధికారి, గోవిందారం

మేడిపెల్లి:

ప్రశ్న: గోవిందారం ఫారెస్టు సెక్షన్ పరిధిలో అటవీ విస్తీర్ణం ఎంత?

జవాబు: సెక్షన్ 10వేల ఎకరాలు అటవీ ప్రాంతం ఉంది.

ప్రశ్న: మీ సెక్షన్ పరిధిలో ఎన్ని నర్సరీలు ఏర్పాటు చేశారు. ?

జవాబు: గోవిందారం ఫారెస్ట్ సెక్షన్ పరిధిలో దేశాయిపేట, బొమ్మెన నర్సరీలను ఏర్పాటు చేశాం ఏడాది ఒక్కో నర్సరీలో 2.20లక్షల చొప్పున మొత్తం 4.40లక్షలు మొక్కలు పెంచాం.

ప్రశ్న: హరితహారంలో ఎన్ని మొక్కలు నాటారు..?

జవాబు: దేశాయిపేట, బొమ్మెన నర్సరీల ద్వారా 4లక్షల 40వేల మొక్కలు పెంచడం జరిగింది. వీటిలో నుంచి ఆయా గ్రామాలకు మొక్కలను సరఫరా చేయడంతో పాటు తమ పరిధిలో గల ఫారెస్టు పరిధిలో కూడా మొక్కలు నాటాం.

ప్రశ్న: అడవుల రక్షణకు మీరు తీసుకొంటున్న చర్యలు ఏమిటి.?

జవాబు: సెక్షన్ పరిధిలో గల అడవుల రక్షణకు శాఖాపరమైన చర్యలు తీసుకుంటున్నాం. ప్రతిరోజు తమ సిబ్బందితో పాటు బీట్ ఆఫీసర్లు కలిసి అటవీ ప్రాంతంలో తిరుగుతూ చెట్లను కాపాడేందుకు చర్యలు తీసుకుంటున్నాం. దీంతో పాటు వన సంరక్షణ సమితుల సహకారంతో పాటు ఆయా గ్రామాల ప్రజల సహాయం కూడా తీసుకుంటున్నాం.

పద్మశాలీ సేవా సంఘం అధ్యక్షుడిగా శ్రీహరి

రాయికల్: మండలంలోని అల్లీపూర్ గ్రామ పద్మశాలీ సేవా సంఘం అధ్యక్షుడిగా శ్రీహరి ఎన్నికయ్యాడు. అలాగే ప్రధానకార్యదర్శిగా లక్ష్మీనర్సయ్య, ఉపాధ్యక్షుడిగా రవికిరణ్, సంయుక్త కార్యదర్శిగా సత్యనారాయణ ఎన్నికయినట్లు ఎన్నికల కమిటీ నిర్వాహకులు తెలిపారు.

మున్నూరుకాపు యువజన సంఘం కార్యవర్గం

జగిత్యాలటౌన్: పట్టణ బీట్‌బజార్ మున్నూరుకాపు యువజన సంఘ అధ్య క్షుడిగా సమండ్ల చిరంజీవి, ప్రధాన కార్యదర్శిగా విజయ్, ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్, హరికృష్ణ, కోశాధికారిగా నవీన్, సంయుక్త కార్యదర్శిగా రాజు, ఆర్గ నైజింగ్ కార్యదర్శిగా వంశీ, కార్యవర్గసభ్యులుగా రాకేశ్, శ్రీధర్, రాజేష్, సాయి, రమేష్ ఎన్నికయ్యారు.

ఘనంగా రాజీవ్ జయంతి

జగిత్యాలరూరల్: మండలంలోని తిప్పన్నపేట క్రాస్ రోడ్డులోని రాజీవ్ గాంధీ విగ్రహానికి మున్సిపల్ చైర్ పర్సన్ తాటిపర్తి విజయలక్ష్మి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సంద ర్భంగా మోటర్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు రఘువీర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బండ శంక ర్, నాయకులు కొత్త మోహన్, మన్సూర్ అలీ, గిరి నాగభూషణం, గంగం మహేష్, నరేష్, జీవన్, రియాజ్, శేఖర్, ముఖేష్ ఖన్నా పాల్గొ న్నారు.



జగిత్యాలరూరల్: రాజీవ్‌గాంధీకి నివాళి అర్పిస్తున్న నాయకులు

రాయికల్: స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, పాలు పంపిణీ చేశారు. కార్యక్ర మంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొయ్యడి మహిపాల్‌రెడ్డి, గోపి రాజరెడ్డి, రమేశ్, దివాక ర్‌రెడ్డి, మున్ను, తలారి రాజేష్, బాపురవు నర్సయ్య, పొన్నం శ్రీకాంత్, మల్లారెడ్డి పాల్గొ న్నారు.

మేడిపెల్లి: మండల కేంద్రంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల భూమారెడ్డి, ఎంపీటీసీ దాసరి శంకర్, నాయకులు మరిపెల్లి స్వామిగౌడ్, సురకంటి శేఖర్‌రెడ్డి, మాలోతు లచ్చానాయక్, బొమ్మెన ప్రశాంత్, వనపర్తి దేవయ్య, జంగంపెల్లి విజయ్, రమేశ్‌రెడ్డి, గంగాధర్, రజాక్ పాల్గొన్నారు.

సాక్షి
సోమవారం | ఆగస్టు | 21 | 2017

Portal Updates:
www.sakshieducation.com
→ Intelligence Bureau ACIO Grade-II/Executive exam success tips
→ Admissions: TS ICET - 2017 Spot Admissions from 22nd August
→ Download SBI: Probationary Officers Interview Call Letter

విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..sakshieducation@gmail.com

గంగానదిలో నీటిని శుభ్రపరుస్తున్న బ్యాక్టీరియా ఏది?



డాక్టర్ డి. సమ్మయ్య
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.

జనరల్ స్టడీస్
బయాలజీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. అధిక సంఖ్యలో ఉన్న సకశేరుకాలు ఏవి?
1) చేపలు 2) ఉభయచరాలు
3) సరీసృపాలు 4) క్షీరదాలు

2. కింది వాటిలో ఉష్ణరక్త జీవులు ఏవి?
1) ఎగిరే బల్లి, పక్షి 2) పక్షి, గోదురుకప్ప
3) గోదురుకప్ప, కుందేలు
4) కుందేలు, పావురం

3. భూమిపై నివసించిన తొలి జీవులుగా వేటిని పరిగణిస్తారు?
1) తొండలు 2) సర్పాలు
3) కప్పలు 4) డిప్నాయ్

4. కాలేయం.. ఆహారాన్ని ఏ రూపంలో నిల్వ చేస్తుంది?
1) గ్లూకోజ్ 2) గ్లైకోజన్
3) ఆల్బుమిన్ 4) ఎ.టి.పి.

5. మానవుడిలో ఆహారం శ్వాసనాళంలోకి ప్రవేశించకుండా నిరోధించేది ఏది?
1) స్వరపేటిక 2) గ్రసని
3) కంఠబిలం 4) ఉపజిహ్వ

6. జీర్ణక్రియ, శోషణం జరిపే ఆహారనాళ భాగం ఏది?
1) జీర్ణాశయం 2) పేగు
3) పురీషనాళం 4) ఆస్య కుహరం

7. చిన్న పిల్లల్లో జీరాప్తాల్మియా, పెద్దవారిలో నిక్టలోపియా(రేచీకటి) ఏ విటమిన్ లోపం వల్ల కలుగుతాయి?
1) డి 2) ఎ 3) ఇ 4) కె

8. వివిధ కర్బన పదార్థాల్లో అత్యంత ఎక్కువ శక్తినిచ్చేవి ఏవి?
1) ప్రొటీన్లు 2) పిండి పదార్థాలు
3) విటమిన్లు 4) లిపిడ్లు

9. కింది వాటిలో సరైంది ఏది?
ఎ) ప్లీహంను రక్తం నిల్వ చేసే రిజర్వాయర్‌గా పేర్కొంటారు
బి) ఇది ఆర్.బి.సి., డబ్ల్యు.బి.సి.లను ఉత్పత్తి చేస్తుంది
సి) వృద్ధ, మృత ఆర్.బి.సి.లను నాశనం చేయడం వల్ల ప్లీహంను 'ఎర్రరక్త కణాల గ్రేవ్‌యార్డ్' అని పిలుస్తారు
1) ఎ, బి సరైనవి 2) ఎ, సి సరైనవి
3) సి మాత్రమే సరైంది
4) ఎ, బి, సిలు సరైనవే

10. గుండె పోషణకు, గుండెకు రక్తాన్ని సరఫరా చేసే ధమని ఏది?
1) పుపుస ధమని 2) కరోనరీ ధమని
3) వృక్క ధమని 4) మహా ధమని

11. కంట్లోకి కాంతి ప్రవేశించకుండా నియంత్రించేది?
1) ప్యూపిల్ 2) బ్లైండ్‌స్పాట్
3) ఐరిస్ 4) దృఢస్తరం

12. అడ్రినలిన్ హార్మోన్ దేన్ని పెంచుతుంది?
1) హృదయ స్పందన 2) రక్తపీడనం
3) 1, 2 4) ఏదీ కాదు

13. స్త్రీ బీజ కోశ హార్మోన్లు ఏ రకానికి చెందినవి?
1) ప్రొటీన్లు 2) స్టిరాయిడ్‌లు
3) పాలీశాఖరైడ్లు 4) లిపిడ్లు

14. కింది వాటిలో పరస్పర వ్యతిరేక ధర్మాన్ని కలిగి ఉన్న హార్మోన్లు ఏవి?
1) ఇంటర్ మిడిన్, ఇన్సులిన్
2) ఇన్సులిన్, గ్లూకగాన్
3) గ్లూకగాన్, ఎడ్రినలిన్
4) ఎడ్రినలిన్, ఇంటర్‌మిడిన్

15. మూత్రంలో యూరియాను విసర్జించే జంతువు ఏది?
1) స్పిర్నా 2) అంబ్లిస్టోమా
3) కంగారు 4) డ్రాకో

16. నాగుపామును దేని ఆధారంగా గుర్తిస్తారు?
1) నలుపు రంగు 2) పడగ
3) రాళ్లల్లో నివసించడం వల్ల
4) పడగ, మూడో అదిఓష్ఠ పొలుసు

17. బాతు ముక్కు(డక్ బిల్డ్) ప్లాటిపస్ అనేది..?
1) విలుప్త సరీసృపం 2) పక్షి
3) మంచినీటి చేప 4) క్షీరదం

18. స్వేద గ్రంథులు లేని క్షీరదం ఏది?
1) కోతి 2) ఆవు
3) తిమింగలం 4) పంది

19. ముంజేతిని కదిపే కండరాలు ఏవి?
1) నునుపు కండరాలు
2) రేఖిత కండరాలు
3) హృదయ కండరాలు 4) ఏదీకాదు

20. జతపరచండి.
a) కుంతకాలు i) 4
b) రదనికలు ii) 8
c) అగ్ర చర్వణకాలు iii) 8
d) చర్వణకాలు iv) 10
v) 12

	a	b	c	d
1)	ii	i	iii	v
2)	i	ii	iii	iv
3)	i	iii	v	iv
4)	iv	v	iii	ii

21. జతపరచండి.
a) పుర్రె ఎముకలు i) 18
b) కపాల ఎముకలు ii) 22
c) పక్కటెముకలు iii) 24
d) రెండు కాళ్ల ఎముకలు iv) 30
v) 60

	a	b	c	d
1)	ii	i	iii	v
2)	ii	i	v	i
3)	i	ii	iii	iv
4)	iii	ii	iv	v

22. రెండు ఎముకలను, ఎముకను కండరాలతో కలిపి ఉంచే నిర్మాణాలు వరుసగా..?
1) లిగమెంట్, టిండాన్స్
2) టిండాన్స్, లిగమెంట్
3) కీలు, సహనోవియల్ ద్రవం
4) శోషరసం, నరాలు

23. కింది వాటిలో సరికాని జత ఏది?
ఎ) కార్నివోర్స్ – మాంసాహారులు
బి) శాంగ్వివోర్స్ – రక్తాన్ని పీల్చేవి
సి) సూడో రూమినేట్ – కుల్లుతున్న సేంద్రియ పదార్థాలను గ్రహించేది
1) ఎ, బి
2) ఎ, సి 3) సి మాత్రమే
4) ఎ, బి, సి

24. డెంగీ వ్యాధికి గురైన వారి రక్తంలో ఏ రక్తకణాల సంఖ్య తగ్గుతుంది?
1) ఆర్.బి.సి. 2) డబ్ల్యు.బి.సి
3) ప్లేట్‌లెట్స్ 4) పైవన్నీ

25. జతపరచండి.
తెల్ల రక్తకణాలు ఇతర పేర్లు
a) ఇసినోఫిల్స్ i) వ్యాధినిరోధక శక్తి
b) బేసోఫిల్స్ ii) యాంటీ అలర్జీ సెల్స్
c) న్యూట్రోఫిల్స్ iii) మైక్రో పోలీస్‌మెన్
d) లింపోసైట్స్ iv) గాయాలను మాన్పడం
v) బ్లడ్ కేన్సర్‌కు కారణం
1) a-ii, b-iv, c-iii, d-i
2) a-i, b-ii, c-iii, d-v
3) a-iii, b-ii, c-i, d-iv
4) a-v, b-iv, c-iii, d-ii

26. విసర్జించిన మూత్రం వెంటనే ఎలాంటి వాసన రాదు. కానీ కొంత సమయం తర్వాత వాసన రావడానికి కారణం?
1) మూత్రంలోని యూరియా.. యూరికామ్లంగా మారడం
2) మూత్రంలోని యూరియా.. బాక్టీరియా వల్ల అమ్మోనియా మారడం
3) బాక్టీరియా వల్ల యూరియా.. యూరికామ్లంగా మారడం
4) యూరికామ్లం.. యూరియాగా మారడం

27. జతపరచండి.
శరీర భాగాలు అధ్యయనం
A) హృదయం i) ప్రినాలజీ
B) మెదడు ii) నెఫ్రాలజీ
C) కాలేయం iii) హెపటాలజీ
D) ఊపిరితిత్తులు iv) పల్మనాలజీ
v) కార్డియాలజీ

	a	b	c	d
1)	i	ii	iii	iv
2)	v	i	iii	iv
3)	ii	iii	iv	v
4)	iii	iv	v	ii

28. బొద్దింక ఆర్థోపోడా వర్గానికి చెందుతుందని తెలియజేసేవి?
1) స్పర్శశృంగాలు 2) రెక్కలు
3) వివృత రక్తప్రసరణ వ్యవస్థ
4) అతుకుల కాళ్లు

29. కింది వాటిలో రక్తాన్ని పీల్చే రెక్కలు లేని బాహ్య పరాన్న జీవి అయిన కీటకం ఏది?
1) పెడిక్యులస్ 2) దోమ
3) టిక్ 4) మైట్స్

30. కింది వాటిలో మానవుడికి మేలు చేసే కీటకాలు ఏవి?
1) తేనెటీగ, మిడత, లక్క కీటకం
2) పట్టు పురుగు, తేనెటీగ, తూనీగ, మిడత
3) లక్క కీటకం, పట్టుమాత్, తేనెటీగ
4) రైస్ వీవిల్, పట్టుమాత్, తేనెటీగ

31. ముత్యపు చిప్ప శాస్త్రీయ నామం ఏది?
1) సింక్టాడ 2) నియోఫిలైన
3) నాటిలస్ 4) జాంకస్

32. కింది వాటిలో పరాన్న జీవులు లేని వర్గం?
1) పొరిఫెరా 2) మలస్కా
3) అనిలెడా 4) ఇకైనోడర్మేటా

33. ముఖబాహ్య జీర్ణక్రియ కలిగిన జీవి ఏది?
1) సముద్ర నక్షత్రం 2) బొద్దింక
3) జలగ 4) పైలా

34. కింది వాటిలో సరికాని జత ఏది?
ఎ) ఏనుగు గర్భావధి కాలం – 600 రోజులు
బి) మానవుడి గర్భావధి కాలం – 280 రోజులు
సి) అపోజం గర్భావధి కాలం – 21 రోజులు
1) ఎ, బి 2) ఎ, సి
3) సి మాత్రమే 4) ఎ, బి, సి

35. ఆహార గొలుసులోని వివిధ పోషక స్థాయిలకు సంబంధించి కింది వాటిలో సరైన వరసక్రమం ఏది?
1) ఉత్పత్తి దారులు– ద్వితీయ వినియోగదారులు – విచ్ఛిన్నకారులు – ప్రాథమిక వినియోగదారులు
2) ఉత్పత్తి దారులు–ప్రాథమిక వినియోగదారులు – ద్వితీయ వినియోగదారులు – తృతీయ వినియోగదారులు
3) ప్రాథమిక వినియోగదారులు – ఉత్పత్తి దారులు – విచ్ఛిన్నకారులు
4) విచ్ఛిన్నకారులు – ద్వితీయ వినియోగదారులు – ప్రాథమిక వినియోగదారులు

36. కింది వాటిలో సరైంది ఏది?
ఎ) ఆల్బుమిన్, గ్లోబ్యులిన్‌లు ప్లాస్మాలో ఉండే ప్రొటీన్లు
బి) ఆప్టిన్యూరిన్ కంటిలో ఉండే ప్రొటీన్
సి) కెసిన్ పాలలో ఉండే ప్రొటీన్
1) ఎ, బి 2) ఎ, సి
3) ఎ, బి, సి 4) బి మాత్రమే

37. క్షీర గ్రంథులు ఏ గ్రంథులకు రూపాంతరాలు?
1) స్వేద గ్రంథులు
2) సెబేషియస్ గ్రంథులు
3) వాసన గ్రంథులు 4) ఏదీకాదు

38. మైటాసిస్ దేనిలో జరుగుతుంది?
1) పరాగ రేణువులు 2) శాఖీయ కణాలు
3) పిండం 4) అండం

39. కణజాల వర్ధనంలో అర్ధఘన యానకాన్ని తయారు చేయడానికి కావలసిన పదార్థం?
1) అగార్ – అగార్ 2) జిగురు
3) రెసిన్ 4) పిండి పదార్థం

40. మొక్కల్లో కేంద్రక రహిత సజీవ కణం ఏది?
1) దారునాళం
2) చాలనీ నాళ మూలకాలు
3) దృఢ కణాలు 4) దవ్వరేఖ

41. వర్గీకరణకు మూల ప్రమాణం ఏది?
1) ప్రజాతి 2) జాతి
3) కుటుంబం 4) రాజ్యం

42. ఆహారంగా తీసుకునే 'క్యాబేజీ' ఒక:
1) ఫలం 2) పుష్ప విన్యాసం
3) మొగ్గ 4) పుష్పం

43. కింది వాటిలో సరికానిది?
1) జనుము, కంది, వేరుశెనగ, చిక్కుడు.. పాబేసి కుటుంబానికి చెందినవి
2) క్యాబేజీ, కాలీఫ్లవర్, ముల్లంగి, ఆవాలు.. బ్రాసికేసి కుటుంబానికి చెందినవి
3) వంగ, టమాట, బంగాళదుంప, మిరప.. కుకుర్బిటేసి కుటుంబానికి చెందినవి
4) ఉల్లి, వెల్లుల్లి, కలబంద.. లిల్లియెసి కుటుంబానికి చెందినవి

44. మామిడి పండులో తినగలిగే భాగం ఏది?
1) మధ్య ఫలకవచం
2) అంతర ఫలకవచం
3) బాహ్య ఫలకవచం 4) విత్తనం

45. జీవానికి భౌతిక ఆధారం ఏది?
1) సైటోప్లాజమ్ 2) జీవ పదార్థం
3) కేంద్రక రసం 4) కణరసం

46. పక్వ స్థితిలో ఉన్న టమాట ఫలాన్ని సూదితో గుచ్చితే నీరు లాంటి ద్రవం వస్తుంది. ఈ ద్రవం నిల్వ ఉండే భాగాన్ని ఏమంటారు?
1) కణ ద్రవ్యం 2) ప్లాస్టిడ్
3) రిక్తిక 4) కేంద్రకం

47. క్షయకరణ విభజనలోని ఏ దశ కొత్త జాతుల ఆవిర్భవానికి, పరిణామ మార్పులకు తోడ్పడుతుంది?
1) డిప్లోటీన్ 2) డయాకైనెసిస్
3) జైగోటీన్ 4) పాకిటీన్

48. జతపరచండి.
జాబితా – I.
i) వృక్ష రాజ్య ఉభయచరాలు
ii) బొటానికల్ స్నేక్స్
iii) ఫానిరోగామ్స్
iv) కవచ రహిత విత్తనాలు (నగ్న విత్తనాలు) ఉండే మొక్కలు
జాబితా – II
a) వివృత బీజాలు
b) బ్రయోఫైటా మొక్కలు
c) టెరిడోఫైటా మొక్కలు
d) పుష్పించని మొక్కలు
e) పుష్పించే మొక్కలు

	a	b	c	d
1)	i	ii	iii	iv
2)	ii	iii	v	i
3)	ii	iii	iv	v
4)	iii	iv	v	ii

49. గంగానదిలో నీటిని శుభ్రపరుస్తున్న బ్యాక్టీరియా ఏది?
1) డెలొవిబ్రియో బ్యాక్టీరియోవోరస్
2) బాసిల్లస్ డీనైట్రోఫికెన్స్
3) సూడోమోనాస్ పుటిడా
4) క్లాస్ట్రీడియం బోట్యులినమ్

50. కింది వాటిలో ఏక కణ ప్రొటీన్‌గా ఉపయోగపడని జీవి ఏది?
1) ఈస్ట్ 2) బ్యాక్టీరియా
3) వైరస్ 4) శైవలం

సమాధానాలు

1) 1	2) 4	3) 3	4) 2	5) 4
6) 2	7) 2	8) 4	9) 4	10) 2
11) 1	12) 3	13) 2	14) 2	15) 3
16) 4	17) 4	18) 3	19) 2	20) 1
21) 1	22) 1	23) 3	24) 3	25) 1
26) 2	27) 2	28) 4	29) 1	30) 3
31) 1	32) 4	33) 1	34) 3	35) 2
36) 3	37) 2	38) 2	39) 1	40) 2
41) 2	42) 3	43) 3	44) 1	45) 2
46) 3	47) 4	48) 2	49) 1	50) 3

How many persons are there..



K.M. Jaya Rao

Subject Expert,
Hyderabad.

IBPS RRB Special Reasoning

Model Questions

Directions (Q.No. 1 - 5): Read the information carefully and answer the following questions:

Seven friends A, B, C, D, E, F and G play different games - Cricket, Volleyball, Football, Basketball, Badminton, Snooker and Tennis not necessarily in the same order. Each one of them has a liking for a different character- Thor, Ironman, Hulk, Spiderman, Captain America, Deadpool and Hawk Eye not necessarily in the same order. Three of them are boys. A likes Spiderman but does not play Cricket. The one who plays Volleyball likes Hawk Eye and is a boy. C plays Tennis and does not like Hulk. D plays Football and he does not like Thor. F likes Hawk Eye and E likes Deadpool. The one who likes Ironman plays Badminton. B does not like Badminton.The boy who plays Basketball likes Captain America.

1. Who plays Volleyball?
1) A 2) G 3) F
4) Cannot be determined
5) None of these

2. Which of the following is the group of boys?
1) F, C, D 2) F, B, D
3) B, D, A
4) Cannot be determined
5) None of these

3. Which game is played by E?
1) Volleyball 2) Badminton
3) Snooker 4) Cricket
5) None of these

4. Who plays Snooker?
1) A 2) B 3) E
4) Cannot be determined
5) None of these

5. Which of the following combinations of Character - Person - Game is correct?
1) Ironman - G - Basketball
2) Captain America - D - Football
3) Dead pool - E - Volleyball
4) Ironman - G - Badminton
5) None of these

6. Which character is liked by 'B'?
1) Captain America
2) Thor 3) Hulk
4) Ironman 5) None of these

Directions (Q.No. 7 - 12): Study the following information carefully and answer the given questions.

A word and number arrangement machine when given an input line of words and numbers rearranges them following a particular rule in each step. The following is an illustration of input and rearrangement. (All the numbers are two-digit numbers.)

Input: 35 24 maintain 87 safe distance 60 12 other cats
Step-1: cats 35 24 maintain 87 safe distance 60 other 12
Step-2: 24 cats 35 maintain 87 safe 60 other 12 distance
Step-3: maintain 24 cats 87 safe 60 other 12 distance 35
Step-4: 60 maintain 24 cats 87 safe 12 distance 35 other
Step-5: safe 60 maintain 24 cats 12 distance 35 other 87

And Step 5 is the last step of the above arrangement, as the desired arrangement is obtained.

As per the rule followed in the above steps, find out in each of the following questions the appropriate steps for the given input.

Input: 35 and 15 days concept time 50 75 be 60

7. Which element is third the right of the element which is seventh element from the right end in the last step of the given arrangement?
1) 75 2) time 3) be
4) 60 5) days

8. What is the position of 'concept' from the right end in the second - last step of the given arrangement?
1) Eighth 2) Sixth 3) Ninth
4) Seventh 5) Tenth

9. Which element/s is/ are exactly between 'concept' and 'time' in the fourth step of the given arrangement?
1) Both 'and' and '35'
2) days
3) There is no element
4) Both 'days' and 'concept'
5) 35

10. What is the position of 'concept' from the left of '60' in the third step of the given arrangement?
1) Fourth 2) Sixth
3) Ninth 4) Seventh
5) Fifth

11. In which step of the given arrangement are the elements 'time 50 75 60' found in the same order?
1) Fourth 2) Second
3) Third 4) Fifth
5) The given order of elements is not found in any step

12. Which of the following is the last step of the given arrangement?
1) time 60 concept 35 and 15 be 50 days 75
2) time days concept be and 15 35 50 60 75
3) 15 35 50 60 75 time days concept be and
4) time days concept be and 15 35 50 60 75
5) time 75 concept 50 15 and be 35 days 60

Directions (Q. No. 13 - 18): Study the following information carefully and answer the given questions.

There are six sports persons A, D, O, P, Q and R whose earnings are different based on their performance. Each one has a different pet name - Viru, Tillu, Bannu, Fani, Chinna and Pari but not necessarily in the same order. Each one has a car of different colour- blue, white, green, violet, yellow and black, again not necessarily in the same order. Bannu earns less than Chinna. Tillu owns black car. There is only one in between the person who has green colour car and Tillu in the order of earnings. Chinna has blue colour car. The person who has white colour car is the highest earner. There are two persons between D and P in the order of earnings. Neither D nor P owns white car. Q, who is Bannu, earns more than Viru and the one who owns black car. There are two persons between Bannu and A in the order of earnings. A is not the least earner. O earns less than only P and Pari. The person who owns violet car is earning least.

13. How many persons are there between A and R in the order of earning?
1) One 2) Two 3) Three
4) Four 5) None

14. Who earns more than only the least earner?
1) A 2) O 3) Q
4) Tillu 5) None of these

15. Who among the following earns maximum?
1) A 2) O 3) Q
4) The person whose pet name is Chinna
5) None of these

16. Which of the following is not correct?

1) A	Pari	White
2) P	Chinna	Blue
3) R	Viru	Violet
4) O	Fani	Yellow
5) D	Tillu	Black

17. Who is Fani?
1) A 2) O 3) R
4) D 5) None of these

18. Who is ranking third in the descending order of earning?
1) A 2) O 3) Q
4) P 5) None of these

Directions (Q.No. 19 - 22): Study the following arrangement of letters, digits and symbols carefully to answer the questions given below.

A $ 1 9 © G H 5 6 N β T Y 3 7 = Z 2 £ 8 L P @ ?

19. If all the numbers are deleted from the above arrangement, and the remaining set of elements is reversed, then which of the following will be fourth to the left of the 10th element from the left end?
1) £ 2) E 3) Z
4) = 5) None of these

20. If every third element is dropped from the first in the above series till the end, then how many symbols, letters and numbers respectively which remain in the series?
1) 6,6,4 2) 5,5,6
3) 6,4,6 4) 4,6,6
5) None of these

21. How many such symbols are there in the arrangement each of which is not immediately followed by a number?
1) Five 2) Four 3) One
4) Two 5) None of these

22. If 1©5 is related to P8Z in a certain way, then in the same way G9A is related to:
1) 8=P 2) £L?
3) 87L 4) 8=@
5) None of these

Key with Explanations

(1-6):

Person	Gender	Character	Game
A	–	Spiderman	Snooker
B	+	Captain America	Basketball
C	–	Thor	Tennis
D	+	Hulk	Football
E	–	Deadpool	Cricket
F	+	Hawk Eye	Volleyball
G	–	Ironman	Badminton

1) 3 **2) 2** **3) 4** **4) 1**
5) 4 **6) 1**

(7-12):
Words have been picked up alphabetically and numbers have been picked up in ascending order.

In the first step, Word and number have been arranged in the first position and last position respectively.

In the second step word and number have been arranged in the last and the first position respectively, and the process is repeated.

Input: 35 and 15 days concept time 50 75 be 60
Step-1: and 35 days concept time 50 75 be 60 15
Step-2: 35 and days concept time 50 75 60 15 be
Step-3: concept 35 and days time 75 60 15 be 50
Step-4: 60 concept 35 and time 75 15 be 50 days
Step-5: time 60 concept 35 and 15 be 50 days 75

and Step 5 is the last step.

7) 3; be **8) 3;** ninth
9) 1; both 'and' and '35'
10) 2; sixth
11) 2; second
12) 1; time 60 concept 35 and 15 be 50 days 75

(13 -18):

Order of Earnings	Persons	Pet name	Colour of car
Highest earner	A	Pari	White
	P	Chinna	Blue
	O	Fani	Green
	Q	Bannu	Yellow
	D	Tillu	Black
Least earner	R	Viru	Violet

13) 4; Four
14) 4; Tillu **15) 1;** A
16) 4; O Fani Yellow
17) 2; O **18) 2;** O

(19 - 22):
19) 3; Z (? @ P L £ Z)
20) 1; 6,6,4
Symbols: $, ©, β, =, £, @
Letters: A, H, N, Y, Z, P
Numbers: 9,5,3, 8,
21) 2; Four
Symbol immediately followed by letter: © G, β, T, =, Z
Symbol immediately followed by Symbol: @ ?
22) 2; £L?
A $ 1 9 © G H 5 6 N β T Y 3 7 = Z 2 £ 8 L P @ ?

The relation between 1©5 and P8Z is as follows:

(3rd from left) 1 © 5 :
+2 +3
(3rd from right) P 8 Z
–2 –3

'+' indicates counting in the forward direction
'–' indicates counting in the backward direction

(6th from left) G 9 A :
–2 –3
(6th from right) £ L ?
+2 +3

బాలికల భద్రతకు భరోసా

- కేజీబీవీలో సీసీ కెమెరాల ఏర్పాటు
- విద్యార్థుల సంరక్షణ లక్ష్యంగా చర్యలు

పెగడపల్లి(ధర్మపురి): ఆర్థిక ఇబ్బందులు, కుటుంబ పరిస్థితుల నేపథ్యంలో మధ్యలో చదువు మానేసిన బాలికల విద్యకోసం ప్రభుత్వం కస్తూర్బా గాంధీ బాలికల ఆశ్రమ విద్యాలయాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. వసతితోపాటు నాణ్యమైన విద్యను అందించడం వీటి ఉద్దేశం. బాలికలకు పోషక విలువలతో కూడిన ఆహారం, నాణ్యమైన విద్యను అందించడమే ధ్యేయంగా నడుస్తున్న కేజీబీవీల్లో ఆంగ్ల మీడియంను కూడా ప్రవేశపెడుతున్నారు. కేజీబీవీలు చాలా చోట్ల ఊరికి దూరంగా ఉండడంతో బాలికల భద్రతకోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వారి సంరక్షణ చర్యలు చేపట్టారు.



సీసీ కెమెరాల ద్వారా రికార్డు అవుతున్న దృశ్యాలు టీవీలో ఇలా

మెరుగుపడనున్న సేవలు

జిల్లాలో 12 కేజీబీవీలు ఉన్నాయి. వాటిలో సుమారు 2 వేల మంది వరకు బాలికలు విద్యనభ్యసిస్తున్నారు. వీరి భద్రతకోసం ప్రభుత్వం ప్రతీ పాఠశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసింది. ప్రతీ కస్తూర్బాలో ప్రధాన ద్వారం వద్ద సీసీ కెమెరా ఏర్పాటు చేశారు. లోపలికి ఎవరు వస్తున్నారో..బయటకు ఎవరుపోతున్నారో స్పష్టంగా రికార్డు అవుతోంది. వరండాలో, వంట గది వద్ద, ప్రార్థన జరిగే ప్రాంతం వద్ద, పాఠశాల వెనుక వైపున మొత్తం ఆరు కెమెరాలు ఏర్పాటు చేశారు. కెమెరాల ఏర్పాటుతో కేజీబీవీల నిర్వహణ మెరుగుపడనుంది. సీఆర్టీలు ఏ సమయానికి వస్తున్నారు. ప్రార్థనలో ఎంతమంది పాల్గొంటున్నారు అన్నది ఏరోజుకారోజు ఉన్నతాధికారులు ప్రత్యక్షంగా వీక్షిస్తున్నారు. రాత్రివేళల్లో విధులు నిర్వహించే విషయంలో సీఆర్టీలు సక్రమంగా పాల్గొనడం లేదన్న ఆరోపణలకు ఈ కెమెరాలతో ఫుల్‌స్టాప్ పడనుంది.



కస్తూర్బాలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరా

భరోసా ఏర్పడింది



మా పాఠశాల ఊరికి మూడు కిలో మీటర్ల దూరంలో ఉంది. పాఠశాలలో ఉండాలంటే భయంగా ఉండేది. సీసీ కెమెరాల ఏర్పాటుతో మాకు భరోసా ఏర్పడింది. ఎవరూ వచ్చినా సీసీ కెమెరాలో రికార్డు అవుతోంది.

\- కే.ప్రత్యూష, పదోతరగతి

విద్యా ప్రమాణాలు మెరుగుపడతాయి



కేజీబీవీల్లో సీసీ కెమెరాల ఏర్పాటుతో బాలికలకు భద్రతే కాకుండా విద్య నాణ్యతా ప్రమాణాలు కూడా మెరుగుపడతాయి. ఉన్నతాధికారులు కూడా ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం మూలంగా పని తీరు మెరుగుపడుతుంది. సీసీ కెమెరాల ఏర్పాటు హర్షించతగ్గ విషయం.

\- సునిత, ప్రత్యేక అధికారిణి

పెన్షన్ విద్రోహదినం పోస్టర్ ఆవిష్కరణ

జగిత్యాలటౌన్: ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు పెన్షన్ విద్రోహదినం పోస్టర్‌ను ఆవిష్కరించారు. నాయకులు మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సెప్టెంబర్1న పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలని, ఆ రోజు ఉపాధ్యాయులందరూ నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపాలని, జిల్లా కేంద్రంలో సామూహిక ధర్నాలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు తోట రాజేశ్, సత్తయ్య, ఎన్నం రాజిరెడ్డి, కౌశిక్, శంకర్ బాబు, జుల్ఫికర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల డివిజన్‌లో మోస్తరు వర్షం

జగిత్యాల అగ్రికల్చర్: జగిత్యాల డివిజన్‌లోని 9 మండలాల్లో ఆదివారం మోస్తారు వర్షపాతం నమోదైంది. జగిత్యాలలో 37.6 మి.మీ, సారంగాపూర్‌లో 31.4 మి.మీ, రాయికల్‌లో 26.4 మి.మీ, ధర్మపురిలో 36.2 మి.మీ, గొల్లపల్లిలో 21.2 మి.మీ, పెగడపల్లిలో 25.4 మి.మీ, మల్యాలలో 29.6 మి.మీ, కొడిమ్యాలలో 18.8 మి.మీ, వెల్గటూర్‌లో 21.4 మి.మీ వర్షం కురిసింది.

జీఎస్టీతో సామాన్యులు బతకడం కష్టం

- ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు

కోరుట్లటౌన్: కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీతో సామాన్యులు బతకడం కష్టంగా మారిందని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు అన్నారు. పట్టణంలో సి.ప్రభాకర్ స్మారక భవన్‌లో జీఎస్టీ చట్టంపై ఆదివారం ఆయన రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుతారి రాములు మాట్లాడుతూ జీఎస్టీతో పేద, మధ్యతరగతి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. జీఎస్టీతో ధరలు తగ్గుతాయని చెప్పి చట్టం చేసిన తర్వాత ధరలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలతో చర్చలు చేపట్టకుండా జీఎస్టీ తీసుకొని మోయలేని భారం వేశాయని ఆందోళన వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 6న హైదరాబాద్‌లో జీఎస్టీకి వ్యతిరేకంగా సదస్సు, 9న మంత్రులను కలిసి జీఎస్టీ రద్దు చేయాలని వినతిపత్రాలు అందజేయాలని తీర్మానించారు. సమావేశంలో ఎండీ.మౌలానా, మార్గం రాజలింగం, చెన్న విశ్వనాథం, రాధ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నేడు డీవోఎస్ఈ కార్యాలయ ముట్టడి

జగిత్యాల: హైదరాబాద్‌లో సోమవారం జరిగే డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కార్యాలయ ముట్టడిని విజయవంతం చేయాలని ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు నకుమల్ల నర్సయ్య కోరారు. ఆయన మాట్లాడుతూ జీవోనం 342కి విరుద్ధంగా వచ్చిన మెమో 26559ని వెంటనే రద్దు చేయాలని, ఏంఎడ్ లేకుండా ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులకు డైట్ లెక్చరర్‌గా ప్రమోషన్ ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో నాయకులు మానుపాటి శ్రీనివాస్, గిరిమల్ల చిట్టి బాబు, ఆకు రాజు, బండారి రమేశ్, బాసమల్ల జనార్ధన్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ధర్నాను విజయవంతం చేయాలి

జగిత్యాలటౌన్ : కలెక్టర్ ఎదుట నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని తెలంగాణ సర్వశిక్ష అభియాన్ జేఏసీ అధ్యక్షుడు బర్ల నారాయణ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో సోమవారం సర్వశిక్ష అభియాన్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ అన్నివర్గాల ఉద్యోగులు ఉద్యోగ భద్రత, జీతాల పెంపుకోసం స్థానిక పురాతన పాఠశాల నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీగా వెళ్లి, ధర్నా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పోంచంపల్లి సంతోష్, ఏండీ ఫారుఖ్, అనుమల్ల శ్రీనివాస్, కొప్పుల గంగాధర్, చిట్యాల రవి, బొమ్మల్ల శ్రీకాంత్, సురేశ్ ఉన్నారు.

సాగునీరందించకుంటే అసెంబ్లీని ముట్టడిస్తాం

- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడిపల్లి సత్యం



మహాపాదయాత్రలో పాల్గొన్న అఖిలపక్షం నాయకులు

కొడిమ్యాల(జగిత్యాల): మండలంలోని మైసమ్మ, పోతారం జలాశయాలతోపాటు అన్ని చెరువులను,కుంటలను నింపి రైతులకు సాగునీరందించాలని లేదంటే వచ్చే వర్షాకాల శాసనసభ సమావేశాల్లో అసెంబ్లీని ముట్టడిస్తామని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, చొప్పదండి నియోజకవర్గ ఇంచార్జ్ మేడిపల్లి సత్యం అన్నారు. ఆదివారం మండలంలోని పోతారం జలాశయం నుంచి అఖిలపక్షం సభ్యులు, కుల సంఘాలు, రైతు సంఘాల సభ్యులతో కలిసి మహాపాదయాత్రను ప్రారంభించారు. అఖిలపక్షం సభ్యులు మాట్లాడుతూ రైతుల ,విద్యార్థుల బతుకులు మారతాయన్నారు. 90 శాతం పూర్తయిన పంపుహౌజ్ పనులను ఎంపీ వినోద్‌కుమార్, వేములవాడ ఎమ్మెల్యే రమేశ్‌బాబు అడ్డుకుంటున్నారన్నారు. వీరిద్దరు చొప్పదండి నియోజకవర్గంపై వివక్ష చూపుతున్నారన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధికార ప్రతినిధి బీరెడ్డి కరుణాకర్‌రెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు అయిల్నేని సాగర్‌రావు, తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి గజ్జల కరుణాచారి, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి లింగంపెల్లి శంకర్, కాంగ్రెస్, టీడీపీ,బీజేపీ,బీజేవైఎం మండల అధ్యక్షులు అనుమండ్ల రఘు,గుర్రం నర్సయ్య గౌడ్, బూస గంగాధర్,సామల లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

‘పాపులర్ ఫ్రంట్’ ఆధ్వర్యంలో హ్యూమన్ చైన్

జగిత్యాల: జిల్లా కేంద్రంలో పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యం లో హ్యూమన్ చైన్ కార్యక్రమం నిర్వహించారు. జాతీయ ఉద్యమంలో భాగంగా లద్దుఖాజా చౌరస్తా నుంచి టవర్ సర్కిల్ వరకు కొనసాగింది. తెలంగాణ రాష్ట్ర కోశాధికారి షేక్ సాజిద్ మాట్లాడుతూ దేశంలో కొట్టి చ ంపే హంతక సమూహానికి వ్యతిరేకంగా ఏకమవ్వండి అనే నినాదంతో ప్రజల వద్దకు వెళ్తున్నామన్నారు. జిల్లా అధ్యక్షుడు షఫీ, సిరాజోద్దీన్ మన్సూర్, వెన్న సురేశ్, అజ్గర్‌ఖాన్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.



హ్యూమన్ చైన్ నిర్వహిస్తున్న సభ్యులు

‘డబుల్ బెడ్‌రూమ్’ స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ



కోమన్‌పల్లిలో నిర్మాణ స్థలాన్ని పరిశీలిస్తున్న సీపీ

బీర్‌పూర్(జగిత్యాల): మండలంలోని కొల్వాయి శివారు గ్రామం కోమన్‌పల్లిలో ప్రభుత్వం నిర్మించతలపెట్టనున్న డబుల్‌బెడ్‌రూం ఇళ్ల స్థలాన్ని ఎస్పీ అనంతశర్మ ఆదివారం పరిశీలించారు. కోమన్‌పల్లిలో 13, చిన్న కొల్వాయిలో 9 మందికి ఇళ్లు నిర్మించనున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నాలుగైదు రోజుల్లో రెండు చోట్ల నిర్మాణాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. సీఐ శ్రీనివాస్‌చౌదరి, సర్పంచ్ రంగు సులోచన, పీఆర్ ఏఈ రాజమల్లయ్య, ఎస్సై ఆరోగ్యం, రణధీర్‌కుమార్, వీఆర్వో సంజీవ్ ఉన్నారు.

నేడు కొండాపూర్‌లో ఎస్పీ పర్యటన

మేడిపెల్లి(వేములవాడ): మేడిపెల్లి మండలం కొండాపూర్‌లో ఎస్పీ అనంతశర్మ సోమవారం పర్యటించనున్నట్లు ఎస్సై కిరణ్‌కుమార్ తెలిపారు. హరితహారంలో భాగంగా గ్రామంలోని శివాలయంలో మొక్కలు నాటడంతోపాటు ఇతర కార్యక్రమాలలో పాల్గొంటారని చెప్పారు.

కాలువల నిర్మాణాలకు సహకరించాలి

గంగాధర(చొప్పదండి): పంట కాలువల నిర్మాణాలకు భూములు కోల్పోతున్న రైతులు సహకరించాలని జేసీ శ్రీనివాస్ సూచించారు. ఆదివారం మండలంలోని గట్టుభూత్కూర్ గ్రామంలో మిడ్‌మానేర్ నుంచి నిర్మిస్తున్న పంటకాలువల నిర్మాణంలో కోల్పోతున్న భూములను కరీంనగర్ ఆర్డీవో రాజాగౌడ్‌తో కలిసి పరిశీలించారు. గ్రామం నుంచి బద్దిపల్లి ద్వారా చింతకుంట వరకు నిర్మించే కాలువ పనుల్లో పలువురు రైతులు భూములు కోల్పోతున్నారు.

పోచమ్మ సన్నిధిలో సినీనటి కవిత



పూజలు చేస్తున్న నటి కవిత



కుంకుమార్చనలో పాల్గొన్న భక్తులు

జగిత్యాలటౌన్: జగిత్యాల పట్టణంలోని లోకమాత పోచమ్మ తల్లి ఆలయ 55వ వార్షికోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. సినీ నటి కవిత పోచమ్మతల్లి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగిత్యాల ప్రజలను కాపాడే ఆరాధ్యదైవం పోచమ్మతల్లి అని అన్నారు. అమ్మవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని చెప్పారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. మహిళలు సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు గాజుల రాజేందర్, సంఘ సేవకులు రాజగోపాలాచారి, మల్లికార్జున్, విద్యాసాగర్, కళాశ్రీ అధినేత గుండేటి రాజు పాల్గొన్నారు

తిరుమలేశుని సన్నిధిలో చీఫ్‌విప్ దంపతులు



ధర్మపురి: ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ కుటుంబ సభ్యులతో ఆదివారం తిరుమల తిరుపతి వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. మూడురోజుల నుంచి వివిధ పుణ్యక్షేత్రాలను సందర్శించారు. ఆదివారం ఉదయం కాణిపాకంలోని విఘ్నేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అక్కడి నుంచి తిరుపతి చేరుకున్నారు. సతీమణి స్నేహలత, కూతురు, అల్లుడు తదితరులున్నారు.

ప్రశాంతంగా జాతీయ ప్రాథమిక అక్షరాస్యత పరీక్ష

- జిల్లాలో 3,131 మంది హాజరు

జగిత్యాల: జిల్లాలో ఆదివారం జరిగిన జాతీయ ప్రాథమిక అక్షరాస్యత పరీక్ష(ఎన్ఐవోఎస్) ప్రశాంతంగా జరిగింది. జిల్లాలోని 18 మండలాల్లో 314 గ్రామ పంచాయతీల్లో 3,260 హాజరు కావాల్సి ఉండగా.. 3,131 మంది హాజరయ్యారు. 96.04 శాతం అభ్యర్థులు పరీక్షలు రాశారు. ఈ పరీక్షలో 15 సంవత్సరాల నుంచి ఏ వయస్సు ఉన్నవారైనా పరీక్ష రాయడానికి అర్హులు. ప్రతి ఆరుమాసాలకోసారి మార్చి, ఆగస్టులో పరీక్షలు నిర్వహిస్తుంటారు. ఫలితాల అనంతరం అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలను అందజేస్తామని ఉమ్మడి జిల్లా సాక్షర భారత్ డెప్యూటీ డైరెక్టర్ జయశంకర్ తెలిపారు.

సామూహిక ఏకాదశి రుద్రాభిషేకం



కోరుట్లటౌన్: మాసశివరాత్రి పుస్కరించుకుని పట్టణంలోని జవహర్‌రోడ్ ఆంజనేయస్వామి ఆలయంలో పరమేశ్వరునికి భక్తిశ్రద్ధలతో సామూహిక ఏకాదశి రుద్రాభిషేకాలు ఆదివారం నిర్వహించారు. ముందుగా గణపతికి అభిషేకం, నవగ్రహపూజ , ప్రధాన కలశ పూజలు, అభిషేకాలు నేత్రపర్వంగా సాగాయి. కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు అల్లాడి ప్రవీణ్, తాటికొండ ఆంజనేయులు, చిదురాల వినోద్, రమ, కంతాల అనిత, లింగ సునీత, మహిళలు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి సానుకూలం

- తెలంగాణ పెన్షనర్ల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్

జగిత్యాలటౌన్: పింఛన్‌దారుల సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని తెలంగాణ పెన్షనర్ల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ అన్నారు. సంఘం భవనంలో ఆదివారం విలేకరులతో మాట్లాడారు. 70 ఏళ్లు నిండిన పెన్షనర్లకు అదనపు పింఛన్ ఇవ్వాలని, తెలంగాణ ప్రోత్సాహాన్ని అందించాలనే తదితర డిమాండ్లను తమ సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు, శాసన మండలి స్పీకర్ స్వామిగౌడ్, రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య సీఎం కేసీఆర్‌కు వివరించామన్నారు. సానుకులంగా సీఎం స్పందించారని పేర్కొన్నారు. అనంతరం జిల్లా కార్యవర్గ సభ్యుడు కేశెట్టి ప్రసాద్ షష్టిపూర్తి మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, జిల్లా నాయకులు విఠల్, సత్యనారాయణ, రఘుపతి, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు ధర్మపురిలో ప్రజావాణి

- పాల్గొననున్న కలెక్టర్

జగిత్యాల: ధర్మపురిలో సోమవారం జరగనున్న ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ శరత్ పాల్గొంటున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా వివిధ సమస్యల కోసం ప్రజలు దరఖాస్తు చేసుకుని పరిష్కరించుకోవాలని కోరారు.

చైర్‌పర్సన్ ఉమారాణితో రాజీనామా చేయించండి



ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న కౌన్సిలర్లు

- ఎంపీ, ఎమ్మెల్యేలకు టీఆర్ఎస్ కౌన్సిలర్ల వినతి

మెట్‌పల్లి(కోరుట్ల): మెట్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ మర్రి ఉమారాణితో పదవికి రాజీనామా చేయించాలని అధికారపార్టీకి చెందిన 10 మంది కౌన్సిలర్లు ఆదివారం హైదరాబాద్‌లో ఎంపీ కవిత, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావును వేర్వేరుగా కలిసి కోరారు. చైర్‌పర్సన్ అవినీతికి పాల్పడుతుండడంతో రాబోయే రోజుల్లో పార్టీకి తీవ్ర నష్టం జరిగే అవకాశముందని ఈ సందర్భగా కౌన్సిలర్లు వివరించారు. ఆమె తీరుతో తమతోపాటు పార్టీ కార్యకర్తలు అసంతృప్తితో ఉన్నారని తెలిపారు. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని ఆమెతో తక్షణమే రాజీనామా చేయించాలని విజ్ఞప్తిచేశారు. కలిసిన వారిలో టీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు బర్ల సాయన్న, వైస్‌చైర్మన్ మార్గం గంగాధర్, కౌన్సిలర్లు పూదరి శ్యాం, జక్కని నర్సయ్య, బర్ల భాగీర్థ, తుంగూరి అనూష, గజం లక్ష్మి, ఎనగందుల వనజ, గైనీ లావణ్యతో పాటు నాయకులు గైనీ శ్రీనివాస్, గజం రవి, చెర్లపల్లి ఆనంద్, ముంజ సత్తయ్య తదితరులున్నారు.

స్వల్పంగా పెరిగిన గోదావరి ఉధృతి



కమ్మునూర్ వద్ద పారుతున్న గోదారి

బీర్‌పూర్(జగిత్యాల): మండలంలోని కమ్మునూర్ వద్ద గోదావరి నీటి మట్టం స్వల్పంగా పెరిగింది. నాలుగైదు రోజులుగా ఎగువన నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల్లో అటవీప్రాంతంలో వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వాగులు,వంకలు, ఒర్రెల ద్వారా నీరు చేరుతోంది. ఆ నీరు గోదావరిలో కలవడంతో జలకళ సంతరించుకుంది. ఎగువన ఉన్న కడెం ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండడంతో ఆదివారం సాయంత్రం కొన్నిగేట్లు ఎత్తి గోదావరికి నీళ్లు వదలనున్నట్లు సమాచారం. దీంతో గోదావరి తీరప్రాంత గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని తహసీల్దార్ రాజేందర్ వీఆర్వోలను ఆదేశించారు.

అంజన్న కొండపై భక్తుల రద్దీ







కొండగట్టు(చొప్పదండి): కొండగట్టులో ఆదివారం భక్తుల రద్దీ కొనసాగింది. ఆలయ ఆవరణలో ఏర్పాటుచేసిన క్యూలైన్లు భక్తులతో నిండిపోయాయి. శని, ఆదివారాల్లో రూ.10లక్షలకు పైగానే ఆదాయం సమకూరినట్లు ఆలయ సూపరింటెండెంట్ శ్రీనివాస శర్మ తెలిపారు. వివిధ ప్రాంతాలనుంచి తరలివచ్చిన 50వేల మంది వర్షాన్ని సైతం లెక్కచేయకుండా స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏఈవో బుద్ది శ్రీనివాస్, సూపరింటెండెంట్ శ్రీనివాస శర్మ, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ జెమిని శ్రీనివాస్, ఆలయ సిబ్బంది ఏర్పాట్లు పూర్తిచేశారు.



గొల్లపల్లి: ధర్మపురి మండలం చిన్నాపూర్ నుంచి వెల్గొండ వెళ్లే స్టేజి వద్ద రాజీవ్ రహదారి పక్కన ఎండిపోయిన బారి చెట్లు ప్రమాదకరంగా మారాయి. పెద్ద గాలివాన వస్తే కూలిపోయే ప్రమాదం ఉంది. రోడ్డుపై పడితే వాహనాదారుల ప్రాణాలకు ముప్పు వాటిల్లనుంది.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9705346643

వంటా.. తంటా

- ఆరుబయట వంటలు..
- నిర్వాహకుల ఇబ్బంది
- నిధులున్నా పూర్తికాని వంటగదుల నిర్మాణం

వెల్గటూరు: పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నిర్వాహకులు వసతుల లేమితో ఇబ్బంది పడుతున్నారు. కిచెన్‌షెడ్లు లేక ఆరుబయటే వంట చేస్తున్నారు. వంటగదుల కోసం నిధులు విడుదలై మూడు నెలలు గడుస్తున్న నిర్మాణం పూర్తికాకపోవడంతో వారికి ఇక్కట్లు తప్పడం లేదు.



వెల్గటూరు హైస్కూల్లో అసంపూర్తిగా కిచెన్ షెడ్

మండలంలో13 హైస్కూల్లకు విద్యాశాఖ నుంచి కిచెన్ షెడ్లు కం స్టోర్‌రూంల నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులు మంజూరుచేసింది. నిధులు మంజూరయి దాదాపుగా మూడు నెలలు కావస్తున్నా ఇప్పటికీ ఏ ఒక్క హైస్కూల్లో కిచెన్‌షెడ్ నిర్మాణం పూర్తికాలేదు. అధికారులు చొరవ తీసుకోకపోవటంతోనే వంటగదులు పూర్తి కావడంలేదని నిర్వాహకులు ఆరోపిస్తున్నారు. దీంతో ఆరు బయటే వంట చేస్తూ ఏజెన్సీ మహిళలు ఇబ్బంది పడుతున్నారు. వర్షం పడితే వంట చేయడానికి కష్టం అవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

పునాదులకే పరిమితం

మండలంలోని 12 జెడ్పీ, ఒక ప్రాథమిక పాఠశాలకు కిచెన్‌షెడ్ల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. ఇందులో చెగ్యాం, గొడిసెలపేట, కొండాపూర్, స్తంభంపల్లి, పైడిపల్లి గ్రామాల్లో కిచెన్‌షెడ్లకు భూమిపూజ చేసి ముగ్గులు పోసి వదిలేశారు. గుల్లకోటలో రెండు స్కూళ్లు, ఎండపల్లి, పాతగూడూరు గ్రామాల్లో బేస్‌మెంట్‌లోనే పనులు నిలిచిపోయాయి. ముత్తునూరు, కొత్తపేటలో ఇప్పటికీ పనులే మొదలు కాలేదు. ఒక్క వెల్గటూరు హైస్కూల్లో మాత్రమే లెంటల్ లెవల్‌వరకు కిచెన్‌షెడ్ నిర్మాణం జరుగటం విశేషం. ఎస్ఎంసీ చైర్మన్‌ల ఆధ్వర్యంలో వీటిని నిర్మిస్తున్నారు.

వర్షంలోనే..

మండలంలోని 12 హైస్కూళ్లలో 6నుంచి 10 చదువుతున్న విద్యార్థులు సుమారుగా 2800 వరకు ఉన్నారు. వీరిలో రోజు 200 మంది విద్యార్థులు గైర్హాజరైనా 2600 మంది విద్యార్థులు మిడ్డే మీల్స్ తింటున్నారు. వారం రోజుల నుంచి నిత్యం వర్షం పడుతూనే ఉంది. ఏజెన్సీలు ఆరు బయట తడిసిన కట్టెలతో వంటలు చేయడానికి పాట్లుపడుతున్నారు. గ్యాస్ సిలిండర్‌లను తక్షణమే పంపిణీ చేయాలని వంట ఏజెన్సీ మహిళలు డిమాండ్ చేస్తున్నారు.

ఇబ్బంది పడుతున్నం

వర్షాకాలంలో ఆరు బయట వంట చేయటం కష్టంగా ఉంది. కిచెన్ షెడ్‌ను త్వరగా పూర్తి చేసి వంట గ్యాస్‌ను అందించాలి. వర్షాకాలం కట్టెల పొయ్యి మీద వండి పెట్టాలంటే మాకు నరకం కనిపిస్తుంది.

-సుగుణమ్మ, వెల్గటూరు

న్యూస్ బాక్స్

వినాయక చవితి ప్రశాంతంగా జరుపుకోవాలి

పెగడపల్లి: వినాయక చవితి వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలని ఎస్సై వెంకట్‌రెడ్డి సూచించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆదివారం ఆయన మాట్లాడారు. చవితి వేడుకల్లో అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చూడాలని నిర్వాహకులను కోరారు. గ్రామాల్లో విగ్రహాలు పెట్టిన ప్రతి ఒక్కరూ వివరాలు అందించాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీసు శాఖతో పాటు, విద్యుత్ శాఖ అనుమతి తప్పనిసరని తెలిపారు. ఏఎస్సై పోచయ్య, హెచసీ గౌసొద్దీన్, ప్రవీణ్, హరీశ్, నారాయణ పాల్గొన్నారు.

విద్యుత్ అనుమతి తప్పనిసరి

పెగడపల్లి: వినాయక మండపాల వద్ద విద్యుత్ వినియోగానికి నిర్వాహకులు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ట్రాన్స్‌కో ఏఈ కమలేశ్ పేర్కొన్నారు. అనుమతి తీసుకున్న తర్వాతే కనెక్షన్ తీసుకోవాలని సూచించారు. లేకపోతే కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. కనెక్షన్ కోసం కిలోవాటుకు రూ.1,406, 1.5 కిలోవాట్‌కు రూ.2.085 చెల్లించాలన్నారు.

హరితహారం విజయవంతం చేయాలి

పెగడపల్లి: హరితహారం విజయవంతానికి ప్రజలు సహకరించాలని ఎంపీడీవో దివ్యర్శన్‌రావు కోరారు. మండలంలోని రామబధ్రునిపల్లి దులాల గుట్టపై మొక్కలు నాటేందుకు తీసిన గోతులను ఈవోపీఆర్డీ జయశీల, ఏపీవో వేణుతో కలిసి ఆయన ఆదివారం పరిశీలించారు. గుట్టపై రెండు వేల మొక్కలు నాటనున్నామని, వీటి రక్షణకు గ్రామస్తులు చొరవ చూపాలని కోరారు. అనంతరం మండలంలోని నామాపూర్, నందగిరి, కీమలాటపల్లి, ఎల్లాపూర్ గ్రామాల్లో మొక్కలు నాటేందుకు అనువుగా ఉన్న స్థలాలను పరిశీలించారు. ఈజీఎస్ రమాపతి, పంచాయతీ కార్యదర్శులు గంగాధర్, శ్రీనివాస్, వాజిద్, స్వప్న, ఎఫ్ఏ లక్ష్మి, మల్లేశం, అనూష పాల్గొన్నారు.

ప్రజావాణికి హాజరుకావాలి

ధర్మపురి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు, ప్రజాప్రతినిధులు విధిగా హాజరుకావాలని కలెక్టర్ శరత్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ హాజరయ్యే కార్యక్రమానికి అధికారులు ఏర్పాట్లు చేశారు.

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

ధర్మపురి: పేదల కోసం లయన్స్‌క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయమని తహసీల్దార్ నవీన్ కుమార్ అన్నారు. ధర్మపురిలోని న్యూ టీటీడీ కల్యాణ మండపంలో ఆదివారం ధర్మపురి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రేకుర్తి కంటి ఆసుపత్రి వైద్య బృందంతో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ నేత్రదానం గొప్పదని, అందరూ నేత్రదానం చేయాలని కోరారు. శిబిరంలో 200 మందికి పరీక్షలు నిర్వహించి, 30 మందిని శస్త్రచికిత్స కోసం బస్సులో తరలించినట్లు డాక్టర్ ప్రభాకర్ తెలిపారు. లయన్స్‌క్లబ్ చైర్మన్ ఆర్. రాజేందర్, రంగ శంకరయ్య, ముత్యపు శ్రీనివాస్, జక్కు రవీందర్, డాక్టర్ రామకృష్ణ, అక్కెనపెల్లి సునిల్‌మార్, గునిశెట్టి రవీందర్, మురికి శ్రీనివాస్ పాల్గొన్నారు.



పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి

పెగడపల్లి: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ క్షేత్ర స్థాయిలో బీజేపీని బలోపేతం చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు గాజుల గంగమల్లేశం కోరారు. మండలంలోని నామాపూర్, మ్యాకవెంకయ్యపల్లి, నర్సింహునిపేట గ్రామ బీజేపీ కార్యకర్తల సమావేశం నామాపూర్‌లో జరిగింది. గ్రామ స్థాయిలో పార్టీ పటిష్టతకు ఒక్కో బూతుకు శక్తి కేంద్రాల అధ్యక్షులను నియమిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. నామాపూర్ శక్తి కేంద్రం అధ్యక్షుడిగా బొజ్జ శ్రీనివాస్‌ను నియమించారు. బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి పలుమారు విజయ్‌యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి గంగుల కొమరెల్లి, సంకిటి రవీందర్‌రెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు పల్లె మోహన్‌రెడ్డి, నాయకులు కోట మల్లేశం, ముస్కు గంగారాజం, నవీన్‌రెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆలయ పనులకు భూమిపూజ



భూమిపూజ చేస్తున్న నాయకులు

ధర్మపురి: కాళికామాత, దర్గామాత అమ్మవార్లకు సబంధించిన ఆర్చీగేట్‌కు ఆదివారం భూమిపూజ చేశారు. ధర్మపురిలోని నీళ్ల ట్యాంకు సమీపంలోని కాళికామాత దుర్గామాతల ఆలయంలో ఆదివారం ఆలయ వ్యవస్థాపకులు బొల్లారపు సంజీవ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాలనికి వెళ్లే రహదారి వద్ద అమ్మవార్ల పేర్లతో నూతన నిర్మాణానికి భూమిపూజ చేశారు. సర్పంచ్ సంగి సత్తమ్మ, వైస్ ఎంపీపీ అయ్యోరి రాజేశ్, ఎంపీటీసీ అనంతుల విజయలక్ష్మి, భరతపు మంజులాదేవి, సంగి శేఖర్, బండారి లక్ష్మణ్, పిల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

డ్రెయినేజీ నిర్మించాలి

ధర్మపురి: ధర్మపురిలోని గాంధీ విగ్రహం నుంచి నంది విగ్రహం వరకు డ్రెయినేజీ లేక రోడ్డుకిరువైపులా నివాసం ఉంటున్న వారు ఇబ్బంది పడుతున్నారు. డ్రెయినేజీ లేక వర్షం నీరు రోడ్డుమీదే నిలుస్తోంది. దీంతో కొత్తగా వేసిన సీసీ రోడ్డు దెబ్బతింటోంది. అధికారులు స్పందించి డ్రెయినేజీ నిర్మించాలి.



-రంగ హరినాథ్, ధర్మపురి

మందులు అందించాలి

వెల్గటూరు: ప్రభుత్వం సబ్సిడీ గొర్రెలకు మందులు పంపిణీ చేయాలి. ఇతర రాష్ట్రాల నుంచి తెచ్చిన గొర్రెలు ఇక్కడి వాతావరణం తట్టుకోలేక మృత్యువాత పడుతున్నాయి. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో గొర్రెలు చనిపోయాయి. మందులు పంపిణీ చేసి యాదవులను ఆదుకోవాలి.



-అల్లె వెంకటేశ్‌యాదవ్, గొడిసెలపేట





లై: శ్రీనివాస
(జగిత్యాల- 221333) 11.30, 2.30,6.00,9.00

ఫిదా: బాలాజీ
(జగిత్యాల- 2212 65) 11.00, 2.00, 6.00, 9.00

దర్శకుడు: నటరాజ్(జగిత్యాల) 11.00, 2.00, 6.00, 9.00

నేనే రాజు నేనే మంత్రి
శ్రీరామ (జగిత్యాల) 11.00, 2.00, 6.00, 9.00

జబ్‌హరీ..మెట్‌సెజల్:
దుర్గరాజా కళామందిర్ (జగిత్యాల) 11.30, 2.30, 6.30,9.30



ఈరోడ్డుపై నడిచేదెలా?

గొల్లపల్లి: మండలంలోని చిల్వాకోడూర్ నుంచి పెగడపల్లి మండలం ఐతుపల్లి వరకు డబుల్‌రోడ్డు పనులు 8 నెలల క్రితం ప్రారంభించారు. రోడ్డుకు ఇరువైపుల వెడల్పుకోసం చదునుచేసి మొరం పోశారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో రోడ్డంతా బురదమయంగా మారింది. 7కి.మీ మేర బురదరోడ్డుతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు.

వయోజనులకు జాతీయ అక్షరాస్యత పరీక్ష

గొల్లపల్లి: మండలంలోని 25 గ్రామపంచాయతీల్లో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్ వయోజన విద్య, సాక్షరభారత్ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించారు. గతంలో సీ గ్రేడ్ వచ్చిన, చదువురాని మహిళలకు పరీక్షలు ఏర్పాటు చేశారు. మండలంలో 240 మంది వయోజనులు రాయాల్సి ఉండగా 185 మంది హాజరయ్యారు. కేంద్రాలను సూపర్‌వైజర్ తిరుపతిరావు, ఎంపీడీవో నర్సయ్య, సాక్షరభారత్ మండల కో-ఆర్డినేటర్ నేరెల్ల జలజ పర్యవేక్షించారు. సర్పంచ్ అమ్మాయి ఉన్నారు.

పెగడపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో సాక్షర భారత్ కార్యక్రమంలో భాగంగా అభ్యసిస్తున్న వయోజనులకు ఆదివారం అక్షరాస్యత పరీక్షలు జరిగాయి. మండలంలోని 26 గ్రామాల్లో 26 కేంద్రాల్లో 260 మంది వయోజనులు పరీక్ష రాసినట్లు మండల సాక్షర భారత్ కో ఆర్డినేటర్ స్వామి తెలిపారు.

ఆర్థికసాయం

గొల్లపల్లి: మండలంలోని శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన చిర్ర సరితకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఆమె భర్త వదిలేసి వెళ్లడంతో పలువురు ఆమెకు చేయూతనిస్తున్నారు. గ్రామానికి చెందిన కిష్టంపేట రమేశ్‌రెడ్డి, గొల్ల మల్లయ్య, స్వామిరెడ్డి, గంగనర్సయ్య ఆమెకు ఇటీవలే ఆర్థిక సాయం అందజేశారు. కిష్టంపేట రమేశ్‌రెడ్డి సహాయం అందించాలని తన ఫేస్‌బుక్‌లో పోస్టు చేశారు. జగిత్యాలకు చెందిన బండెల ప్రదీప్ అనే వికలాంగుడు స్పందించి రూ.10 వేలు, క్వింటాలు బియ్యం అందజేశారు.

'భగీరథ' పనుల్లో పగిలిన పైప్‌లైన్

బుగ్గారం: బుగ్గారంలోని బస్టాండ్ ప్రాంతంలో ప్రధాన రహదారిపై మిషన్ భగీరథ పైపులైను వేయడానికి తవ్విన కందకాల పనుల్లో స్థానికంగా ఉన్న మంచినీటి పైపులైను ధ్వంసమయింది. స్థానికులు సదరు కాంట్రాక్టర్‌తో మాట్లాడగా మరమ్మతు చేయిస్తాననీ హామీ ఇచ్చాడు. రోజులు గడుస్తున్న ఇంకా మరమ్మతు చేయకుండా అలానే వదిలేశాడు. సమస్య ఏర్పడి వారాలు గడుస్తున్నా దీనిపై ఎవరూ స్పందించడం లేదని స్థానిక యువకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పగిలిన పైపునుంచి నీరంతా వృథాగా పోతూ, సరఫరా ఆగిన తర్వాత మళ్లీ అదే నీరు పైపులో కలుస్తుంది. దీంతో నీరంతా కలుషితమవుతోంది.



వృథాగా పోతున్న నీరు

'హరితమిత్ర'కు సన్మానం



సుదర్శన్‌ను సన్మానిస్తున్న నాయకులు

పెగడపల్లి: హరితహారంలో మొక్కలు నాటి సంరక్షణకు కృషి చేస్తూ రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్న జూపాక సుదర్శన్‌ను ఆదివారం స్థానిక విండో కార్యాలయంలో టీఆర్‌ఎస్ నాయకులు సన్మానించారు. మండలంలోని మద్దులపల్లి గ్రామానికి చెందిన సుదర్శన్ జగిత్యాల మండలం మోరపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. ఆయన హరితహారంలో భాగంగా పాఠశాల, గ్రామంలో మొక్కలు నాటి వాటి సంరక్షణకు ట్రీగార్డులు ఏర్పాటు చేశారు. దీంతో ప్రభుత్వం ఆయనకు హరితమిత్ర అవార్డు అందించింది. విండో అధ్యక్షుడు వోరుగంటి రమణారావు ఆధ్వర్యంలో ఆయనను సన్మానించారు. టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు లోక మల్లారెడ్డి, మడిగెల తిరుపతి, గోలి.సంజీవ రెడ్డి, కౌశెట్టి నారాయణ, ఏనుగు స్వామి పాల్గొన్నారు.

గల్ఫ్ బాధితులను ఆదుకోవాలి

పెగడపల్లి: ఉపాధి కోసం గల్ఫ్‌బాట పట్టి మృత్యువాత పడిన కుటుంబాల కోసం ప్రత్యేక ప్యాకేజీ ఏర్పాటు చేసి ఆర్థిక సాయం అందించాలని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జీ జాడి బాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని రాములపల్లి గ్రామానికి చెందిన బూర్ల రాజయ్య గల్ఫ్‌లో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను ఆదివారం స్థానిక నాయకులతో కలిసి పరామర్శించారు. టీడీపీ మండల అధ్యక్షుడు మేరుగు శ్రీనివాస్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్యామ నాయక్, కంబాల ఐలయ్య, కుంచె మల్లయ్య, జాడి అశోక్, ప్రశాంత్, ప్రవీణ్ ఉన్నారు.

మొక్కలను సంరక్షించాలి

గొల్లపల్లి: హరితహారంలో భాగంగా నాటిన ప్రతి మొక్కను ప్రాణంగా చూసుకోవాలని ఎంపీపీ కాంపెల్లి సత్తవ్వ అన్నారు. మండలంలోని అగ్గిమల్ల, రాఘవపట్నం గ్రామాల్లో మొక్కలు నాటారు. మండల అధ్యక్షుడు ఎల్లాల రవీందర్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ బాసు నాయక్, సర్పంచ్ మల్లయ్య, రాఘం శంకరయ్య, ఎంపీటీసీ తిరుపతి పాల్గొన్నారు.

Zone Guide

నూతన కార్యవర్గం



సాయిని నరహరి



రఘునందన్

గొల్లపల్లి: స్థానిక ఆర్‌ఎంపీ, పీఎంపీ నూతన భవనంలో ఆర్‌ఎంపీ,పీఎంపీ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చెందోలికి చెందిన సాయిని నరహరి ఎన్నికయ్యారు. కార్యదర్శిగా చొటపెల్లి రఘునందన్, కోశాధికారిగా వంగ నరేందర్, గౌరవ అధ్యక్షుడిగా రాంప్రకాశ్, ఎథిక్స్ చైర్మన్‌గా దేవసాని శ్రీనివాస్, అధికార ప్రతినిధిగా చొప్పదండి చంద్రయ్యలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు చందుల పట్ల రాజేశం, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

గంగపుత్ర సంఘం కార్యవర్గం



నియామక పత్రం అందజేస్తున్న జిల్లా నాయకులు

బుగ్గారం: గంగపుత్ర సంఘం మండల కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మూట చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా దీటి శంకరయ్య, ఉపాధ్యక్షులుగా నీలి రాజమల్లు, జుంబర్తి గంగయ్య, కార్యదర్శులుగా మూట పోశమల్లు, నర్ల బుచ్చయ్య, కార్యవర్గ సభ్యులుగా నాగుల గంగాధర్, కన్నం రవి, బోంపెల్లి రమేశ్, నర్ల రాజయ్య, గుమ్ముల వెంకన్న, యువజన సంఘం అధ్యక్షుడిగా రేచపెల్లి రాజయ్య ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షుడు నాచుపెల్లి గంగారాం, అరుముల్ల పవన్, నర్సింహరాజు, పత్తికొండ రవి పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



కృష్ణమోహన్
అంశం : రైతు భవనాలు
ఏడీ, ధర్మపురి

ధర్మపురి:

ప్రశ్న: నియోజకవర్గంలో రైతు భవనాలు ఎక్కడెక్కడా ఏర్పాటు చేస్తున్నారు

జవాబు: నియోజకవర్గంలోని ధర్మపురి బుగ్గారం, గొల్లపల్లి, వెల్గటూర్, పెగడపల్లి మండలాల్లో మొత్తం 16 భవనాలను ఏర్పాటు చేస్తున్నారు.

ప్రశ్న: రైతు భవనాలతో ఉపయోగమేంటి?

జవాబు: రైతు భవనాలతో గ్రామాల్లో రైతులంతా ఓ చోట సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవచ్చు.

ప్రశ్న: రైతు భవనాల్లో ఎంత మంది ఏఈవోలు పనిచే స్తారు?

జవాబు: నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో కలిసి మొత్తం 16 మంది ఏఈవోలు అందుబాటులో ఉంటారు.

ప్రశ్న: వ్యవసాయ కార్యాలయాల్లో భూసార కిట్లు ఉపయోగిస్తున్నారా?

జవాబు: కొన్ని గ్రామాల్లో ఉపయోగిస్తున్నారు. కొన్ని గ్రామాల్లో వాటికి సరిపడే వసతులు లేక కార్యాలయాల్లోనే ఉంచారు. త్వరలో రైతు భవనాల్లోకి మార్చుతాం.

ప్రశ్న: గ్రామాల్లో రైతులకు ఎటువంటి సేవలందిస్తున్నారు?

జవాబు: వారంలో ఐదు రోజులు గ్రామాల్లో పర్యటించి రైతుల సమస్యలను మా సిబ్బంది ద్వారా అడిగి తెలుసుకుంటున్నాం. ప్రతి నెల మొదటి శనివారం ఏడీతో ప్రత్యేక సమావేశం ఉంటుంది.



కోరుట్ల పట్టణంలోని ప్రకాశం రోడ్‌లో మోరీల నుండి తీసిన చెత్తను తొలగించ లేదు. దాంతో పందులు చెత్తను రోడంతా చేశాయి. దాంతో రహదారి వెంట అపరిశుభ్రత నెలకొంది. మున్సిపల్ అధికారులు వెంటనే చెత్తను తొలగించి, పరిశుభ్రం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

-లింగారెడ్డి, ప్రకాశంరోడ్

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9440061630, 9848499500

ఎక్కడ చూసినా బురదే

• వర్షం కురిస్తే రహదారులు బురదమయం

కోరుట్లటౌన్: కోరుట్ల పట్టణంలో మూడు రోజులుగా కురుస్తున్న వర్షం కారణంగా శివారు కాలనీల రహదారులు బురదమయమై, నడవలేని పరిస్థితి ఉంది. పట్టణంలోని శివారు కాలనీలకు వెళ్లాలంటే రహదారి నరకప్రాయంగా మారిందని స్థానికులు వాపోతున్నారు. అడుగుతీసి అడుగు వేయలేని దుస్థితి ఏర్పడింది. ద్విచక్ర వాహనదారులు క్షేమంగా ఇంటికి చేరడం గగనమే. మూడురోజులుగా కురుస్తున్న వర్షంతో మట్టిరోడ్లు బురదగా మారాయి. చీకటి వేళల్లో కార్మికులు ఇంటికి చేరేందుకు సాహసం చేయాల్సి వస్తోంది. చినుకు పడితే, చిత్తడిగా తయారు కావడంతో ఇబ్బందులు పడుతున్నారు. నడవడం కష్టంగా ఉందని, బురదవుతున్న రహదారులను బాగు చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు. ప్రభుత్వం నుంచి కోట్లు మంజూరు అవుతున్నా పట్టణంలో ఏ మాత్రం మార్పు మాత్రం కనిపించడం లేదు. జనం పాట్లు తప్పడం లేదు.



బిలాల్‌పురలోని రహదారి
ఏసీకోనిగుట్టకు వెళ్లే దారి
బిలాల్‌పురకాలనీలోని రహదారి
రాంనగర్‌కాలనీలో బురద రోడ్డు

న్యూస్ బాక్స్

ఐదువేల టేకు మొక్కలు రవాణా

కోరుట్లరూరల్: మండలంలోని పెద్దాపూర్ గ్రామం నర్సరీ నుంచి 5 వేల మొక్కలు వివిధ గ్రామాలకు రవాణా చేసినట్లు ఎంపీడీవో సంతోష్‌కుమార్ ఆదివారం తెలిపారు. పైడిమడుగు గ్రామంలో గీతా కార్మికులతో కలిసి ఈత చెట్లు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీవో సంతోష్‌కుమార్, గ్రామ సర్పంచ్ లంక చంద్ర, గీత కార్మిక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

టీఆర్‌ఎస్వీ సంబరాలు

మెట్‌పల్లి: సీఎం కేసీఆర్‌ను అగ్రికల్చర్ లీడర్‌షిప్ అవార్డుకు భారత ఆహార, వ్యవసాయ మండలి ఎంపిక చేయడం పట్ల టీఆర్‌ఎస్ విద్యార్థి విభాగం నాయకులు ఆదివారం సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా టీఆర్‌ఎస్వీ కార్యాలయంలో స్వీట్లు పంపిణీ చే సి హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మెడిచెల్మెల ప్రవీణ్‌తో పాటు నరేష్, అరుణ్, చిన్నా, కిరణ్, రమేశ్ పాల్గొన్నారు.

వినాయక మండపాలను రహదారిలో పెట్టొద్దు

ఇబ్రహీంపట్నం: వినాయక నవరాత్రులను పురస్కరించుకుని ఏర్పాటు చేసే వినాయక మండపాలను దారులకు అడ్డంగా పెట్టకూడదని ఎస్సై రాంనాయక్ తెలిపారు. ఆదివారం విలేకర్లతో మాట్లాడుతూ వాహనాలు వెళ్లేందుకు దారిని విడిచి మంటపాలను ఏర్పాటు చేయాలని, మండపాల లో డీజేలు పెడితే చర్యలు తీసుకుంటామని, వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసేవారు పోలీస్‌స్టేషన్లో వివరాలు తెలపాలని తెలిపారు.

దోమల నివారణకు చర్యలు చేపట్టాలి

కోరుట్లటౌన్: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా దోమల నివారణకు మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలని ప్రేరణ యూత్ అధ్యక్ష, కార్యదర్శులు తిరునగరి రమణ, డీవన్ చారి ఒక ప్రకటనలో కోరారు. పట్టణంలో విషజ్వరాలు, స్వైన్‌ఫ్లూ బారినపడి ఆసుపత్రుల్లో చికిత్సలు పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫాగింగ్ యంత్రంతో పొగ, మురికి కాలువల్లో దోమల నివారణ మందులు పిచికారి చేయలన్నారు. సమావేశంలో యూత్ సభ్యులు పండిత్ మహేశ్, ధర్మానందం, రమేశ్, పవన్, రాజా, గణేశ్, వేణు, నందం పాల్గొన్నారు.

ప్రశాంతంగా సాక్షరభారత్ పరీక్షలు



మల్లాపూర్: పరీక్షకు హాజరైన వయోజన మహిళలు



కథలాపూర్‌లో పరీక్షలు రాస్తున్న వయోజనులు

కోరుట్లరూరల్: మండలంలోని జోగిన్‌పెల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన సాక్షర భారత ఎన్‌ఐఎస్ పరీక్షను ఎంపిడిఓ సంతోష్‌కుమార్, గ్రామ సర్పంచ్ లహరి పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో ఎంసిఓ వేముల ప్రసాద్ , సాక్షర భారత్ అభ్యాసకులు పాల్గొన్నారు.

మల్లాపూర్: మండల వ్యాప్తంగా 200మంది హాజరయ్యారని ఎంపీవో గంగాధర్‌నాయక్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో వయోజనులకు నిర్వహించిన ఎన్‌ఐవోఎస్ పరీక్షను ఆయన పర్యవేక్షించారు.

కథలాపూర్: మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం సాక్షరభారత ఆధ్వర్యంలో వయోజనులకు ఎన్‌ఓఐఎస్ పరీక్షలు జరిగాయి. ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలలో 180 మంది వయోజనులకు పరీక్షలు నిర్వహించారు. పరీక్షలను ఎంపీవో మురళి పర్యవేక్షించారు.

మెట్‌పల్లి: మండలంలోని 14గ్రామాల్లో ఆదివారం సాక్షర భారత్ అక్షరాస్యులకు పరీక్ష నిర్వహించారు. గ్రామ పంచాయితీ కార్యాలయాల్లో నిర్వహించిన ఈ పరీక్షకు మొత్తం 120మంది హాజరయ్యారు. పరీక్ష కేంద్రాలను ఎంపీడీఓ వెంకటేశ్‌జాదవ్‌తో పాటు మండల కోఆర్డినేటర్ సుమన్ పరిశీలించారు.

ఇబ్రహీంపట్నం: మండలంలోని 20గ్రామాల్లో 220 మంది అభ్యాసకులకు గాను ఆదివారం నిర్వహించిన ఎన్ ఐవోఎస్ పరీక్షలకు 214మంది హజరైనట్లు సాక్షర భారత్ మండల కోఆర్డినేటర్ రాజశ్రీ తెలిపారు. ఈ పరీక్షలను సూపర్‌వైజర్ శ్రీనివాస్ పర్యవేక్షించారు.

జర్నలిస్టులకు ఇళ్లు కేటాయించాలని రాస్తారోకో

మెట్‌పల్లి: జర్నలిస్టులకు ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ నాయకులు ఆదివారం పట్టణంలో రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నియోజకవర్గానికి ప్రభుత్వం కేటాయించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లలో జర్నలిస్టులకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ప్రభుత్వం వెంటనే ఆ దిశలో చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బొర్రాల గంగారాం, యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ ఇన్‌చార్జి రైసుద్దీన్‌తో పాటు నాయకులు దోనోజు వెంకటేశ్, మహేశ్ పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

కోట గడి బురుజుల రహదారి బాగు చేయాలి



పట్టణంలోని కోట గడి బురుజులు వెళ్లే దారి బాగు చేయాలి. కాల్వగడ్డ నుంచి గంగంపేట రహదారికి ఇరువైపుల విద్యుత్ స్తంభాలు అమర్చాలి. రహదారి వెంట అపరిశుభ్రంగా ఉన్న చెత్తను తొలగించాలి. కోట బురుజులను సంరక్షించాలి.

-గెల్లె గంగాధర్, గంగంపేట, కోరుట్ల

రైల్వే జంక్షన్ ఏర్పాటు చేయాలి



కోరుట్లలో వస్త్రవ్యాపారంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలకు బిజినెస్ పరంగా అనుకూలంగా ఉంటుంది. ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుంది. నియోజకవర్గమైన కోరుట్లలోనే రైల్వే జంక్షన్ తప్పనిసరి ఏర్పాటు చేయాలి.

-తిరుమల వాసు, బీజేపీ పట్టణాధ్యక్షుడు, కోరుట్ల



వెండితెర



తెలుగు

జయ జానకి నాయకా: లక్ష్మి (కోరుట్ల)11.30, 2.30, 6.30, 9.30;

నేనే రాజు నేనే మంత్రి : కిన్నెర(కోరుట్ల) 11.30, .30,6.00,9.00;

గౌతంనందా: సాయికృష్ణ (మెట్‌పల్లి) 11.00, 2.00, 6.00, 9.00;

ఫిదా: లక్ష్మి (మెట్‌పల్లి) 11.00, 2.00, 6.00, 9.00;



వానకాలం చదువులు

ఇబ్రహీంపట్నం: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో చిన్నపాటి వర్షం పడినా నీరు నిలిచి విద్యార్థులకు ఇబ్బందిగా మారింది. సమస్యను ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకొని పరిష్కరించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

Zone Guide

సమావేశాలు

మల్లాపూర్: మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యలయంలో సోమవారం మధ్యాహ్నం 2.30గంటలకు వీఆర్వోలతో సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తహసీల్దార్ రాజేశ్వర్ తెలిపారు.

మల్లాపూర్ ఎంపీడీవో కార్యాలయంలో ఎంచాయతీ కార్యదర్శులతో సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీవో స్వరూప తెలిపారు.

ఎంఎస్‌ఎఫ్ సమావేశం

కోరుట్లటౌన్: పట్టణంలోని సినారే కళాభవన్‌లో సోమవారం మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ సమావేశం ఉదయం 10గంటలకు నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ పేర్కొన్నారు. జాతీయ ప్రధాన కార్యదర్శి మాతంగి ఓదేలు ఈ సమావేశానికి హాజరుకానున్నారని ఆయన తెలిపారు.

సిలిండర్ల సరఫరా

మల్లాపూర్: మండలంలోని వేంపల్లి, సాతారం, గుండంపల్లి, రేగుంట, వెంకట్రావ్‌పేట గొర్రెపల్లి గ్రామాల్లో సోమవారం సిలిండర్లను సరఫరా చేయనున్నట్లు సోమగిరి ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ నిర్వహకుడు రాజం తెలిపారు.

విద్యుత్ బిల్లుల వసూలు

మల్లాపూర్: మండల కేంద్రంతో పాటు రాఘవపేట, మొగిలిపేట, కొత్తదాం రాజుపల్లి, సాతారం, ముత్యంపేట గ్రామాలలో సోమవారం విద్యుత్ బిల్లులు వసూలు చేయనున్నట్లు ట్రాన్స్‌కో ఎఈ మనోహర్ తెలిపారు.

సంఘాలు - ఎన్నికలు

బట్టల వర్తక సంఘం అధ్యక్షుడిగా బాలె నర్సయ్య


బాలె నర్సయ్య


హరిప్రసాద్

కోరుట్లటౌన్: కోరుట్ల పట్టణ బట్టల వర్తక సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి గజెల్లి లక్ష్మయ్య ఆదివారం తెలిపారు. అధ్యక్షుడిగా బాలె నర్సయ్య, ఉపాధ్యక్షుడిగా చింతకింది హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా భీమనాతి నరేశ్, కోశాధికారిగా అల్లె భూమేశ్వర్, సహాయ కార్యదర్శిగా సామల్ల రాజేశం, కార్యవర్గసభ్యులుగా గుంటుక విజయ్‌కుమార్, పాతర్ల నరేశ్, చింత శ్రీనివాస్, నల్ల మధులు ఎన్నికైనట్లు పేర్కొన్నారు. నూతన కార్యవర్గాన్ని గుంటుక చంద్రశేఖర్, గోనె ప్రసాద్, చింతకింది హరికుమార్, భీమనాతి శుభశేఖర్, గుండేటి రాజనాగభూషణం, గజెల్లి రాజేంద్రప్రసాద్ అభినందించారు.

నూతన ఆలయ కమిటీ

కోరుట్లటౌన్: పట్టణ శివారులోని శ్రీసీతారామాంజనేయస్వామి దేవాలయం నూతన కమిటీ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా మురళి, అధ్యక్షుడిగా తిరునగరి వెంకటేశమూర్తి, సభ్యులుగా రవీందర్, నాగేశ్వర్‌రావు, శివరాజం, రాము, హన్మాన్‌ప్రసాద్, శంకరయ్య, రాజేంద్రప్రసాద్ ఎన్నికయ్యారు.

పీఆర్‌టీయూ మండల కార్యవర్గం

కథలాపూర్: మండల పీఆర్‌టీయూ అధ్యక్షుడిగా అల్లగట్ట శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా నడిగడ్డ రాజు, అసోసియేట్ అధ్యక్షుడిగా శ్రీనివాసరెడ్డి, కార్యవర్గసభ్యులుగా సుభాష్‌రెడ్డి, ప్రసాద్, ప్రశాంత్ ఎన్నికయ్యారు.

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి


మెట్‌పల్లి : నివాళులర్పిస్తున్న నాయకులు

మెట్‌పల్లి: మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి జ్యోతక్క పేర్కొన్నారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం రాజీవ్‌గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఆమె పాటు పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళుర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బొర్రాల గంగారాం, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి రైసుద్దీన్, నాయకులు ఎర్రాల హన్మాండ్లు, యామ రాజయ్య, ఖాలీద్, వాల్గొట్ మహేష్, బత్తుల దీక్షిత్, షర్ఫుద్దీన్ పాల్గొన్నారు. అలాగే మండలంలోని వేంపేట గ్రామంలో రాజీవ్‌గాంధీ జయంతి జయంతి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. రాజీవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లూరి మహేందర్‌రెడ్డితో పాటు నాయకులు పల్లి శేఖర్‌గౌడ్, లక్పతిరెడ్డి, గంగారాం, తిరుపతిరెడ్డి, శంకర్ పాల్గొన్నారు.

కోరుట్లటౌన్: పట్టణంలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయం వద్ద రాజీవ్‌గాంధీ ఫొటోకు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు వెగ్యారపు మురళి, బీసీ నాయకులు భూంసాయిలు, పట్టణ అధ్యక్షుడు అక్బర్, దామ కొండయ్య, చిట్యాల అశోక్, వినయ్, సోయబ్, ఫైజల్, ఎరోజ్, తిరుపతి, సమీ , నవాబ్, సమ్మయ్య పాల్గొన్నారు.

కథలాపూర్: మండల కేంద్రంతో పాటు చింతకుంట, పోతారం గ్రామాల్లో ఆదివారం మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ మండల శాఖ అధ్యక్షుడు చెదలు సత్యనారాయణ, నాయకులు తోట్ల అంజయ్య, ఎండీ అజీమ్, శేఖర్ పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



కమర్ హైమద్

అంశం : ఆస్తిపన్ను

ట్రేడ్ లైసెన్స్ అధికారి, మెట్‌పల్లి

మెట్‌పల్లి:

ప్రశ్న: ఆస్తి పన్ను ద్వారా మున్సిపల్‌కు ఎంత ఆదాయం వస్తుంది.?

జవాబు: గృహ, వాణిజ్య సముదాయాలు 10వేలు ఉన్నాయి. వీటిద్వారా సంవత్సరానికి రూ.1.25కోట్ల ఆదాయం వస్తుంది.

ప్రశ్న: సకాలంలో కట్టే వారికి ఎంత మినహాయింపు ఉంటుంది.?

జవాబు: ప్రతి ఆర్థిక సంవత్సరం మొదటి నెల ఏప్రిల్‌లో పన్ను చెల్లించే వారికి ఐదు శాతం డిస్కౌంట్ ఇస్తున్నాం. మే, జూన్ నెలలో కట్టే వారికి డిస్కౌంట్,పెనాల్టీలు వర్తించవు. సకాలంలో కట్టని వారికి జూలై నుంచి ప్రతినెలా 2శాతం చొప్పున పెనాల్టీ విధిస్తాం

ప్రశ్న: ట్రేడ్ లైసెన్స్‌ల ద్వారా వచ్చే ఆదాయం ఎంత.?

జవాబు: ప్రస్తుతం 700 మందికి ట్రేడ్ లైసెన్స్‌లు ఇచ్చాం. దీనివల్ల సుమారు రూ.7లక్షల ఆదాయం వస్తుంది. వ్యాపారం చేసే వారు తప్పకుండా ట్రేడ్ లైసెన్స్‌లు తీసుకోవాల్సి ఉంటుంది. లేకుంటే కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి దుకాణాలను సీజ్ చేస్తాం.

ప్రశ్న: అనుమతి లేని ఇళ్లపై ఏంచర్యలు తీసుకుంటున్నారు.?

జవాబు: అనుమతి లేకుండా ఇళ్లు నిర్మించిన వారికి నెంబర్లు కేటాయిస్తున్నాం. కాని అలాంటి వాటి నుంచి వాస్తవ పన్ను మీద వంద శాతం పెనాల్టీని కూడా వసూలు చేస్తున్నాం. అనుమతి పొందిన తర్వాతనే ఇళ్ల నిర్మాణం చేపడితే మంచిది.

శ్మశానవాటిక నిర్మాణానికి భూమిపూజ


భూమిపూజ చేస్తున్న సర్పంచ్ రాజారెడ్డి

మల్లాపూర్: మండల కేంద్రం శివారులో శ్మశానవాటిక నిర్మాణానికి ఆదివారం సర్పంచ్ గోపిడి రాజరెడ్డి భూమిపూజ నిర్వహించారు. కాగా పనులు ప్రారంభమవ్వగానే ఫారెస్టు సెక్షన్‌అధికారి సాయిప్రసాద్ పనులను అడ్డుకున్నాడు. ఈ నిర్మాణ స్థలం రిజర్వు ఫారెస్టు కిందకు వస్తుందని, ఫారెస్టు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినందున సమస్య పరిష్కారమయ్యే వరకు పనులు నిలిపివేయాలని సూచించారు. ఎంపీటీసీ గంగరాజం, ఎఎంసీ వైస్‌చైర్మన్ లక్ష్మణ్, ఉపసర్పంచ్ బుచ్చయ్య, నాయకులు పాల్గొన్నారు.



శ్వాస ఆగనీకుమా..!

కాలం మారుతున్నకొద్దీ కాలుష్యం పెరిగిపోతోంది. పాశ్చాత్య పోకడలతో మనమే భూమండలాన్ని నాశనం చేసుకుంటున్నాం. దాని ప్రభావం తిరిగి మనపైనే పడుతోంది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాలుష్యం కోరల్లో చిక్కుకుంది. నిత్యం రోడ్ల వెంట పని చేసే వారిలో 90శాతం మంది శ్వాసకోశ వ్యాధుల బారిన పడుతున్నారు. కాలుష్య నియంత్రణకు ప్రభుత్వాలు ఎన్ని చర్యలు తీసుకున్నా అవి అమలులోకి రావడం లేదు.

దినదినం పెరుగుతున్న వాయు కాలుష్యం • నిబంధనలు పాటించని వాహనదారులు

విషం చిమ్ముతున్న పరిశ్రమలు • ఉమ్మడి జిల్లాలో పెరుగుతున్న శ్వాసకోశ వ్యాధిగ్రస్తులు

జ్యోతినగర్(రామగుండం): కాలుష్యం దినదినం పెరుగుతోంది. వాటి నుంచి వచ్చే విషవాయువులతో ప్రజల ఆరోగ్యం గుల్ల అవుతోంది. వాయుకాలుష్యంలో నైట్రోజన్ ఆక్సైడ్ తీవ్రత పెరగడమే కాకుండా ఇతర ఆక్సైడ్‌ల తీవ్రతను పెంచుతోంది. ఇది ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది. దీంతో ప్రజలు క్షయ, ఊపిరితిత్తుల క్యాన్సర్, నిమోనియా వంటి వ్యాధుల బారిన పడుతున్నారు. చిన్నపిల్లల్లో సైతం ఒకింత సమస్య కనిపిస్తోంది.

రెండు రేట్లు రెట్టింపు

పాత కరీంనగర్ జిల్లాలో ఆరేళ్లకాలం వ్యవధిలో శ్వాసకోస వ్యాధుల బారిన పడిన వారి సంఖ్య రెండు రేట్లు పెరిగినట్లు వైద్యశాఖ రికార్డులు చెబుతున్నాయి. ముఖ్యంగా రోడ్లపై తిరుగుతూ పనిచేసే 90శాతం మంది వ్యాధుల బారిన పడుతున్నారు. దీంతో ప్రస్తుతం సంబంధిత ఆస్పత్రుల సంఖ్య పెరిగింది.

3 లక్షలకుపైగా వాహనాలు

ఉమ్మడి జిల్లాలో ప్రస్తుతం మూడులక్షలకు పైగా అన్ని రకాలకు చెందిన వాహనాలు రోడ్లపై తిరుగుతున్నాయి. వాటి నుంచి వెలువడే విషవాయువుకు ప్రజలు బలవుతున్నారు. గాలి కాలుష్యం తీవ్రత ఆరేళ్లక్రితం 159 ఎస్‌పీపీఎం (సస్పెండర్ పార్టికల్ ఫర్ మిలీనియం) ఉండేది. ప్రస్తుతం 203 ఎస్‌పీపీఎంకు పెరిగింది. మనిషి గాలిలో పీల్చుకోదగిన కార్బన్ మోనాక్సైడ్ తీవ్రత 6.7 శాతం పీపీఎం నుంచి 20శాతం దాటిపోయింది. రోడ్లపై విధులు నిర్వహించే ట్రాఫిక్ పోలీసులు, ప్రైవేట్ రవాణా ఉద్యోగులు, కార్మికులు, చిరు వ్యాపారుల్లో 30శాతం పెరిగినట్లు ఆరోగ్యశాఖ సర్వేలు చెబుతున్నాయి.

పిల్లల్లో ఎక్కువ..


చిరు వ్యాపారులు, ఆటో మోటర్ వర్కర్స్, డ్రైవర్, ట్రాఫిక్ పోలీసులు ఇలా బయట ఎక్కువ తిరిగేవారు శ్వాసకోస వ్యాధిన పడుతున్నారు. వీరిలో పొగతాగే అలవాటు ఉన్న వారి పరిస్థితి మరింత దుర్భరం. అలాగే వాహనాల కాలుష్యంతో నిత్యం రోడ్లపైన స్కూళ్లకు నడిచివెళ్లే పిల్లల్లో 15 నుంచి 20 శాతం మంది అస్తమా, వివిధ రకాల డస్ట్ అలర్జీలతో బాధపడుతున్నట్లు వైద్య శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

నియంత్రణ ఏది..?

రోజురోజుకు వాహనాలు పెరిగిపోతున్నాయి. ఇందులో కాలంచెల్లిన వాహనాలు అధిక స్థాయిలో రోడ్లపై చక్కర్లు కొడుతున్నాయి. వీటిని నియంత్రించడంలో రవాణాశాఖ, పొల్యూషన్ బోర్డు సిబ్బంది విఫలమవుతున్నారు. పొల్యూషన్ బోర్డులోనూ సిబ్బంది కొరత వేధిస్తుంది. దీంతో పూర్తిస్థాయిలో దృష్టి సారించలేకపోతోంది. ఇప్పటికైనా అధికారులు వీటిపై దృష్టిపెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

పెరుగుతున్న కార్బన్ ఉద్గారాలు

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉన్న పరిశ్రమల వల్ల సుమారు ఏడు కోట్ల కార్బన్ ఉద్గారాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఎన్‌టీపీసీ థర్మల్ ప్రాజెక్టు, సింగరేణి, జైపూర్, బసంత్‌నగర్ సిమెంట్ ఫ్యాక్టరీల వల్ల ప్రజలు కాలుష్యం బారిన పడుతున్నారు. 2006లో సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఆదేశాల మేరకు బూడిద నీటిని పంటలకు వాడరాదని ఉన్నప్పటికి ఇక్కడి పరిశ్రమల యాజమాన్యాలు రైతుల కోరిక మేరకు అందిస్తున్నట్లు నివేదిక చూపుతూ బూడిద నీటిని పంటలకు అందిస్తున్నారు. ఈ విషయమై చెన్నైలోని గ్రీన్ ట్రిబ్యునల్‌లో ఫిర్యాదు చేసినట్లు, కేసు నడుస్తున్నట్లు పర్యావరణవేత్త దహేగాం ఉమామహేశ్వర్ తెలిపారు.



సత్వర చికిత్స శ్రేయస్కరం



శ్వాసకోస వ్యాధులు సోకితే సకాలంలో వైద్యులను సంప్రదించాలి. మూడు వారాలకు మించి దగ్గు, జ్వరం వస్తున్నా. ఛాతిలో నొప్పిగా అనిపిస్తున్నా, కళ్లమంటలు, ఊపిరి ఆడక ఇబ్బంది పడుతున్నా వైద్యులను సంప్రదించి మందులు తీసుకోవాలి.

– నాగరాజు, డెప్యూటీ డీఎంహెచ్‌వో, పెద్దపల్లి

ప్రమాదస్థాయిలో భూతాపం



కాలుష్యం పెరగడంతో భూతాపం ప్రమాదస్థాయికి చేరింది.రాష్ట్రంలో నూతనంగా నిర్మించనున్న థర్మల్ విద్యుత్ ప్లాంట్లతో కాలుష్యం పెరిగే ఆస్కారాలు ఎక్కువగా ఉన్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సాంప్రదాయేతర ఇంధన వనరులను ఉపయోగించి విద్యుత్‌ను తయారుచేసే ప్రక్రియలను చేపట్టాలి.

– నైనాల గోవర్ధన్, పర్యావరణవేత్త

పర్యావరణ పరిరక్షణకు పాటుపడుతున్నాం



పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక చర్యలను తీసుకుంటున్నాము. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉన్న పరిశ్రమలను తనిఖీలు చేస్తున్నాము. సింగరేణి సంస్థలోని ఆర్జీ–1,2,3 ఏరియాలలో ఎక్కువ మొత్తంలో మొక్కలు నాటాలని ఆదేశించాము. గనులు, ఓపెన్ కాస్టు ఉన్న ప్రాంతాలలోని రోడ్లపై నీటిని చల్లి దుమ్ము లేవకుండా చూడాలని తెలియజేశాము. కేశోరాం సిమెంట్ ఫ్యాక్టరీలో సైతం కాలుష్య నియంత్రణకు చర్య తీసుకుంటున్నాం.

– రవిదాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి, రామగుండం

చదువు.. స్వచ్ఛత



అంబారిపేట జెడ్పీ హైస్కూల్‌లో మొక్కలకు ప్లేట్లతో నీళ్లు పోస్తున్న విద్యార్థులు

హరిత లక్ష్యాన్ని అందిపుచ్చుకున్నారు. పరిశుభ్రతతో వ్యాధులు దూరమవుతాయని భావించారు. చిన్నారులను ఆ దిశగా నడిపించాలని నిర్ణయించారు. ఇందుకు ముందుగా పాఠశాల ఆవరణను అందంగా తీర్చిదిద్దాలనుకున్నారు. గ్రామస్తులు, సర్పంచ్, ఉపాధ్యాయుల సహకారంతో ఆ బడులను స్వచ్ఛ ఒడిగా మార్చారు. పచ్చదనంతో నింపేశారు. చిన్నారులకు పరిశుభ్రత అలవర్చారు. వారి కృషి వృథా పోలేదు. జాతీస్థాయి స్వచ్ఛ పాఠశాల అవార్డులు ఆ పాఠశాలలకు నడుచుకుంటూవచ్చాయి. అందరి దృష్టిని ఒక్కసారిగా తమవైపు మళ్లించుకున్నాయి. జాతీయ స్వచ్ఛ్ పురస్కారానికి ఉమ్మడి కరీంనగర్ నుంచి మూడు పాఠశాలలు చోటు దక్కించుకున్నాయి. ఈ మేరకు రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ జి. కిషన్ ఈనెల 17న ఉత్తర్వులు జారీ చేశారు. సెప్టెంబర్ 1న కేంద్రం మానవ వనరుల శాఖ మంత్రి పురస్కారాలు అందించనున్నారు.

- ప్రభుత్వ పాఠశాలలకు జాతీయ అవార్డులు
- ఉమ్మడి జిల్లా నుంచి స్వచ్ఛ పురస్కారానికి మూడు పాఠశాలలు
- హర్షం వ్యక్తం చేస్తున్న అధికారులు, గ్రామస్తులు
- అందరి కృషితోనే సాధ్యమని వెల్లడి

పరిశుభ్రతకు పుట్టినిల్లు



అంబారిపేట జెడ్పీ హైస్కూల్‌ను సందర్శిస్తున్న కేంద్ర స్వచ్ఛ్‌భారత్ బృందం, జెడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ

కథలాపూర్(వేములవాడ): మారుమూల గ్రామమైన అంబారిపేట జెడ్పీ పాఠశాల జాతీయపురస్కారానికి ఎంపిక కావడంపై గ్రామస్తులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జగిత్యాల జిల్లా నుంచి అంబారిపేట జెడ్పీ హైస్కూల్ ఒక్కటే కేంద్ర, రాష్ట్ర పురస్కారాలకు ఎంపిక కావడం ఆనందాన్ని కలిగిస్తోందని అంటున్నారు.

పరిశుభ్రత పక్కాగా అమలు

అంబారిపేట జెడ్పీ హైస్కూల్‌లో ఆరు నుంచి పదోతరగతి వరకు ఇంగ్లిష్, తెలుగు మీడియంలో 271 మంది చదువుతున్నారు. నిత్యం ఉదయం విద్యార్థులు పాఠశాల ఆవరణలో చెత్తను సేకరించి చెత్తకుండీలోనే వేస్తారు. మధ్యాహ్నభోజన సమయంలో చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కొన్న తర్వాతే భోజనం చేస్తారు.

జెడ్పీ చైర్‌పర్సన్ ప్రత్యేక నిధులతో అధునాతన మరుగుదొడ్లు

పాఠశాలకు జెడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ నీటిసౌకర్యం, మరుగుదొడ్ల కోసం సుమారు రూ. 6 లక్షలు కేటాయించారు. ఈ నిధులను పక్కాగా సద్వినియోగం చేసుకొని ఆధునాతన పద్ధతిలో మరుగుదొడ్లు నిర్మించారు. మరుగుదొడ్ల గదులకు ప్రత్యేకంగా నీటి పైపులు వేయడంతో ఎప్పటికప్పుడు శుభ్రంగా కనిపిస్తోంది.



అంబారిపేట జెడ్పీ హైస్కూల్‌లో పరిశుభ్రంగా ఉన్న మూత్రవిసర్జన గది

గతేడాది దరఖాస్తు..

పాఠశాలలో అధునాత సౌకర్యాలు అందుబాటులో ఉండడంతో జాతీయ, రాష్ట్రస్థాయి స్వచ్ఛ విద్యాలయ అవార్డుకు ఎంపిక చేయాలని ప్రధానోపాధ్యాయుడు ఏడాది క్రితం దరఖాస్తులు సమర్పించారు. దరఖాస్తులను పరిగణలోకి తీసుకున్న అవార్డు ఎంపిక బృందం ఈ ఏడాది ఏప్రిల్ 10న పాఠశాలను సందర్శించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఇందులో భాగంగాఇ అంబారిపేట జెడ్పీ హైస్కూల్ 89 శాతం మార్కులు సాధించి అగ్రస్థానం నిలుపుకోవడం విశేషం.

గ్రామస్తుల సహకారంతో..



పాఠశాల అభివృద్ధికి గ్రామస్తులు,ఉపాధ్యాయులు, విద్యార్థుల సహకారంతో ముందుకు వెళ్తున్నాం. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేలా కృషి చేస్తున్నాం. పరిశుభ్రత, పచ్చదనం అంశాలపై అవగాహన కల్పిస్తున్నాం. పాఠశాల రెండు పురస్కార్‌కు ఎంపిక కావడం ఆనందగా ఉంది.

– మార్గం రాజేంద్రప్రసాద్, ప్రధానోపాధ్యాయుడు

అభినందనీయం



అంబారిపేట ప్రభుత్వ పాఠశాలలో చదువుతోపాటు ఇతర అంశాల్లో విద్యార్థులను తీర్చిదిద్దడం.. ఉపాధ్యాయుల కృషి అభినందనీయం. పాఠశాల అభివద్ధికి గ్రామస్తులు సహకారం అందించడం గర్వకారణం. ఈ పాఠశాలను మిగతా పాఠశాలలు ఆదర్శంగా తీసుకోవాలి.. అప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుంది.

– తుల ఉమ, జెడ్పీ చైర్‌పర్సన్

సమష్టిగా సాధించారు..



భోజనం చేస్తున్న విద్యార్థులు

అల్గునూర్(మానకొండూర్): కేంద్రం ప్రభుత్వం 2015లో ప్రారంభించిన స్వచ్ఛభారత్ స్ఫూర్తిని తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామస్తులు అందిపుచ్చుకున్నారు. గ్రామస్తులు, సర్పంచ్, ఉపాధ్యాయులు సమష్టిగా కృషి చేసి పాఠశాల స్వచ్ఛ అవార్డుకు ఎంపికయ్యేందుకు కృషిచేశారు. పిల్లలకు మంచి అలవాట్లు నేర్పించారు. పాఠశాలలోని మరుగుదొడ్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టిసారించారు. చేతులు శుభ్రం చేసుకునేందుకు ప్రత్యేకంగా సబ్బులు కూడా ఏర్పాటు చేశారు.ఇక్కడ నేర్చుకున్న విషయాలన్నీ తమ ఇళ్లలో కూడా పాటించేలా చూశారు. ఫలితంగా 81 పాయింట్లతో స్వచ్ఛ పాఠశాల జాతీయ పురస్కారానికి కొత్తపల్లి పాఠశాల ఎంపికైంది.

మొక్కల బాధ్యత విద్యార్థులదే..

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన హరితహారంలో గ్రామస్తులు, విద్యార్థులు ముందున్నారు. పాఠశాల ఆవరణలో విస్తృతంగా మొక్కలు నాటారు. వాటిని సంరక్షించే బాధ్యత విద్యార్థులు తీసుకున్నారు.

ఏడాది క్రితం కేంద్రానికి ప్రతిపాదన

పాఠశాల ఆవరణపచ్చగా మారడం, విద్యార్థులకు క్రమశిక్షణ అలర్చడంతో గతేడాది ప్రధానోపాధ్యాయుడు కిషన్‌నాయక్ స్వచ్ఛ పురస్కారానికి ప్రతిపాదనలు పంపించారు. రాష్ట్ర బృందం వచ్చి పాఠశాలను పరిశీలించి కేంద్రానికి సిఫారసు చేసింది. గత ఏప్రిల్‌లో కేంద్ర బృందం పర్యటించింది. పరిశుభ్రతకు తీసుకుంటున్న చర్యలపై సంతృప్తి వ్యక్తం చేసింది.

సర్పంచ్ సహకారంతోనే..



విద్యార్థులకు శుభ్రత అలవాటు చేయాలనే లక్ష్యం ఉపాధ్యాయ బృందం సహకారంతో విద్యార్థుల్లో మార్పు తీసుకురావాలని నిర్ణయించాం. అందుకు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పూర్తిగా సహకరించారు. సర్పంచ్ శైలజ పంచాయతీ నిధులు వెచ్చించి పాఠశాల ఆవరణను సుందరంగా తీర్చిదిద్దారు.

– కిషన్‌నాయక్, హెచ్ఎం, కొత్తపల్లి పాఠశాల

విద్యార్థులతోనే మార్పు



మార్పు విద్యార్థులతోనే మొదలవుతుందని భావించాం. ఉపాధ్యాయులు కూడా అందుకు సహకరించారు. పాఠశాలలో నేర్చుకున్న ప్రతీ విషయాన్ని ఇళ్లలోనూ పాటించడంతోపాటు వారి తల్లిదండ్రుల్లో కూడా మార్పు తెచ్చారు. పాఠశాల పరిసరాలు శుభ్రంగా ఉంచేందుకు సొంతంగా అటెండర్‌ను కూడా నియమించి వేతనం ఇస్తున్నాం.

– శైలజ, సర్పంచ్, కొత్తపల్లి

క్లీన్ అండ్ గ్రీన్‌గా గంగాధర మోడల్‌స్కూల్



గంగాధర మోడల్‌స్కూల్

గంగాధర(చొప్పదండి): గంగాధర మండలంలోని కొండన్నపల్లి మోడల్‌స్కూల్ 81పాయింట్లతో జాతీయస్వచ్ఛ పురస్కార్‌కు ఎంపికైంది. దీంతో సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. స్థాపించిన మూడేళ్లలోనే అవార్డు రావడం సంతోషంగా ఉందంటున్నారు.

720 మంది విద్యార్థులు

పాఠశాలలో 720 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. పాఠశాల ఆవరణలో ఎక్కడా చెత్త కనిపించదు. పచ్చని చెట్లు ఆహ్లాదాన్ని పంచుతాయి. విద్యార్థుల క్రమశిక్షణ మిల్ట్రీ శిక్షణలా కనిపిస్తుంది. వినియోగించిన చెత్త ప్రత్యేకంగా తయారుచేసిన బట్టీలో కాల్చి వేస్తారు. వృథాగా పోయే నీటిని ఇంకుడు గుంతల్లోకి మళ్లిస్తారు.

మూడేళ్ల నుంచి స్వచ్ఛ పాఠశాల

2013 సంవత్సరంలో పాఠశాలను ప్రారంభించారు. 2014 నుంచి విద్యార్థులకు శానిటేషన్ నిర్వహణపై అవగాహన కాల్పించారు ఇక్కడి ఉపాధ్యాయులు. ఉపాధ్యాయులు, విద్యార్థులకు భోజనానికి ముందు చేతులు శుభ్రం చేసుకోవడం అలవాడు చేశారు. ఇందుకు గాను ఉపాధ్యాయులే సొంతఖర్చులతో వాష్‌బేషిన్లు ఏర్పాటు చేయించారు. చేతులు శుభ్రం చేసుకోవడానికి నెలకోసారి ఉపాధ్యాయులే 600 సబ్బులు కొనుగోలు చేస్తారు. పాఠశాల ఆవరణలో రెండు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేశారు. పాఠశాల విద్యార్థులతలో మొక్కనాటి పరిరక్షిస్తున్నారు.

సమష్టి కృషితోనే..



విద్యార్థులతో పాటు, ఉపాధ్యాయుల సమష్టి కృషితోనే పాఠశాలలో క్లీన అండ్ గ్రీన్ సాధ్యం అవుతుంది. దాని ఫలితమే స్వచ్ఛ్‌విద్యాలయ పురస్కార్ అవార్డు లభించింది. ఈ అవార్డు మాకు భాధ్యతలను పెంచింది. విద్యాబోధన, పాఠశాల నిర్వాహణ, ఫలితాల్లో ఆదర్శంగా నిలుస్తాం.

– బల్బీర్‌కౌర్, ప్రిన్సిపాల్, మోడల్‌స్కూల్